ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం
: fb.com/vaartha Digital
Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
4-2-2026 బుధవారం సంపుటి: 31 సంచిక: 364 పేజీలు: 8+4 వెల: 6.50

**టెక్నాలజీ దిగ్గజం మెటాకు సుప్రీంకోర్టు వార్నింగ్**

**హెచ్1బి వీసా ప్రక్రియ ఇక మరింత కఠినం**

5లో

# 'లడ్డూ' కల్తీపై విచారణ కమిషన్



మంగళవారం జరిగిన కేబినెట్ సమావేశంలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు. చిత్రంలో డి.సిఎం పవన్, మంత్రి అచ్చెన్నాయుడు, సిఎస్ విజయానంద్

**తిరుమల ప్రసాదానికి అపచారం చేసినవారు తప్పించుకోలేరు: సిఎం చంద్రబాబు**

**అసలు సూత్రధారులను తేల్చేందుకే కమిషన్**

**విచారణలోని వాస్తవాలు ఛార్జిషీటులో ఎలా మిస్?**

**విజయవాడ,ఫిబ్రవరి 3,ప్రభాతవార్తప్రతినిధి:** దేవదేవుడు వెంకటేశ్వరస్వామి లడ్డూ ప్రసాదం విషయంలో మహా అపచారానికి పాల్పడిన వారు చట్టం నుంచి తప్పించుకోలేరని సీఎం చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు.సీఎం చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో నిర్వహించిన మంత్రివర్గంలో సిట్ నివేదికపై చర్చ కొనసాగింది. ఈ సమావేశంలో తిరుమల కల్తీ లడ్డూ వ్యవహారంపై అసలు సూత్రధారుల్ని తేల్చేందుకు విచారణ కమిషన్ వేయాలని ప్రతిపాదించారు. దీనికి మంత్రివర్గ సమావేశంలో ఏక గ్రీవనిర్ణయం తీసుకున్నారు. ఎజెండాలోని అన్ని అంశాలు పక్కనపెట్టి మరీ తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంపై చర్చించారు. లడ్డూ కల్తీ జరిగిన విధానం, వివిధ విభాగాల తప్పిదాలను వివరిస్తూ నివేదిక ఉంది. ఇందులో ప్రభుత్వానికి సిట్ సమర్పించిన నివేదికలో పాత్రధారులపై మాత్రమే సిఫార్సు చేసిందని ఏపీ మంత్రివర్గం అభిప్రాయపడింది. అసలు సూత్రధారుల్ని తేల్చేందుకు విచారణ కమిషన్ ఏర్పాటు చేయాలని మంత్రివర్గం నిర్ణయించింది. విచారణ అంశాలకు, ఛార్జ్ షీట్‌లో ఉన్న అంశాలు, ప్రభుత్వానికి సమర్పించిన అంశాల్లో తేడాలను మంత్రివర్గం గుర్తించింది. విచారణలో ఉన్న వాస్తవాలు ఛార్జ్ షీట్‌లో ఎందుకు మిస్ అయ్యాయనే దానిపై ప్రధానంగా చర్చ జరిగింది. విచారణ అంశాలు, ఛార్జ్ షీట్ లో అంశాలు, ప్రభుత్వ నివేదికలో తేడాలపై అధ్యయనం చేసి వాస్తవాలను సమర్పించేందుకు విచారణ కమిషన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. కమిషన్ ఆఫ్ ఎంక్వైరీస్ ద్వారా విచారణ బృందం ఏర్పాటు చేసి నిర్ణీత కాలపరిమితిలో నివేదిక తెప్పించుకోవాలని మంత్రివర్గం నిర్ణయించింది. వైఎస్సార్సీపీ హయాంలో టెండర్ నిబంధనల్ని సడలించటంతోనే కల్తీకి >>2



మంగళవారం మీడియాతో మాట్లాడుతున్న మంత్రులు పయ్యావుల, నాదెండ్ల, పార్థసారథి, సత్యకుమార్ యాదవ్

## 'నెయ్యి కల్తీ' దోషులపై కఠిన చర్యలు

**మంత్రులు పయ్యావుల, సత్యకుమార్, పార్థసారథి, నాదెండ్ల**

**విజయవాడ, ఫిబ్రవరి 3,ప్రభాతవార్తప్రతినిధి:** వేంకటేశ్వరస్వామి కొలువైవున్న తిరుమల తిరుపతి దేస్థానం పవిత్రతను కాపాడటం ప్రభుత్వం ప్రథమ కర్తవ్యమని రాష్ట్రఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. శ్రీవారి ప్రసాదం నెయ్యికల్తీని తీవ్రంగా పరిగణిస్తూ దోషులపై కఠిన చర్యలు తీసు కోవడంజరుగుతుందన్నారు. ఈఅంశాన్ని సమగ్రంగా సమీక్షించి >>2

## ప్రభుత్వానికి సిట్ నివేదిక

**నిబంధనోల్లంఘనలపై వివరణ ఇచ్చిన దర్యాప్తు సంస్థ**

**విజయవాడ,ఫిబ్రవరి3,ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల వేంకటేశ్వరస్వామి లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వాడకం వ్యవహారంపై సుప్రీంకోర్టు నియమించిన స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ (సిట్) ఏపీ ప్రభుత్వానికి వివరణాత్మక నివేదిక సమర్పించింది. 2019-2024 మధ్య కాలంలో జరిగిన ఘోర తప్పిదాలు, నిబంధనల ఉల్లంఘనలు, ఉద్దేశ్యపూర్వక మోసాలను వివరిస్తూ 11 పేజీల లేఖలో సిట్ తన దర్యాప్తు అంశాలను పేర్కొంది. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సిఫార్సు చేసింది.సిట్ తన నివేదికలో 2020లో ఎటువంటి అధ్యయనం, శాస్త్రీయత లేకుండా టెండర్ నిబంధనలు మార్చారు. దీంతో అర్హత లేని కంపెనీలకు టెండర్‌లో పాల్గొనే అవకాశం ఇచ్చారు. 20202023 మధ్య ఈ అర్హత లేని కంపెనీలే కల్తీ నెయ్యి సరఫరా చేశాయి.నెయ్యి సరఫరా సంస్థలకు కనీసం రూ.250కోట్ల టర్నోవర్ ఉండాలన్న నిబంధనను రూ.150 కోట్లకు తగ్గించారు. డైరీ రంగంలో 3 ఏళ్ల అనుభవం ఉండాలన్న నియమాన్ని ఏడాదికి కుదించారు. రోజుకు 4 లక్షల లీటర్ల పాలు సేకరణ నిబంధనను పూర్తిగా తొలగించారు.12 టన్నుల వెన్న తీయాల్సిన నిబంధనను 8 టన్నులకు తగ్గించారు. పర్చేజ్ కమిటీలో ప్రత్యేక ఆహ్వానితులుగా చెవిరెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డి పాత్రను సిట్ నిర్దిష్టంగా ప్రస్తావించింది. >>2

# అమెరికా సుంకాల తగ్గింపుతో ఆక్వారంగానికి మేలు



**రాష్ట్రంలోని సముద్ర ఆహార ఎగుమతి దారులకు భారీ లాభం: మంత్రి అచ్చెన్నాయుడు**

**విజయవాడ, ఫిబ్రవరి 3,ప్రభాతవార్తప్రతినిధి:** అమెరికా ప్రభుత్వం భారతీయ సముద్ర ఆహార ఎగుమతులపై విధించిన టారిఫ్‌ను 25 శాతం నుంచి 18 శాతానికి తగ్గించడాన్ని స్వాగతిస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశుసంవర్ధక, పాడి అభివృద్ధి మరియు మత్స్య శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. భారత్, అమెరికా వాణిజ్య ఒప్పందం కింద ఈ నిర్ణయం తీసుకోవడం వల్ల రాష్ట్రంలోని సముద్ర ఆహార ఎగుమతిదారులకు, ముఖ్యంగా ఆక్వా రంగానికి గణనీయమైన ఉపశమనం లభిస్తుందన్నారు. గతంలో 25 శాతం టారిఫ్‌కు అదనంగా శిక్షాత్మక టారిఫ్‌లతో కలిపి మొత్తం 50-58 శాతం వరకు టారిఫ్ భారం పడటంతో, 2025 ఏప్రిల్ నుంచి నవంబర్ కాలంలో అమెరికాకు భారతదేశం నుంచి జరిగే సముద్ర ఆహార ఎగుమతులు పరిమాణంలో సుమారు 15 శాతం తగ్గి 2.01 లక్షల మెట్రిక్ టన్నులకు, విలువలో 6.3 శాతం తగ్గి 1.72 బిలియన్ అమెరికన్ డాలర్లకు పడిపోయాయని గుర్తు చేశారు. ముఖ్యంగా అమెరికాకు ప్రధానంగా ఎగుమతి అయ్యే ఫ్రోజెన్ ష్రింప్ ఈ పరిస్థితి వల్ల తీవ్రంగా ప్రభావితమైందన్నారు. టారిఫ్‌ను 18 శాతానికి తగ్గించడంతో అమెరికా మార్కెట్‌లో భారతీయ సముద్ర ఆహార ఉత్పత్తుల పోటీ సామర్థం గణనీయంగా మెరుగుపడిందని, నిలిచిపోయిన కొత్త ఎగుమతి ఆర్డర్లు తిరిగి ప్రారంభమవుతూ, బాండెడ్ గోదాముల్లో నిల్వ ఉన్న సరుకును విడుదల చేయడానికి అనుకూల పరిస్థితులు ఏర్పడ్డాయని తెలిపారు. రాబోయే నెలల్లో అమెరికాకు సముద్ర ఆహార ఎగుమతులు 10 నుంచి 15 శాతం వరకు పెరిగే అవకాశం ఉందని, 2025-26 రెండో అర్ధ భాగంలో ఎగుమతులు టారిఫ్‌కు ముందు ఉన్నస్థాయికి చేరుకునే >>2

**ఎపి సహా 30 ప్రాంతాల్లో**

## ఫోరెన్సిక్ ల్యాబ్‌లు

**కేంద్ర మంత్రి బండి సంజయ్**

**విజయవాడ.ఫిబ్రవరి 3,ప్రభాతవార్తప్రతినిధి:** దేశవ్యాప్తంగా మొత్తం 30 రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఫోరెన్సిక్ సైన్స్ లేబరెటరీలు ఉన్నాయని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. మంగళవారం లోక్ సభలో ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు సమాధానం కేంద్రమంత్రి ఇచారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సహా దేశవ్యాప్తంగా 30 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల్లో ఉన్న FSLలలో డీఎన్‌ఏ విశ్లేషణ మరియు సైబర్ ఫోరెన్సిక్ సామర్థ్యాలను బలోపేతం చేయడానికి నిర్భయ నిధుల పథకం కింద 244.89 కోట్ల నిధులు మంజూరు చేయడం >>2

**అంబటి ఇంటిపై దాడి ఘటన**

## 31మందిపై కేసు నమోదు

**ఎ1, ఎ2గా ఎమ్మెల్యే గల్లా మాధవి, ఆమె భర్త**

**గుంటూరు ,ప్రభాతవార్త ప్రతినిధి:** మాజీ మంత్రి అంబటి రాంబాబు కార్యాలయము ఇంటిపై జరిగిన దాడి కేసులో 31 మందిపై పట్టాభిపురం పోలీసులు కేసు నమోదు చేశారు. అంబటి అంబటి కార్యాలయంతో పాటు ఇంటి పై జరిగిన దాడి కేసులో పోలీసులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలపై కేసు నమోదు చేశారు. దాడి కేసులో A1 పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి, A2 ఎమ్మెల్యే భర్త గల్లా రామచంద్ర రావు పై కేసులు నమోదు చేశారు. వీరితోపాటు మరికొంతమంది టీడీపీ నాయకులు, కార్యకర్తలపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఉద్రిక్తతలు సృష్టించడంతోపాటు దాడి చేసిన కేసు కేస్ పై పోలీసులు సమగ్ర విచారణ చేస్తున్నారు. అంబటి రాంబాబు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఈ కేసులు నమోదయ్యాయి.

**నేడు మాజీ సిఎం**

## గుంటూరు పర్యటన

**అంబటి కుటుంబాన్ని పరామర్శించనున్న జగన్**

**గుంటూరు ప్రభాతవార్త, ప్రతినిధి:** మాజీ ముఖ్యమంత్రి వైకాపా అధినేత జగన్మోహన్ రెడ్డి నేడు గుంటూరు జిల్లాలో పర్యటిం చనున్నారు. రెండు రోజుల >>2



**త్రిసభ్య కమిటీ విచారణకు**

## హాజరైన ఎమ్మెల్యే అరవ శ్రీధర్

**తన వద్ద ఉన్న ఆధారాలు కమిటీకి అందజేత**

**రైల్వేకోడూరు, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌పై కోడూరు పట్టణంలో పనిచేస్తున్న ఒక మహిళా ఉద్యోగి తనను లైంగిక వేధింపులకు గురి చేశాడని ప్రచార మాధ్యమాలలో తెలియజేసిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌పై జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వారం రోజుల క్రితం త్రిసభ్య కమిటీని వేసి విచారించవలసిందిగా ఆదేశించారు. త్రి కమిటీ సభ్యులు సభ్యులు విజయవాడ ఇంద్రకీలాద్రి దేవస్థానం బోర్డు సభ్యులు తంబళ్లపల్లి రమాదేవి, అనంతపురం జిల్లా కార్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్ టి సి వరుణ్, ఎంఎస్ఎంఈ ఛైర్మన్ శివశంకర్ మంగళవారం రైల్వేకోడూరు పట్టణంలోని రాజు కన్వెన్షన్‌లో ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌నుపిలిపించి విచారణ చేపట్టారు. ఈ కార్యక్రమం మొదట 11 గంటల సమ యంలో కార్యకర్తలతో సమావేశమై మాట్లాడుతున్న సందర్భంలో ఒంటిగంట మధ్యలో ఉన్నట్లుండి ఎమ్మెల్యే అరవ శ్రీధర్ అతివేగంగా త్రిసభ్య కమిటీ ముందుకు చేరుకుని తన వద్దఉన్న వివరాలను కమిటీకి >>2

# ప్రకృతి వ్యవసాయ క్షేత్రంగా ఎపి

**వచ్చే ఐదేళ్లలో 50 లక్షల ఎకరాల్లో సాగు లక్ష్యం**

**ఏలూరు జిల్లాలో 500 ఎకరాల్లో కోకో సిటీ: సిఎం చంద్రబాబు**



మంగళవారం వ్యవసాయశాఖపై సమీక్షలో డిజి రైతు బజార్ యాప్‌ను ప్రారంభిస్తున్న సీఎం చంద్రబాబు


**విజయవాడ,ఫిబ్రవరి3,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీని అతిపెద్ద ప్రకృతి వ్యవసాయ క్షేత్రంగా మార్చే కార్యక్రమానికి త్వరలో శ్రీకారం చుట్టాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అధికారులకు సూచించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 18 లక్షల మంది రైతులు 20 లక్షల ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయం చేసేందుకు ముందుకు వచ్చారని అన్నారు. దీనిని సమర్థవంతగా అమలు చేస్తూ... 2030-31 నాటికి 40 లక్షల మంది రైతులు, 50లక్షల ఎకరాల్లో ప్రకృతి సాగు చేపట్టేలా చూడాలని స్పష్టం చేశారు. వ్యవసాయం, అను బంధ శాఖలపై అధికారులతో సచివాలయంలో సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి రసాయన ఎరువుల వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలని, దీంతో రైతులకు పెట్టుబడి వ్యయం తగ్గి, పంట ఉత్పత్తులకు అధిక ధర లభిస్తుందన్నారు. ప్రకృతి సాగు ఉత్పత్తుల నాణ్యత తెలిసేలా సర్టిఫికేషన్, ట్రేసబిలిటీ సదుపాయం కల్పించాలన్నారు. అలాగే వ్యవసాయ విద్యార్థులు ప్రకృతి సాగు చేయడం ద్వారా దానివల్ల వచ్చే ఫలితాలను స్వయంగా తెలుసుకనేలా చేయాలన్నారు. ప్రకృతి సాగుకు సంబంధించి ట్రేసబిలిటీ, సర్టిఫికేషన్ వంటివి ఈ ఏడాది ఏప్రిల్ కల్లా వచ్చేలా చూడాలని ఆదేశించారు. అలాగే జూన్‌నాటికి రాష్ట్రమంతటా పూర్తి కావాలని ముఖ్యమంత్రిసూచించారు. సుభాష్ పాలేకర్‌తో రాష్ట్రమంతటా ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ తరగతులునిర్వహిస్తామని సీఎం చెప్పారు. అంతర్జాతీయ, జాతీయ మార్కెట్లో ఏపీ వ్యవసాయ ఉత్పత్తులవాటా అధికంగా ఉండేలా చూడాలన్నారు.

**ఎల్‌నీనో ఎదుర్కొనేలా ప్రణాళికలు:** రాష్ట్రంపై ఎల్‌నినో ప్రభావం కారణంగా రైతులు నష్టపోకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని వర్షాభావ పరిస్థితులు నెలకొనే ప్రాంతాల్లో సంప్రదాయ పంటల స్థానంలో ప్రత్యామ్నాయ పంటలకు ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. ఏఐ ఆధారిత క్రాప్ అడ్వయిజరీ భారత్ విస్తార్ వంటి వాటిని రాష్ట్రంలోనూ వినియోగించుకోవాలన్నారు. రాయలసీమలో ఒకప్పుడు నీటి సమస్య ఉండేది సమర్ధ నీటి నిర్వహణతో ఈ ఏడాది ఆ సమస్యను తీర్చాం అన్ని రిజర్వాయర్లు నింపడంతో సాగునీటికి లోటు లేకుండా చేశామన్నారు. యూఎస్, ఈయూతో ట్రేడ్ ఒప్పందం నేపథ్యంలో రాష్ట్రం నుంచి రొయ్యలు, ఎండుమిర్చి, మామిడి, వరి,ప్రాసెస్డ్ ఫుడ్ ఎగుమతులు పెంచుకునేందుకు మరింత అవకాశం కలిగిందని అధికారులు వివరించగా అయితే నాణ్యతా ప్రమాణాలను కచ్చితంగా పాటించేలా చూడాలన్నారు.

**ఇకపై ఆక్వా సాగు నమోదు తప్పనిసరి:** ఏలూరు జిల్లాలో 500 ఎకరాల్లో కోకో సిటీ ఏర్పాటు చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. కల్టివేషన్, ప్రాసెసింగ్, మార్కెటింగ్ ఇలా అన్ని అంశాలు అంతర్జాతీయ స్థాయిలో కోకో సిటీలో ఉండాలన్నారు.మామిడి,కోకో, జీడిమామిడి, కొబ్బరితోటల్లో అంతర్ పంటల సాగుకు అవకాశాలు ఉన్నాయని రైతుల్ని ఆ దిశగా ప్రోత్సహించాలన్నారు. అరటి ఉత్పత్తిలో >>2

# త్వరలోనే నంది అవార్డులు

**చిత్రపరిశ్రమ అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ: మంత్రి దుర్గేష్**



అవార్డులు అందుకున్న కళాకారులతో మంత్రి కందుల దుర్గేష్

**విజయవాడ,ఫిబ్రవరి 3,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో తెలుగు చలన చిత్ర పరిశ్రమ అభివృద్ధికి సంబంధించి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఏప్రిల్ నుండి ఇందుకోసం అవసరమైన కార్యాచరణను ప్రారంభిస్తామని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. మంగళవారం వెలగపూడి సెక్రటేరియట్ రెండవ బ్లాక్ లోని ఛాంబర్ లో మంత్రి కందుల దుర్గేష్ ఆంధ్ర ప్రదేశ్ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ 2026 పోటీల్లో గెలుపొందిన విజేతలను సత్కరించారు. అవార్డు గ్రహీతలకు జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా సామాజిక స్పృహతో లఘు చిత్రాలు రూపొందించిన యువ దర్శకులు, సాంకేతిక నిపుణులు, నటీనటులను మంత్రి దుర్గేష్ ప్రత్యేకంగా అభినందించారు. ఏపీ చలన చిత్ర పరిశ్రమ అభివృద్ధిలో భాగంగా జనవరి 11న రాష్ట్ర స్థాయిలో ఎలాంటి ఎంట్రీ ఫీజు లేకుండా ప్రతిష్టాత్మకంగా మాఎపి ఆధ్వర్యంలో తెనాలిలో ఆంధ్ర ప్రదేశ్ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ 2026 ను విజయవంతంగా నిర్వహించినందుకు ఆంధ్ర ప్రదేశ్ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ పోటీల నిర్వాహకులు మూవీ ఆర్టిస్ట్స్ అసోషియేషన్ ఆంధ్రప్రదేశ్( మా ఏపీ)వ్యవస్థాపకులు, సినీదర్శకులు దిలీప్ రాజా కృషిని కొనియాడారు. సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లతో చర్చించి త్వరలోనే నంది అవార్డులు, నంది నాటకోత్సవాల నిర్వహణపై ప్రకటన చేస్తామన్నారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ హైదరాబాద్‌కు ధీటుగా అమరావతిని సినిమా రంగానికి కేంద్రబిందువుగా మార్చాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ఉందని స్పష్టం చేశారు. సామాజిక చైతన్యంతో కూడినటువంటి చిత్రాలకు దర్శకత్వం వహించిన దర్శకులు దిలీప్ రాజా ఏపీలో తెలుగు చలన చిత్ర పరిశ్రమ అభివృద్ధి చేయాలని >>2



**ఎంబి వర్సిటీ యాజమాన్యంపై ఆరోపణలు**

**పోలీసుల రంగప్రవేశంతో కథ సుఖాంతం**

**మోహన్‌బాబు, విష్ణుపై కేసులు నమోదు**

**ఇద్దరు విద్యార్థి**

## నేతల కిడ్నాప్

**తిరుపతి కలెక్టరేట్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :** తిరుపతి జిల్లా తిరుచానూరుమార్గంలోని తిరుపతి జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి కూత వేటు దూరంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అక్బర్, ఎస్ వి యూనివర్సిటీ నేత వినోద్‌లు మంగళవారం మధ్యాహ్నం కిడ్నాప్‌కు గురయ్యారు. ఈ ఇద్దరి విద్యార్థిసంఘాల నాయకులను మోహన్‌బాబు యూనివర్సిటీకి చెందిన బౌన్సర్లు మార్గమధ్యంలోని కిడ్నాప్ చేసి వారిని సుదూరప్రాంతంలో బంధించారు. ఈ సంఘటన పెద్ద దుమారంతో కలకలం రేపింది. అసలు విద్యార్థినేతలను ఎందుకు కిడ్నాప్ చేశారనేది విద్యార్థులకు తెలియక ఆందోళనకు గురయ్యారు. కిడ్నాప్ సంఘటన జరిగిన సంఘటనను విద్యార్థి సంఘాలనేతలు తిరుపతిజిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, >>2



మంగళవారం లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను సత్కరిస్తున్న ఆంధ్రప్రదేశ్ కూటమి ఎంపీలు

## టీడీపీ ఎంపీలకు తేనీటి విందు ఇచ్చిన స్పీకర్ ఓం బిర్లా

**విజయవాడ,ఫిబ్రవరి 3,ప్రభాతవార్తప్రతినిధి:** లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా టీడీపీ పార్లమెంటు సభ్యులకు విందు ఇచ్చారు. ఎంపీలు శ్రీకృష్ణదేవ రాయలు. దగ్గుమళ్ల ప్రసాదరావు హరీష్., భరత్, నాగరాజు, అప్పలనాయుడు, లక్ష్మీనారాయణలు ఈ విందులో పాల్గొన్నారు.లోక్‌సభ కార్యకలాపాలపై టీడీపీ ఎంపీల అభిప్రాయం ఈ సందర్భంగా ఓం బిర్లా స్పీకర్ అడిగి తెలుసుకున్నారు.సభ కార్యకలాపాలు ఇంకా బాగా జరిగేందుకు సూచనలు తీసుకున్నారు.తొలిసారి సభకువచ్చిన వారికి ఎక్కువ అవకాశాలు ఇవ్వాలనిఎంపీలు కోరారు.దీనివలన సభ మర్యాదలు, పద్ధతులు, విధానాలు తెలుసుకో వడానికి వీలు కలుగుతుందన్నారు. తమవిజ్ఞప్తికి స్పీకర్ సానుకూలంగా స్పందించినట్లు ఎంపీలు అనంతరం మీడియాకు వివరించారు. ఇక స్పీకర్ ఓం బిర్లాని ఆంధ్రప్రదేశ్ కూటమి ఎంపీలు దుస్సాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు.

## ఎపి సహా 30 ప్రాంతాల్లో ఫోరెన్సిక్ ల్యాబ్‌లు

>> జరిగిందన్నారు. ఇందులో ఢిల్లీ, చండీగఢ్, కోల్ కతా, అస్సాం, భోపాల్, పూణేలలో ఉన్న ఆరు సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ లేబరేటరీల్లో సౌకర్యాల కోసం మహిళా భద్రత పథకం కింద 126.84 కోట్ల నిధులు కేటాయించగా, వీటిలో ఇప్పటివరకు 22.51 కోట్లు వినియోగించబడ్డాయని మంత్రి తెలిపారు. సైబర్ ఫోరెన్సిక్ రంగంలో శిక్షణ కార్యక్రమాలు కోసం నేషనల్ ఫోరెన్సిక్ సైన్సెస్ విశ్వవిద్యాలయం గత ఐదు సంవత్సరాలలో 66 శిక్షణా కార్యక్రమాలను నిర్వహించిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో హైదరాబాద్ దినీలీలి లో 37.34 కోట్లతో నేషనల్ సైబర్ ఫోరెన్సిక్ లేబరెటరి (విదినీలి) నెలకొల్పినట్టు చెప్పిన కేంద్ర మంత్రి, తాజా సమాచారం ప్రకారం ఇక్కడి ల్యాబ్ లో 181 కేసులు ఫోరెన్సిక్ పరీక్షల కోసం పెండింగ్ లో ఉన్నాయని చెప్పారు. భారత రాజ్యాంగం లోని ఏడవ షెడ్యూల్ ప్రకారం శాంతిభద్రతల పరిరక్షణ, పౌరుల ప్రాణాలకు ఆస్తులకు రక్షణ, దర్యాప్తు, నేరాలు మరియు నేరస్తులపై విచారణ, ఫోరెన్సిక్ సైన్స్ సౌకర్యాలు అన్నీ రాష్ట్రాల ఆధీనంలోనే ఉన్నాయని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కు ఇచ్చిన సమాధానంలో కేంద్రమంత్రి వెల్లడించారు.

# త్వరలోనే నంది అవార్డులు

>>నిరంతరం తపిస్తున్నారన్నారు. సినిమా రంగం అభివృద్ధికి ఏపీ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కేవలం ఆంధ్ర ప్రదేశ్ లోని ఔత్సాహిక కళాకారులనుమాత్రమే ప్రోత్సహించేందుకు నిర్వహించిన ఆంధ్ర ప్రదేశ్ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ పోటీల్లో రాష్ట్రవ్యాప్తంగా 203 షార్ట్ ఫిల్మ్ ఎంట్రీలురాగా 2 వేల మంది నటీనటులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశాఖపట్నానికి చెందిన చంద్రశేఖర్‌శకునాల తీసిన 'మహా వృక్షం' ప్రథమ బహుమతిని పొందగా శ్రీకాకుళంకు చెందిన శ్రీనివాసరావు 'సింహాద్రి అప్పన్న' ద్వితీయ బహుతిని, పాలకొల్లుకు చెందిన నవీన్ కుమార్ 'అబద్ధం వర్సెస్ నిజం' తృతీయ బహుమతిని పొందింది. ఈ సందర్భంగా మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విజేతలకు లక్ష రూపాయల నగదును అందించారు. ఉత్తమ నటిగా సుజిత( మనం), ఉత్తమ కేరెక్టర్ నటిగా సాయి ప్రకర్ష ( అబద్ధం వర్సెస్ నిజం) నటుడు పవన్ శర్మ(మన్నుమిన్ను) బాలనటి హర్షతు స్నీసా, యంగ్ టాలెంట్ రిత్విక్ రెడ్డి (అస్త్ర) త్రివిక్రమ్ (డెబ్యూ డైరెక్టరు ) విలన్ మీసాల భాస్కర్,తెలుగు స్క్రిప్ట్ పరిశీలకులు మంజులూరి లక్ష్మీ మ్రపతి మాస్టర్, జగదీష్,దర్శకత్వం నరేష్ దోనె తదితరులను సినిమాటోగ్రఫి మంత్రి కం దుల దుర్గేష్ సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. దర్శకులు దిలీప్ రాజా మాట్లాడుతూ ప్రభుత్వ ప్రోత్సాహం ఉంటే ఏపీయువత అద్భుతాలు సృష్టించగలరని, ఆంధ్ర ప్రదేశ్ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ వారిలో కొత్త ఉత్సాహాన్ని నింపిందని అన్నారు. మరింత ప్రోత్సాహం అందిస్తే ఎవరెస్ట్ నైనా ఎక్కగలమనే దృఢ సంకల్పాన్ని విజేతల్లో నింపామని దిలీప్ రాజా పేర్కొన్నారు.

## అమెరికా సుంకాల తగ్గింపుతో ఆక్వారంగానికి మేలు

>> అవకాశముందని చెప్పారు. ఈ పరిణామంతో సముద్ర ఆహార ప్రాసెసింగ్ రంగంలోని లాభ మార్జిన్లు కూడా మెరుగవుతాయని, అధిక టారిఫ్ కాలంలో 5-5.5 శాతానికి తగ్గిన ప్రాసెసర్ల మార్జిన్లు టారిఫ్ తగ్గింపు అనంతరం తిరిగి 7-8 శాతం స్థాయికి చేరే అవకాశముందన్నారు. కేంద్ర బడ్జెట్ 2026లో సముద్ర ఆహార ప్రాసెసింగ్‌కు అవసరమైన ఇన్‌పుట్స్‌పై కల్పించిన డ్యూటీ రాయితీలు ఈ రంగానికి అదనపు మద్దతును అందించనున్నాయని తెలిపారు. అమెరికా మార్కెట్ పునరుద్ధరణతో పాటు యూరోపియన్ యూనియన్, చైనా, వియత్నాం, రష్యా, యునైటెడ్ కింగ్‌డమ్ వంటి అమెరికేతర మార్కెట్లకు భారతీయ సముద్ర ఆహార ఎగుమతులు కూడా స్థిరంగా కొనసాగుతున్నాయని, 2025-26 ప్రారంభంలో ష్రింప్ ఎగుమతుల్లో అమెరికేతర మార్కెట్ల వాటా సుమారు 57 శాతానికి చేరడం మార్కెట్ విభిన్నీకరణకు నిదర్శనమని అన్నారు. దేశంలో సముద్ర ఆహార ఉత్పత్తిలో అగ్రస్థానంలో ఉన్న ఆంధ్రప్రదేశ్‌కు ఈ టారిఫ్ తగ్గింపు వరంగా మారుతుందని, ఎగుమతుల పునరుద్ధరణతో రాష్ట్రంలోని మత్స్య, ఆక్వా రంగాల్లో రైతులు, మత్స్యకారులకు ఆదాయ స్థిరత్వం పెరగడంతో పాటు ఉపాధి అవకాశాలు, స్థూల విలువ జోడింపు కూడా మెరుగుపడతాయని మంత్రి అచ్చె న్నాయుడు స్పష్టం చేశారు.అంచనాల ప్రకారం 2025-26 లో దేశవ్యాప్తంగా మొత్తం సముద్ర ఆహార ఎగుమ తులు 14-15 లక్షల మెట్రిక్ టన్నులకు చేరే అవకాశముందని పేర్కొంటూ, మొత్తం మీద అమెరికా టారిఫ్‌ను 18 శాతానికి తగ్గించడం భారతీయ సముద్ర ఆహారఎగుమతుల పునరుద్ధరణకు, అంతర్జాతీయ మార్కెట్లలో పోటీ సామర్థ్యాన్ని పెంపొందించడానికిముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ మత్స్యరంగస్థిరమైన అభివృద్ధికి కీలకమని తెలిపారు.

# మణిపూర్ సీఎంగా యమ్నం ఖేమ్‌చంద్
## ఢిల్లీలో ఏకగ్రీవంగా ఎన్నుకున్న శాసనసభా పక్షం

**ఇంఫాల్, ఫిబ్రవరి 3:** జాతుల వైరంతో రెండున్నరేళ్లపాటు అట్టుడికిన ఈశాన్యరాష్ట్రం మణిపూర్‌లో ఇపుడు ప్రభుత్వం ఏర్పాటవుతోంది. ఇప్పటివరకూ కొనసాగిన రాష్ట్రపతి పాలన ముగియడంతో రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటుకు సిద్ధం అయింది. బిజెపి శాసనసభా పక్ష నాయకుడిగా మణిపూర్ ఎమ్మెల్యే యుమ్నం ఖేమ్‌చందసింగ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మైన్మార్, బంగ్లాదేశ్‌లకు సరిహద్దుల్లో ఉన్న ఈ రాష్ట్రంలో వచ్చే 13వ తేదీనాటికి రాష్ట్రపతి పాలన అమలయి ఏడాది పూర్తవుతుంది. ఢిల్లీలో మణిపూర్ బిజెపి నేతలు ఎమ్మెల్యేలు, ఎన్డీయే కూటమి పార్టీల ఎమ్మెల్యేలు సమావేశం అయి ఖేమ్‌చంద్‌ను శానసభా పక్ష నాయకునిగా ఎన్నుకోవడంతో కథ సుఖాంతం అయింది. మణిపూర్ కేంద్ర పరిశీలకులు తరుణ్‌చుఘ్, ఈశాన్యరాష్ట్రాల ఇన్‌ఛార్జి సంబిత్‌పాత్రాలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. జాతుల వైరంతో అట్టుడికిపోయిన మణిపూర్‌ను చక్కదిద్దేందుకు 2025 ఫిబ్రవరినుంచి రాష్ట్రపతి పాలన విధించారు. హోంశాఖ మాజీ కార్యదర్శి అజయ్‌కుమార్‌భల్లాను గవర్నర్‌గా నియమించి పరిస్థితులను పూర్తిగా అదుపులోకి తీసుకు రాగలిగిన కేంద్రం దశలవారీగా సడలింపులు కూడా ఇచ్చింది. 60 మంది సభ్యులున్నర అసెంబ్లీలో 32 మంది బిజెపి అభ్యర్థులు 2022లో ఎన్నికయానయరు. ఐదుగురు జెడియు ఎమ్మెల్యేలు ఎన్నికయి తర్వాత బిజెపికి మారిపోయారు.

ఇతర ఎమ్మెల్యేలు నేషనల్‌పీపుల్స్ పార్టీనుంచి ఆరుగురు, నాగా పీపుల్స్ ఫ్రంట్‌ఋంచి ఐదుగురు, కాంగ్రెస్‌నుంచి ఐదుగురు, ఇద్దరు కూకి పీపుల్స్ అలయన్స్, ఒకరు జెడియునుంచి కొనసాగుతుంటే ముగ్గురు స్వతంత్రులు కూడా ఉన్నారు. ఎమ్మెల్యే ఒకరు మరణించడంతో ఒకస్థానం ఖాళీగానే ఉంది. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత బహుశా ఉప ఎన్నికలకు రావచ్చని అంచనా.

# తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల్లో బిజెపికి జనసేన మద్దతు
## ఎన్నికల ప్రచారం చేసేందుకు పవన్ కళ్యాణ్ అంగీకారం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఫిబ్రవరి3:** తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో బిజెపికి మద్దతుఇస్తూ ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ముందుకు వచ్చారు. దీంతో పవన్ కళ్యాణ్‌కు ధన్యవాదాలు తెలుపుతూ ఆయన నివాసంలో, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డితో కలిసి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్‌రావు మంగళవారం సాయంత్రం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణలో జరగబోయే మున్సిపల్ ఎన్నికలతో సహా పలు కీలక అంశాలపై సార్థక చర్చ జరిగినట్లు బిజెపి వర్గాలు పేర్కొన్నాయి.జనసేన పార్టీ తరఫున భారతీయ జనతా పార్టీకి పూర్తి మద్దతును పవన్ కళ్యాణ్ ప్రకటించారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ తరఫున ప్రచారం చేయడానికి సానుకూలంగా అంగీకరించారు.

# 'లడ్డూ' కల్తీపై విచారణ కమిషన్

>> బీజం పడిందని కేబినెట్ అభిప్రాయ పడింది. ఈవోగా ఉన్న సింఘాల్ నడలించిన నిబంధల్ని తిరస్కరించి వివక్షాధికారం ఉన్నప్పటికీ ఆ దిశగా నిర్ణయం తీసుకోకపోవటాన్ని మంత్రివర్గం తప్పుబట్టింది. వైఎస్సార్సీపీ హయాంలో 2022లో చేయించిన విచారణ నివేదికలోనే కల్తీ నిర్ధారణ అయినా చర్యలు తీసుకోకపోవటాన్ని మంత్రివర్గం తప్పుబట్టింది. సిట్ నివేదికతోపాటు ప్రభుత్వం వద్ద ఉన్న సమాచారంపై కేబినెట్ లోతుగా చర్చించింది. లడ్డూలో రసాయనాలు వాడకం అంశంలో విస్తుపోయే అంశాలు బయట పడుతున్నాయని మంత్రులు తెలిపారు. అడ్వకేట్ జనరల్‌ను మంత్రివర్గం కేబినెట్‌కు పిలిపించింది. సిట్ ఇచ్చిన నివేదిక ఆధారంగా న్యాయపరంగా తీసుకోవాల్సిన చర్యలపై అడ్వకేట్ జనరల్‌తో చర్చించారు. సిట్ ప్రభుత్వానికి రాసిన 14 పేజీల లేఖలోని చివరి పేరాలో కల్తీ నెయ్యి సరఫరాకు సంబంధించి అప్పట్లో ఉన్నత స్థానాల్లో ఉన్న ముగ్గురు అధికారులపై చర్యలు తీసుకోవాలని సూచించింది. నెయ్యి సరఫరాకు ఉన్న నిబంధనలు ప్రమాణాలను బలహీనపరిచేలా వ్యవహరించారని, నిబంధనల తయారీలో మనసు పెట్టకుండా పనిచేశారని పేర్కొంది. దీనివల్ల నెయ్యి నాణ్యతలోనూ రాజీ జరిగిందని తెలిపింది. తిరుమల శ్రీవారి లడ్డూ తయారీలో ఉపయోగించే నెయ్యి సరఫరాకు 2019 ముందున్న కఠిన నిబంధనలను వైఎస్సార్సీపీ అధికారంలోకి రాగానే మార్చేశారు. టెండర్లలో పాల్గొనే డెయిరీలు పాలు సేకరించాల్సిన అవసరం లేదని, వెన్న సేకరణ, నెయ్యి ఉత్పత్తి సామర్థ్యంతో పనిలేదని సడలించారు. మూడేళ్లపాటు కార్యకలాపాలు నిర్వహించాలనే నిబంధనను మినహాయింపు ఇచ్చారు. టర్నోవర్ మొత్తాన్ని రూ. 250 కోట్ల నుంచి రూ.150 కోట్లకు తగ్గించారు. సమావేశంలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ తప్పు చేసి దొరికితే ఎవరైనా సిగ్గుపడతారు కానీ జగన్ కు అదేమీ లేదన్నట్లుగా కల్తీ నెయ్యి వ్యవహారంలో ఎదురు దబాయిస్తున్నారని సీఎం చంద్రబాబు ధ్వజమెత్తారు. వ్యక్తిగత విమర్శల కంటే సబ్జెక్ట్‌లోని వాస్తవాలు ప్రజల్లోకి తీసుకెళ్తే ఉపయోగం ఉంటుందని సీఎం చంద్రబాబు అన్నారు. ఆ దిశగా నేతలు ప్రిపేర్ అయ్యేలా బాధ్యత తీసుకోవాలని మంత్రులకు దిశానిర్దేశం చేశారు. సిట్ నివేదికపై వైఎస్సార్సీపీ చేస్తున్న దుష్ప్రచారంపై చర్చించారు. దీనిపై సిట్ నివేదిక తెప్పించాలని కేబినెట్ కోరింది. ఇప్పటికే సీబీఐ ఆధ్వర్యంలోని సిట్ చార్జిషీట్ వేసిన విషయాన్ని అధికారులు చెప్పారు. 1985 నాటి నుంచి తాను ప్రతీ సబ్జెక్ట్ ఎలా ప్రిపేర్ అయి మాట్లాడింది మంత్రులతో సీఎం పంచుకున్నారు. తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంలో ప్రత్యర్థి రాజకీయ పార్టీ వైసిపి కుట్రలను సమన్వయంతో ఎదుర్కోవాలన్నారు.రాష్ట్రంలో శాంతిభద్రతల అంశంలో అత్యంత గౌరవంతో వ్యవహరించాలన్నారు.సీఎం చంద్రబాబు ఆదేశాలకు భిన్నంగా ఏదీ జరుగకూడదన్నారు.

# 'నెయ్యి కల్తీ' దోషులపై కఠిన చర్యలు

>> సత్వరమే తుది నివేదికను ప్రభుత్వానికిని సమర్పించేందుకు స్వల్పకాలిక పరిపాలనా కమిటీని ప్రభుత్వం నియమిస్తున్నట్లు ఆయన తెలిపారు. మంగళవారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో రాష్ట్ర మంత్రులు కొలుసు పార్థసారధి, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్ యాదవ్ తో కలిసి మంత్రి పయ్యావుల కేశవ్ పాత్రికేయులతో మాట్లాడుతూ నేడు జరిగిన క్యాబినెట్ సమావేశంలో అజండా అంశాలను పక్కనబెట్టి మరీ తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) లడ్డు ప్రసాదంలో ఉపయోగించిన నెయ్యిలో జరిగిన కల్తీలపై ప్రత్యేక దర్యాప్తుబృందం సమర్పించిన నివేదికను సమగ్రంగా పరిశీలించడం జరిగిందన్నారు. ఈ నివేదిక, భారత సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు సిబిఐ పర్యవేక్షణలో ఏర్పాటైన ప్రత్యేక దర్యాప్తు బృందం ద్వారా సమర్పించబడినదన్నారు. సిట్ నుండి ప్రభుత్వానికి రెండు పత్రాలు అందాయని, వాటిలో ఒకటి ఇప్పటికే కోర్టులో దాఖలు చేయబడిన చార్జ్ షీట్, మరొకటి ప్రభుత్వానికి ప్రత్యేకంగా పంపిన 11 పేజీల గోప్య నివేదిక అని తెలిపారు. కోర్టు చార్జ్ షీట్‌ను అధికారికంగా కాగ్నిజెన్సులోకి తీసుకున్న తర్వాతనే అది ప్రభుత్వానికి మరియు సంబంధిత కక్షిదారులకు అందుబాటులోకి రానుందన్నారు. క్యాబినెట్ ముందు ఈ నివేదికను ఉంచి, అందులో పేర్కొన్న ప్రధాన అంశాలు మరియు తేలిన లోపాలపై విస్తృత స్థాయిలో చర్చ జరిగిందన్నారు. నెయ్యి నమూనాలను పరిశీలించిన సీఎఫ్‌టిఆర్ఐ ల్యాబ్ నివేదికలో పలు సస్పెక్టెడ్ అడల్టెంట్స్ (కల్తీ పదార్థాలు) సోయాబీన్, సన్‌ఫ్లవర్, రేప్‌సీడ్, కాటన్‌సీడ్, ఫిష్ ఆయిల్, బీఫ్ టాలో, లార్డ్ మొదలైనవి ఉన్న అవకాశం ఉన్నట్లు తేలిందన్నారు. నివేదికలో పేర్కొన్న దోషులపై తగిన చట్టపరమైన మరియు పరిపాలనాత్మక చర్యలు తీసుకోవాలని క్యాబినెట్‌సమావేశంలో నిర్ణయం తీసుకోవడంజరిగిందన్నారు.క్యాబినెట్‌లో ముఖ్యమంత్రి పేర్కొన్నట్లుగా, తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రతను కాపాడటం ప్రభుత్వ కర్తవ్యమని, శ్రీవారి సేవలో ఏ భక్తుడి విశ్వాసం, భక్తి, పవిత్రత ఏ విధంగానూ దెబ్బతినకూడదని ఆయన స్పష్టం చేశారు.

# ప్రభుత్వానికి సిట్ నివేదిక

>> టెండర్ కండిషన్లు మొదలుకుని నెయ్యి సరఫరా వరకు ప్రతి అంశంలో ఉల్లంఘనలు జరిగాయని పేర్కొంది. కల్తీ నెయ్యిపై పెద్దఎత్తున ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో 2022 మే 25న సెంట్రల్ ఫుడ్ టెక్నలాజికల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌కు శాంపిల్స్ పంపారు. పరీక్షల్లో వైష్ణవి డైరీ, బోలేబాబా డైరీల నుంచి వచ్చిన నెయ్యి కల్తీ అయినట్టు నిర్ధారణ అయింది. అయితే, అడిషనల్ ఈవో ధర్మారెడ్డి సహా అధికారులు ఈ నివేదికను పరిగణలోకి తీసుకోలేదు.

# ప్రకృతి వ్యవసాయ క్షేత్రంగా ఎపి

>> దేశంలోనే రెండో స్థానంలో ఉన్నప్పటికీ, ఎగుమతుల విషయంలో వెనకబడ్డామని, ఎగుమతులపై దృష్టి పెట్టాలని సూచించారు. అలాగే, స్థానిక గిరిజనుల భాగస్వామ్యంతో పీపీపీ విధానంలో లంబసింగిలో పెద్దఎత్తున కుంకుమపువ్వు సాగుకు ముందుకొచ్చే సంస్థలకు అనుమతి ఇవ్వాలన్నారు. ఆక్వా సాగు వివరాలను రైతులు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని ముఖ్యమంత్రి చెప్పారు. పౌల్ట్రీ రంగాన్ని బలోపేతం చేయడంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీలకు కోడిగుడ్ల సరఫరా కాంట్రాక్ట్‌ను రైతులకే ఇవ్వాలని సీఎం నిర్దేశించారు. వ్యవసాయం, అనుబంధం రంగాలకు సంబంధించి కేంద్ర పాలసీలకు అనుగుణంగా రాష్ట్ర పాలసీలు ఉండాలని చెప్పారు.



## పార్లమెంటు ఆవరణలో వైసిపి ఎంపిల నిరసన

**విజయవాడ.ఫిబ్రవరి 3, ప్రభాతవార్తప్రతినిధి:** కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు లక్ష్యంగా దాడులు, అక్రమ కేసులు పెరిగిపోయాయని వెరసి శాంతి భద్రతలు విఫలమయ్యాయని వైఎస్ఆర్‌సీపీ ఎంపీలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం పార్లమెంటు ఆవరణంలో ప్లకార్డులతో నిరసన చేపట్టారు. ఇళ్లు, కార్లు తగులబెట్టడం, తప్పుడు కేసులు నమోదు చేసి వేధించడం వంటి దుశ్చర్యలు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్నాయని తెలిపారు. రాజ్యాంగ పాలనకు బదులు సొంతంగా రూపొందించుకున్న రెడ్ బుక్ రాజ్యాంగను అమలు చేస్తున్నట్లుగా పరిస్థితి మారిందని, దీనివల్ల ప్రజలకు, ప్రతిపక్షాలకు న్యాయం పూర్తిగా దూరమైందని తీవ్రంగా విమర్శించారు. మాజీ మంత్రులు అంబటి రాంబాబు, జోగి రమేష్, విడదల రజిని ఇళ్లపై జరిగిన దాడులను ప్రస్తావిస్తూ, ఇవి కూటమి ప్రభుత్వ ప్రతీకార రాజకీయాలకు స్పష్టమైన నిదర్శనమని పేర్కొన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా విఫలమయ్యాయని, పోలీసులు నిస్సహాయ స్థితిలో అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఈ పరిస్థితిపై ప్రధాని, కేంద్ర హోం మంత్రి వెంటనే జోక్యం చేసుకుని ఆంధ్రప్రదేశ్‌లో శాంతి భద్రతలను పునరుద్ధరించాల్సిన బాధ్యత తీసుకోవాలని వైఎస్ఆర్‌సీపీ ఎంపీలు డిమాండ్ చేశారు.

# బహిరంగ సభకు అనుమతివ్వాలంటూ హైకోర్టులో వైసిపి పిటిషన్
## నేడు విచారణ చేపట్టనున్న హైకోర్టు

**విజయవాడ.ఫిబ్రవరి3,ప్రభాతవార్తప్రతినిధి:** రాయలసీమకు సిఎం చంద్రబాబు అన్యాయం చేస్తున్నారంటూ జరపబోయే బహిరంగ సభకు పోలీసులు అనుమతినివ్వలేదంటూ వైసిపి దాఖలు చేసిన పిటిషన్‌ను బుధవారం విచారిస్తామని హైకోర్టు ప్రకటించింది. రాయలసీమకు, రాయలసీమ ఎత్తిపోతల పథకానికి సిఎం ద్రోహం చేస్తున్నారనే విషయాన్ని బహిరంగ సభ ద్వారా ప్రజలకు తెలియజేయాలని ప్రయత్నిస్తే అనుమతినివ్వలేదంటూ నంద్యాల జిల్లా వైసిపి అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి లంచ్‌మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. బుధవారం విచారణ చేపడతామని న్యాయమూర్తి జస్టిస్ యడవల్లి లక్ష్మణరావు మంగళవారం వెల్లడించారు.



మంగళవారం న్యూఢిల్లీలో టిడిపి ఎంపీలతో చర్చిస్తున్న మంత్రి నారా లోకేష్

## ఢిల్లీలో టీడీపీ ఎంపీలతో సమావేశమైన మంత్రి లోకేష్

**విజయవాడ,ఫిబ్రవరి3,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్ ఢిల్లీ చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు టీడీపీ ఎంపీలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన టీడీపీ ఎంపీలతో సమావేశమై పలు అంశాలపై చర్చించారు. కాగా, రాష్ట్రానికి సంబంధించిన కీలక అభివృద్ధి పనులపై చర్చించేందుకు, నిధులు రాబట్టేందుకు లోకేశ్ రేపు (ఫిబ్రవరి 4) కేంద్ర మంత్రులతో వరుసగా సమావేశం కానున్నారు. ఈ రాత్రికి ఢిల్లీలోనే బస చేయనున్న లోకేశ్, బుధవారం పార్లమెంట్ భవనంలో పలువురు కేంద్ర మంత్రులతో కీలక భేటీలు జరపనున్నారు. ఈ పర్యటనలో ప్రధానంగా రాష్ట్రంలో ఐటీ రంగం విస్తరణ, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమల ఏర్పాటు, విద్యారంగ సంస్కరణలు వంటి అంశాలపై చర్చించనున్నారు. వీటితో పాటు ఏపీ విభజన చట్టంలోని హామీల అమలు, అమరావతి రాజధాని నిర్మాణానికి నిధులు, కొత్త ప్రాజెక్టుల మంజూరు వంటి విషయాలపై కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరపనున్నారు. ఇటీవల కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి కేటాయించిన రాయితీలు, మౌలిక సదుపాయాల కల్పనపై సంబంధిత శాఖల మంత్రులతో లోకేశ్ చర్చించనున్నారు.

అలాగే, రాష్ట్రంలో పురోగతిలో ఉన్న రూ.92,649 కోట్ల పనుల వివరాలను కేంద్రం దృష్టికి తీసుకెళ్లే అవకాశం ఉంది. హైదరాబాద్ బెంగళూరు, హైదరాబాద్-చెన్నై హైస్పీడ్ రైల్వే కారిడార్ల అంశంపై కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌తో సమావేశమయ్యే అవకాశం కూడా ఉంది. కీలక సమావేశాల అనంతరం బుధవారం రాత్రికి ఆయన తిరిగి ఉండవల్లిలోని నివాసానికి చేరుకోనున్నారు.

# ఇద్దరు విద్యార్థి నేతల కిడ్నాప్

>> ఎస్పీ సుబ్బరాయుడు దృష్టికి తీసుకెళ్ళారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ ఆదేశాల మేరకు ఏఎస్పీ మనోహరచారి రంగంలోకి దిగి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గంట వ్యవధిలో కిడ్నాప్ గురైన ఇద్దరు ఎస్ఎఫ్ఐ లీడర్లను రక్షించారు. అంతేకాకుండా కిడ్నాప్ చేసిన వారిపై తిరుచానూరు పోలీస్ స్టేషన్లో క్రిమినల్ కేసులు నమోదు చేశారు.కిడ్నాప్‌ను ప్రోత్సహించిన వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు క్రిమినల్ చర్యలు తీసుకోనున్నట్టు జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, సుబ్బరాయుడు, హామీ ఇచ్చారు. సినీ నటుడు మోహన్ బాబు చంద్రగిరి పరిధిలోని ఎ.రంగంపేటలో ఎంబియూను నిర్వహిస్తున్నాడు. ఆ యూనివర్సిటీలో జరుగుతున్న అక్రమాలపై విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అందిన ఫిర్యాదులు,వినతులతో న్యాయం కోసం విద్యార్థి సంఘాలు తిరుపతి కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించే పనిలో కదిలింది. ర్యాలీగా వెళుతున్న ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి అక్బర్, ఎస్ఎఫ్ఐ ఎస్వీ యూనివర్సిటీ నాయకుడు వినోద్‌పై కలెక్టర్ కార్యాలయం వద్ద సినీ నటుడు మోహన్ బాబు అనుచరులుగా ఉన్న 30 మంది వేర్వేరు వాహనాలలో సినిమారీల్‌ను తలపించేలా ముందుకు ఉరికారు. అక్కడికక్కడే ఇద్దరు నేతల్ని వాహనాల్లో ఎత్తుకెళ్ళారు. దీంతో విద్యార్థులు మరింతగా రెచ్చిపోయారు. దీంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ సమాచారం తెలుసుకున్న సిపిఎం నేత కందారపు మురళి వెంటనే రంగంలోకి దిగారు. కిడ్నాప్‌కు గురైన విద్యార్థులను కాపాడేందుకు పోలీసు అధికారులను సంప్రదించారు. వెంటనే జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు అదనపు ఎస్పీ రవి మనోహరచారికి ఆదేశాలిచ్చారు. ఆయన వెంటనే బలగాలతో ఎంబియూ ప్రాంతానికి చేరు కుని కిడ్నాప్‌కు గురైన ఇద్దరు విద్యార్థినేతలను రక్షించి వారి చెర నుండి తీసుకువచ్చారు. విద్యార్థి నాయకులకు అపాయం తలపెడితే తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటారని మోహన్ బాబుకు కందారపు మురళి హెచ్చరిక చేశారు. యూనివర్సిటీలో తప్పులు సరిదిద్దుకోమంటే దాడికి పాల్పడతారా అని ప్రశ్నించారు. అంతేగాక వెంటనే విద్యార్థులను పోలీసులు కాపాడటంతో తిరూచానూరు పోలీస్‌స్టేషన్ వద్దకు చేరుకుని ఆందోళన చేపట్టారు.

దీంతో పోలీసులు చివరకు ఎంబియూ నిర్వాహకులు మోహన్‌బాబు, విష్ణులపై కేసు నమోదు చేశారు.ఈ సంఘ టనను పలువురు రాజకీయనేతలు, విద్యార్థి సంఘాలు తీవ్రంగా తప్పుపట్టాయి.

## త్రిసభ్య కమిటీ విచారణకు హాజరైన ఎమ్మెల్యే అరవ శ్రీధర్

>> అందజేశారు. అదేవిధంగా ఆ పార్టీకి చెందిన 45 మంది కార్యకర్తలను విడివిడిగా ప్రశ్నించారు. ఉదయం 11గంటలకు ప్రారంభమైన కమిటీ సమావేశం సాయంత్రం 6గంటలకు ముగిసింది. అనంతరం విచారణ కమిటీ సభ్యులు వరుణ్, శివశంకర్, రమాదేవిలు విలేకరులతో మాట్లాడుతూ విచారణ వివరాలను రాష్ట్ర జనసేన అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు అందజేయనున్నట్లు వారు తెలిపారు.

**తన వద్ద వున్న ఆధారాలను కమిటీకి అందజేశా: ఎమ్మెల్యే:** ఎమ్మెల్యే అరవ శ్రీధర్ విలేకరులతో మాట్లాడుతూ విచారణ కమిటీ ముందు తనపై వచ్చిన ఆరోపణలకు సంబంధించిన తాను చెప్పిన వివరాలతో పాటు తన వద్ద ఉన్న ఆధారాలను త్రిసభ్య కమిటీకి అందజేసినట్లు అరవ శ్రీధర్ విలేకరులకు తెలియజేశారు.

## ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌పై కేసు నమోదు

**రైల్వేకోడూరు,ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా రైల్వేకోడూరు ఎమ్మెల్యే తనను లైంగిక వేధింపులకు గురిచేశాడని, కేసు నమోదు చేయాలని ఒక మహిళా ఉద్యోగి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడుకు ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేశారు. ఎన్‌హెచ్‌ఆర్‌సి ఆదేశాలతో ఎట్టకేలకు మంగళవారం రైల్వేకోడూరు టౌన్ సిఐ చంద్రశేఖర్ ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌పై బిఎంఎస్ 318(2), 318(4), 351 (2) సెక్షన్ల కింద కేసు చేశారు. ఈ మేరకు సిఐ విలేకరులతో మాట్లాడుతూ ఎస్పి ఆదేశాల మేరకు ఎమ్మెల్యేపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## నేడు మాజీ సీఎం జగన్ గుంటూరు పర్యటన

>> క్రితం అంబటి కుటుంబము కార్యాలయంపై జరిగిన దాడి నేపథ్యంలో అంబటి కుటుంబాన్ని పరామర్శించేందుకు జగన్ రానున్నారు.ఉదయం 10 గంటలకు తాడేపల్లి నివాసం నుంచి గుంటూరు బయలుదేరుతారు ( వయా...మంగళగిరి, కాకాని, ఏటుకూరు బైపాస్ సర్వీస్ రోడ్, కేవీపీ (వీఐపీ) రోడ్, చుట్టుగుంట, కలెక్టర్ ఆఫీస్, స్తంభాల గరువు, గుజ్జనగుండ్ల మీదుగా సిద్దార్థనగర్‌లోని అంబటి నివాసానికి చేరుకుంటారు), టీడీపీ రౌడీల చేతిలో దాడికి గురైన మాజీ మంత్రి అంబటి రాంబాబు నివాసంలో అంబటి కుటుంబ సభ్యులను పరామర్శిస్తారు. అనంతరం మధ్యాహ్నం గుజ్జనగుండ్ల, స్తంభాల గరువు, కలెక్టర్ ఆఫీస్, చుట్టుగుంట, కేవీపీ (వీఐపీ) రోడ్, ఏటుకూరు బైపాస్ సర్వీస్ రోడ్, కాకాని, మంగళగిరి మీదుగా తిరిగి తాడేపల్లి నివాసానికి చేరుకుంటారు.

## వారం - వర్జ్యం

04-02-2026, బుధవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
మాఘమాసం, ఉత్తరాయణం
శిశిర ఋతువు, కృష్ణపక్షం, (శ్రవణ కార్తె)
తదియ రా.12.14
పూర్వఫల్గుణి రా.10.17
వర్జ్యం : తె.5.42-7.21
దు.ఉ.11.59-మ.12.45
శుభసమయం : ఉ.6.30-7.15,సా.6.30-7.00
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** నిజమైన శ్రేయస్సును మీకు చేకూర్చగలిగితే ఎవరన్నది తెలుసుకోగలుగుతారు.పోటీ పరీక్షలలో విజయం.

**వృషభం:** వృత్తి, ఉద్యోగ, వ్యాపారాల పరంగా చెప్పుకోదగిన మార్పు లేవీ చోటు చేసుకోవు.ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం.

**మిథునం:** పెరుగుతున్న ధర వరలు ఆదాయ, వ్యయాలు మిమ్మల్ని ఆలోచింప చేస్తాయి. వత్తిడి అధికం.

**కర్కాటకం:** బాధ్యతలను సమర్థ వంతంగా నిర్వహిస్తారు. వాటి తాలూకా ప్రతి ఫలాలను ఎంతమాత్రమూ ఆశించరు.

**సింహం:** మీ పరోక్షంలో జరుగుతున్న విషయాలను కూడా నిశితంగా వ్యవహరిస్తారు.పోటీ పరీక్షలలో విజయం.

**కన్య:** పనులు అప్రయత్నంగా పూర్తి కాగలవు. పెట్టుబడులకు తగిన సహాయం లభిస్తుంది. వాహన సౌఖ్యం.

**తుల:** శత్రువులు బలహీన పడతారు. దీర్ఘకాలిక ఋణాలు తీరతాయి. వ్యాపారాలు విస్తరిస్తాయి.నూతన విద్యావకాశాలు కలవు.

**వృశ్చికం:** ఉద్యోగాలలో చికాకులు తొలుగుతాయి. దీర్ఘకాలిక సమస్యల నుండి బయటపడుతారు. వస్త్రలాభం.

**ధనుస్సు:** రహస్య సమాచారం వెలుగు చూస్తుంది. పనులలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. వాహన సౌఖ్యం కలదు.

**మకరం:** ఆర్థిక లావాదేవీల్లో ఒడిదుడుకులను ఎదుర్కొనవలసి వస్తుంది. చెల్లింపులకు వత్తిడి పెరుగుతుంది.

**కుంభం:** వ్యవహారాలు సానుకూల పడతాయి. ఆస్తి వివాదాలు ఓ కొలిక్కి వస్తాయి. వాహనాల కొనుగోలు.

**మీనం :** సోదరుల నుండి ఆశించిన విధంగా సహాయసహకారాలు అందు కుంటారు. గృహయోగం.విలువైన ఆభరణాలు కొనుగోలు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# 'లీకు'వీరులను కనిపెట్టలేరా!?

## పట్టుకునే సాహసం చేయలేదెందుకో?

**వైసిపికి ఉప్పందిస్తున్న ఆ గూఢచారులు ఎవరు... టిటిడిలో ఆరని దుమారం**





తిరుమల, ఫిబ్రవరి 3 ప్రభాతవార్తప్రతినిధి: ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని భక్తులు సమర్పిస్తున్న కానుకలతో వేతనాలు అందుకుంటున్న ధార్మిక సంస్థ తిరుమల తిరుపతిదేవస్థానంలో అంకితభావంతో, సేవానిరతితో ఉద్యోగం చేస్తున్న కొందరు ఉద్యోగులు సంస్థలో విషయాలను వైసిపి నేతలకు ఉప్పందిస్తున్నారనే ఆరోపణలు సద్దుమణగలేదు. ఓ వైపు భక్తిభావంతో కొలువులు సాగదీస్తున్న అధికారులు, ఉద్యోగులు మరో వైపు సంస్కరణల పేరుతో తీసుకుంటున్న నిర్ణయాలను ముందుగానే పసిగట్టి తమకు అనుకూలంగా మలచుకునేందుకు కొందరు ఉద్యోగులు ఇప్పటికీ పెత్తనం చేస్తుండటం విస్మయం కలిగిస్తోంది. ఏకంగా ఓ ఉన్నతాధికారి కూడా గత ప్రభుత్వంలో పెద్దలకు, గత బోర్డులో కొందరికి ఇప్పుడూ విశ్వాసంచూపతున్నారనే ఆరోపణలు ఉద్యోగుల్లో చర్చసాగుతోంది. "తల్లిపాలు తాగి రొమ్ముగుద్దడం"అనే లెక్కన దేవుని పేరు చెప్పి ఉద్యోగం వెల్లదీస్తున్న కొందరు అధికారులు, సిబ్బంది భక్తుల కానుకలతో వేతనాలు అందుకుంటూ వారికే మోసం చేయడం అనే రీతిలో తయారయ్యారనేది ఏడాదిన్నర క్రిందటే టిటిడి బోర్డు పెద్దలు గుర్తించారు. ధార్మికసంస్థలో పనిచేస్తూ ఆ సంస్థ గురించి కీడుతలపెట్టేవారిని వెదికి దూరంగా పెట్టాల్సిన టిటిడి ఉన్నతాధికారులు తమ పంచనచేర్చుకుని పెత్తనం చేయించడం ఎంతవరకు సరైందనే విమర్శలు టిటిడి అత్యధికశాతం ఉద్యోగుల్లో ఆవేదన వ్యక్తమవుతోంది. 2024 నవంబర్‌లో నూతన టిటిడి బోర్డు కొలువుదీరింది. టిటిడి ఛైర్మన్‌గా బిఆర్‌నాయుడు అధ్యక్షతన అప్పట్లో ఇఒగా సీనియర్ ఐఎఎస్ అధికారి జె.శ్యామలరావు పాలనసాగించారు. అయితే ఆయన టిటిడిలో సుప్రీమ్‌గా ఉండే బోర్డు చెప్పిన అంశాలను కూడా అమలుచేయలేకపోవడం, కొందరు గత వైసిపి బోర్డుకు అనుకూలుగారుగా, పైకి తెల్లదుస్తులు ధరించి విధులు నిర్వహిస్తున్నా లోపలకు వైసిపి రంగులతో కాలం వెల్లబుచ్చారనే ఆరోపణలు లెక్కకు మించిఉన్నాయి. ఏకంగా టిటిడిలో గోశాలలో గోవుల మరణాలు, అన్యమత ఉద్యోగులపై చర్యలకు ఉపక్రమించడం వంటివి ముందుగానే గత బోర్డు పెద్దలకు లీకులు వెళ్ళిపోయాయి. ఉద్యోగుల బదిలీలకు కూడా కొందరు మోకాలడ్డుపడటం గత అధికారుల పాలన ఏ పాటిదో అర్థమవుతుంది. లీకు వీరులను కనిపెట్టి బయటకు పంపడంలో బోర్డు తోబాటు టిటిడి ఇఒ, అదనపు ఇఒ, జెఇఒ స్థాయి అధికారులు వెనుకడుగు వేశారంటే పరిస్థితి ఏంటో అర్థమవుతుంది. ఏకంగా ఓ వివాదంలో తనకు రెండువేల మంది ఉద్యోగులు గూఢచారులుగా ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తున్నారని మాజీ ఛైర్మన్ ,వైసిపి నేత భూమన కరుణాకర్‌రెడ్డి బహిరంగంగా వెల్లడించారంటే వారితో అంటకాగుతున్న ఉద్యోగులు ఎవరనేది టిటిడి విజిలెన్స్ విభాగం కూడా కనిపెట్టలేకపోయింది. ఇదంతా ఒక ఎత్తయితే అసలు కొంతమందిని గుర్తించి వారిని ఉన్నచోటు నుండి దూరంగా బదలీచేయడమే తప్పదని భావించిన టిటిడి బోర్డుకు కూడా ఎదురుదెబ్బతగిలేలా ఆ గూఢచారులు పావులు కదిపి దానికి చరమగీతం పెట్టించారంటే ఎంతటి సాహసవంతులో తెలుస్తుంది. ఇక మొన్నటికిమొన్న టిటిడిపై పలు విమర్శలు, ఆరోపణలు వచ్చినా వాటిని బలంగా ఖండించే ఉద్యోగులు లేరంటే అతిశయోక్తిలేదు. ఇఒ శ్యామలరావు బదిలీ తరువాత సిఎం చంద్రబాబుకు అత్యంత విశ్వాసపాత్రుడుగా, ఎలాంటి నిర్ణయమైనా ధైర్యంగా తీసుకుని అమలుచేయడంలో దిట్టగా ఉన్న సీనియర్ ఐఎఎస్ అధికారి అనిల్‌కుమార్‌సింఘాల్ టిటిడి ఇఒగా రెండవసారి బాధ్యతలు చేపట్టారు. ఆయన లీకువీరుల భరతం పట్టడానికి ముందుగా డిప్యూటీ ఇఒ స్థాయి అధికారుల బదలీలతో ప్రక్షాళనకు శ్రీకారం చుట్టారు, చివరకు ఆ బదలీలను లీకువీరులు కొందరు ముందుగానే పసిగట్టి వైసిపి నేతల ద్వారా పలు రకాల ఆరోపణలు చేసి బదలీలను ఆపించేయడం మరో పెద్దట్విస్ట్. చివరకు బోర్డు సూచనలతో ఇఒ సింఘాల్ కూడా సాహసం చేయలేకపోయారనేది ఉద్యోగుల్లో చర్చ. అదేగాక ఆలయంలోపల విధులు నిర్వహించే పలువురు ఉద్యోగులు, సిబ్బందితోబాటు వసతి కల్పన విభాగంలో పలుచోట్ల విధుల్లో ఉన్న ఉద్యోగులు నేమ్‌బ్యాడ్జ్ ధరించాలనే నిర్ణయాన్ని అమలుచేయలేకపోవడం మరో మైనస్. సామాన్యభక్తులకు అదీ చేశాం... ఇదీ చేశాం అని ఢంకా మ్రోగించుకుంటున్న బోర్డు పెద్దలు,, టిటిడి అధికారులు లీకువీరులైన వైసిపి అనుకూల ఉద్యోగులను మాత్రం కనిపెట్టే సాహసం చేయలేకపోవడం కొసమెరుపు. ఇదే సమయంలో కల్తీనెయ్యి వ్యవహారంలో ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్‌ను తప్పించిన ప్రభుత్వం నూతన ఇఒగా ముఖ్యమంత్రి కార్యాలయం పేషీలో ముఖ్యకార్యదర్శిగా పనిచేస్తున్న ముద్దాడ రవిచంద్రను నియమించింది. ఆయన తిరుమలకు రాకముందే ఇప్పుడు లీకువీరులు గురించి మరోసారి బాహాటంగానే టిటిడి ఉద్యోగ వర్గాలు చర్చించుకుంటున్నాయి. ఏకంగా తిరుమలలోని వసతి కల్పన విభాగంలో కొందరు సూపరింటెండెంట్లు, సీనియర్ అసిస్టెంట్లు, దర్శన టిక్కెట్లు మంజూరుచేసే అదనపు ఇఒ కార్యాలయంలో ఒక సూపరింటెండెంట్, కల్యాణకట్టలో ఎఇఒ స్థాయి ఉద్యోగి చేస్తున్న నిర్వాకం బోర్డు పెద్దలకు తెలిసినా చూసీచూడనట్లు ఉంటున్నారనే అపవాదు మూటగట్టుకుంటున్నారు. వీరందరిపై నిఘా ఉంచాల్సిన టిటిడి విజిలెన్స్ విభాగం తందాన అనే రీతిలో ఉందనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ప్రస్తుతం టిటిడిలో 6,800మంది వరకు శాశ్వత ఉద్యోగులు పనిచేస్తున్నారు. దాదాపు రెండువేలమందికిపైగా తిరుమలలోనే విధులు నిర్వహిస్తున్నారు.. వీరిలో లీకువీరులను పట్టుకోలేకపోతుండటంతో సంస్థలో అంతర్గత వ్యవహారాలు బయటకు పోతున్నా కనిపెట్టలేకపోతుండటం విచారకరం.

## శ్రీవారి దర్శనంతో మనసు ఆనందం



తిరుమల, ఫిబ్రవరి 3 ప్రభాతవార్తప్రతినిధి: అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దివ్యమంగళరూపం దర్శనంతో మనసు ఆనందంగా ఉందని పలువురు ప్రముఖులు తెలిపారు. స్వామివారి ఆశీస్సులతో తెలుగు ప్రజలకు శుభాలు కలగాలని, మంచి జరగాలని వేడుకున్నట్లు తెలిపారు. మంగళవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో హిమాచల్‌ప్రదేశ్ మాజీ సిఎం జయరాంఠాగూర్, సినీనటి దివి, బిగ్‌బాస్ కంటెస్టెంట్ అశురెడ్డి, సింగర్ విజయప్రకాశ్ వేర్వేరుగా శ్రీవారిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపం లో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## అత్యుత్తమ ఫలితాల దిశగా పనిచేయాలి: టిటిడి జెఇఒ

తిరుమల, ఫిబ్రవరి 3 ప్రభాతవార్తప్రతినిధి: ధార్మికసంస్థ టిటిడి పరిధిలోని ఉన్నత పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులు రాష్ట్ర, జిల్లా స్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించేలా కార్యాచరణ రూపొందించాలని టిటిడి జెఇఒ (వైద్యం, విద్య) డాక్టర్ ఎ. శరత్ అధికారులకు సూచించారు. తిరుపతిలోని గోవిందరాజ స్వామి ఉన్నత పాఠశాలను ఆయన అధికారులతో కలిసి మంగళ వారం పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యా ప్రమాణాలు, బోధనా విధానాలు, విద్యార్థుల ప్రగతిని ఆయన సమీక్షించారు. ప్రస్తుతం పరీక్షల సమయం కావడంతో విద్యార్థులను మరింత జాగురూకతతో తయారు చేయాలని అధ్యాపకులకు సూచించారు. రాష్ట్ర ,జిల్లా స్థాయిలలో ప్రథమ స్థానాలు సాధించే లక్ష్యంతో విద్యాబోధన జరగాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిటిడి డిఇఒ వెంకట సునీలు, ఎస్‌జిఎస్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చంద్రయ్య, ఎస్ఇ మనోహరం, అదనపు ఆరోగ్యఅధికారి డాక్టర్ సునీల్, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

# లాభాల బాట పట్టిన వైజాగ్ స్టీల్



- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో యేడాదిలో అనూహ్య ప్రగతి
- 94 శాతానికి చేరిన ప్లాంట్ కెపాసిటీ యుటిలైజేషన్
- స్టీల్ ప్లాంట్ పురోగతిని సమీక్షించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

విజయవాడ, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త ప్రతినిధి: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో విశాఖ ఉక్కు మళ్లీ లాభాల బాట పట్టింది. ఏడాదిన్నంలో అనూహ్య ప్రగతి సాధించిన రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ 2026 జనవరిలో రూ.54 కోట్ల లాభాన్ని ఆర్జించింది. సచివాలయంలో మంగళవారం విశాఖ ఉక్కు పురోగతిపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు కేంద్ర ఉక్కు మంత్రిత్వశాఖ కార్యదర్శి సందీప్ పౌండ్రిక్, వైజాగ్ స్టీల్ ప్లాంట్ సీఎండీ మనీష్ రాజ్ గుప్తా, సీఎస్ కె.విజయానంద్ సహా రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు హాజరయ్యారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిరంతరం అందిన సహకారంతో గతంలో ఎదుర్కొన్న నష్టాల నుంచి బయటపడిన విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రస్తుతం రోజుకు 19,401 టన్నుల హాట్ మెటల్ ఉత్పత్తి చేస్తోందని ఆ ప్లాంట్ సీఎండీ ముఖ్యమంత్రికి వివరించారు. 202425 రెండో త్రైమాసికంలో రోజుకు కేవలం 9,215 టన్నుల హాట్ మెటల్‌ను మాత్రమే ఉత్పత్తి చేయగలిగామని తెలిపారు. ప్రస్తుతం మూడు బ్లాస్ట్ ఫర్నెస్‌లు పూర్తిగా పని చేస్తుండటంతో ఉత్పత్తి భారీగా పెరిగిందని అధికారులు సీఎంకు తెలియచేశారు. స్టీల్ ప్లాంట్ కెపాసిటీ యుటిలైజేషన్‌లో రికార్డు స్థాయిలో 94 శాతానికి చేరుకుందని తెలిపారు. గత ఏడాది 45శాతం మాత్రమే ఉత్పత్తి సామర్థ్యంతో పనిచేయగలిగామని అన్నారు. పన్నులు, విద్యుత్ బకాయిలు, నీటి సరఫరా లాంటి వేర్వేరు అంశాల్లో రాష్ట్ర ప్రభుత్వం అందించిన సహకారంతో ఆర్థికంగా నష్టాల నుంచి విశాఖ స్టీల్ ప్లాంట్ లాభాల దశకు చేరుకుందని వివరించారు.

కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన రూ.11,440 కోట్ల సాయంతో స్టీల్ ప్లాంట్ నిలదొక్కుకుని మంచి ఫలితాలు సాధిస్తుందని చెప్పారు. 2026 జనవరిలో రూ.54 కోట్ల లాభాన్ని ఆర్జించగలిగామని తెలియచేశారు. ప్రస్తుతం ఆర్ఐఎన్ఎల్‌కు క్రెడిట్ రేటింగ్ కూడా పెరిగినట్టు స్పష్టం చేశారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి అన్ని విభాగాల్లోనూ నూతన విధానాలను ప్రవేశపెట్టి స్టీల్ ప్లాంట్ ను మరింత బలోపేతం చేయాలని అధికారులకు సూచించారు. కార్మికుల, ఉద్యోగులు, అధికారులు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతోనే ఈ విజయం సాధ్యం అయ్యింది అన్నారు.

## ఉద్యోగిని సర్వీస్ నుంచి తొలగించడం పెద్ద శిక్ష

విజయవాడ ఫిబ్రవరి 3 ప్రభాతవార్త ప్రతినిధి: ఉద్యోగిని సర్వీసు నుంచి తొలగించడం పెద్ద శిక్ష అని, ముందస్తు నోటీసు ఇవ్వకుండా ఏకపక్షంగా తొలగింపు సహజ న్యాయసూత్రాలకు విరుద్ధమని హైకోర్టు ధర్మాసనం తేల్చి చెప్పింది. అలాంటి ఉత్తర్వులు చట్టం ముందు చెల్లవని స్పష్టంచేసింది. ఓ కళాశాలలో ఇద్దరు రికార్డు అసిస్టెంట్లు, వాచ్‌మెన్‌ను ఉద్యోగాల నుంచి తొలగిస్తూ ఇంటర్ బోర్డు కమిషనర్ 2005 ఫిబ్రవరి 7న జారీ చేసిన ఉత్తర్వులను రద్దు చేస్తూ సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును సమర్థించింది. ఆ ఉత్తర్వులను సవాలు చేస్తూ విద్యాశాఖ అధికారులు దాఖలు చేసిన అప్పీలను కొట్టేసింది. హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ బట్టు దేవానంద్, జస్టిస్ హరిహనాథ శర్మల ధర్మాసనం ఇటీవల ఈ మేరకు తీర్పు ఇచ్చింది.

## గీతం వర్సిటీకి భూ బదలాయింపుపై హైకోర్టులో విచారణ

విజయవాడ, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త ప్రతినిధి: గీతం సంస్థకు రూ.5 వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూములను బదలాయించడంపై హైకోర్టులో విశాఖ పట్నంకు చెందిన న్యాయవాది గ్రేస్ పిల్ దాఖలు చేసారు. రాజకీయ ప్రయోజనాలతో ప్రభుత్వ భూములను ఇష్టానుసారంగా ప్రైవేట్ సంస్థలకు బదలాయించడం చట్టవ్యతిరేకమన్న పిటిషనర్ తరఫు న్యాయవాది వాదించారు. గీతం సంస్థకు ప్రభుత్వ భూమిని కేటాయిస్తుందనడానికి ప్రభుత్వం తరఫు న్యాయవాది ఆధారాలు లేవన్నారు. ప్రభుత్వం చట్టపరంగానే గీతం సంస్థకు భూమి బదలాయిస్తున్నదని గీతం సంస్థ తరఫు న్యాయవాది తన వాదనలను విన్పించారు. పిల్‌ను కొట్టివేయాలని ప్రభుత్వ తరఫు న్యాయవాది అభ్యర్థించగా, పిల్‌ను పూర్తిగా విచారించకుండా కొట్టివేయలేమని హైకోర్టు పేర్కొంది. పూర్తి ఆధారాలతో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి ధర్మాసనం ఆదేశించింది.

## ఎమ్మార్పీ ధరకే మద్యం విక్రయించాలి - డి.సిఎం పవన్ కల్యాణ్

విజయవాడ, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త ప్రతినిధి: మద్యం ధరలు నిర్దేశిత గరిష్ట ధర(ఎమ్మార్పీ) కన్నా ఎక్కువగా అమ్మితే కఠిన చర్యలు తప్పవని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హెచ్చరించారు. ఏపీలో అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నారంటూ వస్తున్న ఫిర్యాదులపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పందించారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్(ట్విట్టర్) వేదికగా ట్వీట్ పెట్టారాయన. కాకినాడ జిల్లాతోపాటు రాష్ట్రం నలుమూలల నుంచి ఈ తరహా ఫిర్యాదులు వస్తున్నాయని ప్రస్తావించారు. అధిక ధరలకు మద్యం విక్రయాలు చేపట్టడం నిబంధనలకు విరుద్ధమని పవన్ చెప్పుకొచ్చారు. అది ప్రభుత్వానికి చెడ్డ పేరు కూడా తెస్తోందని పేర్కొన్నారు. మద్యం విక్రయాల వ్యవహారంలో దుకాణదారులు కచ్చితంగా నిబంధనలు పాటించాలని ఆదేశించారు. సంబంధిత శాఖ అధికారులు మద్యం దుకాణాలపై నిరంతర నిఘా ఏర్పాటు చేయాలని మార్గనిర్దేశం చేశారు. అధిక ధరలకు విక్రయించే మద్యం వారిపై చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ అధికారులకు పవన్ సూచించారు.

## వాణిజ్య విద్యుత్ వినియోగదారులకు అధిక బిల్లుల నుంచి ఊరట

- కిలో వోల్ట్ యాంపియర్ రియాక్టివ్ అవర్ ఫీచర్ బ్లాక్ చేయండి
- వసూలు చేసిన సొమ్మును ఇప్పుడిచ్చే బిల్లుల్లో సర్దుబాటు చేయాలి
- డిస్కంలకు విద్యుత్ నియంత్రణ మండలి ఆదేశాలు




విజయవాడ, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త ప్రతినిధి: వాణిజ్య కనెక్షన్ల ఎల్‌టీ విద్యుత్ వినియోగదారులకు అధికంగా వస్తున్న బిల్లులపై రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి కీలక నిర్ణయం తీసుకుంది. బిల్లుల పెరుగుదలకు కారణమైన కిలోవోల్ట్ యాంపియర్ రియాక్టివ్ అవర్ ఫీచర్‌ను వెంటనే బ్లాక్ చేయాలని డిస్కంలను ఆదేశించింది. ఇప్పటికే వసూలు చేసిన అదనపు బిల్లుల మొత్తాన్ని సంబంధిత వినియోగదారులకు తర్వాత జారీ చేసే బిల్లుల్లో సర్దుబాటు చేయాలని సూచించింది. గతంలో వైకాపా ప్రభుత్వం పరిశ్రమలు, వాణిజ్య విద్యుత్ కనెక్షన్లకు కేవీహెచ్ విధానంలో బిల్లులు ఇవ్వాలని విద్యుత్ నియంత్రణ మండలి నిర్ణయించింది.

ఈ విధానంలో పవర్ ఫ్యాక్టర్ నిర్వహణ కోసం వినియోగదారులు సొంతంగా కెపాసిటర్లు ఏర్పాటు చేసుకోవాల్సి వచ్చింది. వాటి వినియోగంపై వినియోగదారులకు అవగాహన కల్పించకపోవడంతో కిలో వాట్ తో పోలిస్తే కిలో వోల్ట్ యాంపియర్ వినియోగం ఎక్కువగా నమోదయ్యేది. కేవీహెచ్ వినియోగం ఆధారంగా డిస్కంలు బిల్లులు ఇచ్చేవి. దీంతో వినిచయోగదారులకు బిల్లుల మోత మోగాది. అధిక బిల్లుల నుంచి వారికి ఊరట కల్పించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది.

వైకాపా ప్రభుత్వం నిర్ణయం మేరకు పరిశ్రమలు, వాణిజ్య విద్యుత్ వినియోగదారులకు 2019-20 ఆర్థిక సంవత్సరం కేవీహెచ్ విధానంలో బిల్లింగ్ చేయాలని కమిషన్ డిస్కంలకు సూచించింది. ఇందుకోసం స్మార్ట్ మీటర్లలో అధిక లీడింగ్ రియాక్టివ్ ఎనర్జీ ఫీచర్‌ను అన్‌బ్లాక్ చేయాలని ఆదేశించింది. ఈ మేరకు డిస్కంలు అన్‌బ్లాక్ చేశాయి. పవర్ ఫ్యాక్టర్ నిర్వహణకు వినియోగదారులు కెపాసిటర్లు ఏర్పాటు చేసుకోవాల్సి వచ్చింది. అయితే, వాటి నిర్వహణపై అవగాహన లేకపోవడంతో రాత్రివేళల్లో కొందరు స్విచ్ ఆపేవారు కాదు. కెపాసిటర్లు రియాక్టివ్ పవర్‌ను వినియోగించుకోవడంతో బిల్లులు పెరిగిపోయేవి. అధిక బిల్లుల వ్యవహారంపై వినియోగదారులు డిస్కంల నుంచి అందిన వినతులను పరిగణనలోకి తీసుకుని కమిషన్ పరిశీలించగా సాధారణ మీటర్లతో పోలిస్తే స్మార్ట్ మీటర్ల ఏర్పాటు తర్వాత బిల్లులు పెరగడానికి కెపాసిటర్లు రియాక్టివ్ పవర్‌ను వినియోగించుకోవడమే కారణమని గుర్తించింది. దీంతో కేవీఏఆర్‌హెచ్ ఫీచర్‌ను మళ్లీ బ్లాక్ చేయాలని కమిషన్ డిస్కంలకు విద్యుత్ నియంత్రణ మండలిఉత్తర్వులు ఇచ్చింది.

### ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ

ప్రాజెక్ట్ ఆఫీసు, రాయపూడి గ్రామం, తుళ్ళూరు మండలం, అమరావతి - 522237

పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ

(ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస - ఏపీ సిఆర్‌డిఏ)

ఫైల్ నెం.: MAU61-PLG0CCMP/38/2025-PLG

నోటిఫికేషన్: రాజధాని నగరానికి సంబంధించిన జోనింగ్ నిబంధనల్లో ప్రతిపాదిత సవరణలు

గెజిట్ నోటిఫికేషన్ నెం:41 అమరావతి, బుధవారం, జనవరి 21, 2026 జి.1037

**పబ్లిక్ నోటీసు**

(ఏపీ సిఆర్‌డిఏ చట్టం, 2014 - సెక్షన్ 39 మరియు 41)

ఏపీ సిఆర్‌డిఏ చట్టం, 2014లోని సెక్షన్ 39(1) మరియు 41(3) ప్రకారం లభించిన అధికారాలను వినియోగించుకొని, రాజధాని నగరానికి సంబంధించిన జోనింగ్ నిబంధనల్లో సవరణలను ఏపీ సిఆర్‌డిఏ ప్రతిపాదిస్తోంది. ఈ నోటిఫికేషన్‌పై ఎవరికైనా అభ్యంతరాలు లేదా సూచనలు ఉంటే, వాటిని రాతపూర్వకంగా కమిషనర్, ఏపీ సిఆర్‌డిఏ, ప్రాజెక్ట్ కార్యాలయం, రాయపూడి, అమరావతి, ఆంధ్రప్రదేశ్ - 522237 అనే చిరునామాకు, ఈ పబ్లిక్ నోటీసు ప్రచురించిన తేదీ నుండి 30 రోజుల్లోగా పంపవచ్చు. అభ్యంతరాలు లేదా సూచనలు పంపే వారు తమ పేరు, చిరునామా, ఫోన్ లేదా ఫ్యాక్స్ నంబర్, ఈ-మెయిల్ వివరాలు తప్పనిసరిగా పేర్కొనాలి. సంప్రదించేందుకు సరైన వివరాలు లేని అభ్యంతరాలు లేదా సూచనలు పరిగణనలోకి తీసుకోబడవు.

**షెడ్యూల్**

| క్రమ సంఖ్య | వివరణ | అమరావతి జోనింగ్ నిబంధనల(ZR) ప్రకారం ఉన్న సమాచారం | అమరావతి రాజధాని నగర జోనింగ్ నిబంధనలకు ప్రతిపాదిత సవరణ |
|---|---|---|---|
| 1 | రాజధాని నగర జోనింగ్ నిబంధనల ప్రకారం, రాజధాని అమరావతి నగర పరిధిలో హోటళ్లకు ప్రతి 100 చదరపు మీటర్లకు ఒక పార్కింగ్ స్థలం ఉండే విధంగా ఉన్నటువంటి నిబంధనను అమరావతి ప్రభుత్వ సముదాయం(ఏజీసీ) ప్రాంతంతో సమానంగా అమలు చేయడం. | అమరావతి రాజధాని నగర జోనింగ్ నిబంధనలలోని అనుబంధం-2 ప్రకారం, మొత్తం ఫ్లోర్ విస్తీర్ణంలో ప్రతి 50 చదరపు మీటర్లకు ఒక పార్కింగ్ స్థలం ఉండాలి. | అమరావతి రాజధాని నగర జోనింగ్ నిబంధనలలో హోటళ్లకు సంబంధించిన పార్కింగ్ నిబంధనలను అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్(ఏజీసి) ప్రాంతంతో సమానంగా సవరించే ప్రక్రియను చేపట్టేందుకు అథారిటీ అనుమతి ఇచ్చింది. ఈ సవరణను అమలు చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఏపీ సిఆర్‌డిఏ కమిషనర్‌కు అథారిటీ అధికారపూర్వకంగా అనుమతి ఇచ్చింది. అలాగే, భవిష్యత్తులో పెరుగుతున్న పార్కింగ్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని, డబుల్ స్టాక్ పార్కింగ్ విధానాన్ని అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్‌ను అథారిటీ ఆదేశించింది. |
| 2 | రాజధాని నగరంలోని పీ1 - ప్యాసివ్ వినోద జోన్ పరిధిలో అనుమతించే నిర్మిత విస్తీర్ణంలో మార్పులు చేయడం. | ప్లాట్ విస్తీర్ణంలో గరిష్ఠంగా 10 శాతం లేదా 500 చదరపు మీటర్లు(ఈ రెండింటిలో తక్కువ విలువను పరిగణించడం జరుగుతుంది) వరకు మాత్రమే అభివృద్ధి పనులకు అనుమతి ఉంటుంది. | తీర్మానం: పీ1 - ప్యాసివ్ వినోద జోన్‌లో అభివృద్ధికి సంబంధించిన నిబంధనను సవరించి, ప్లాట్ విస్తీర్ణంలో గరిష్ఠంగా 10 శాతం వరకు మాత్రమే అభివృద్ధికి అనుమతి ఉండేలా అథారిటీ ఆమోదం తెలిపింది. పీ1 జోన్‌లో చేపట్టే ఏ అభివృద్ధి పనులకైనా రివ్యూ ప్యానల్ అనుమతి తప్పనిసరిగా ఉండాలని కూడా అథారిటీ నిర్ణయించింది. |
| 3 | 300 చదరపు మీటర్లు లేదా అంతకంటే ఎక్కువ విస్తీర్ణం ఉన్న భవనాలకు అనుమతించే ఎత్తు లెక్కించేటప్పుడు, పార్కింగ్ ఫ్లోర్ ఎత్తును మినహాయించి పరిగణనలోకి తీసుకోవడం. | అమరావతి రాజధాని నగర జోనింగ్ నిబంధనల అనుబంధం-2 ప్రకారం, 300 చదరపు మీటర్లు లేదా అంతకంటే పెద్ద ప్లాట్లలో రెసిడెన్షియల్ వినియోగానికి ఉపయోగించే భవనాల గరిష్ఠ ఎత్తు నిర్ణయించేటప్పుడు పార్కింగ్ ఫ్లోర్ల ఎత్తును కూడా కలుపుకుని లెక్కించబడుతుంది. | తీర్మానం: అథారిటీ అమరావతి రాజధాని నగర జోనింగ్ నిబంధనల్లో ఈ సవరణను ఆమోదించింది. అమరావతి రాజధాని నగర జోనింగ్ నిబంధనల అనుబంధం-2 ప్రకారం, 300 చదరపు మీటర్లు లేదా అంతకంటే పెద్ద ప్లాట్లలో రెసిడెన్షియల్ వినియోగానికి ఉపయోగించే భవనాల ఎత్తును గణించేటప్పుడు పార్కింగ్ ఫ్లోర్ ఎత్తు మినహాయింపుకు అనుమతించబడుతుంది. పార్కింగ్ ఫ్లోర్ ఎత్తు కనీసం 2.5 మీటర్లు ఉండాలి. పార్కింగ్ ఫ్లోర్‌లో మెకానికల్ సిస్టమ్, లిఫ్ట్ ఉంటే, ఆ ఫ్లోర్ ఎత్తు కనీసం 4.5 మీటర్లు ఉండాలి. హై రైజ్ భవనాలలోని పార్కింగ్ ఫ్లోర్లను సైతం భవనం ఎత్తు గణించేటప్పుడు మినహాయిస్తారు. |
| 4 | అమరావతి నగరంలోని పీ2 జోన్‌కు సంబంధించి జోనింగ్ నిబంధనలలో మార్పులు. | అమరావతి రాజధాని నగర జోనింగ్ నిబంధనల అనుబంధం-1 మరియు అనుబంధం-2. | తీర్మానం: పీ2 జోన్‌కు సంబంధించిన జోనింగ్ నిబంధనల్లో ఈ సవరణలు చేయబడ్డాయి. జోనింగ్ నిబంధనల అధ్యాయాలు VIII అనుబంధం-1(ఉపయోగ మ్యాట్రిక్స్) మరియు IX అనుబంధం-2 ప్రకారం, తక్కువ సాంద్రత గల నివాస యూనిట్లు(G+2 అంతస్తులు) మరియు గ్రూప్ డెవలప్‌మెంట్ అనుమతించబడతాయి. FSI విలువ 1:1 ఉంచడంతో పాటు మిగతా విస్తీర్ణాన్ని పచ్చదనం కోసం ఉంచాలి. **నిర్దిష్ట నిబంధనలు:** భవనం యొక్క కవరేజ్ గరిష్ఠంగా 50% గరిష్ఠ FSI 1:1 కనీస ప్లాట్ విస్తీర్ణం 300 చ.గజాలు కనీస సెట్‌బ్యాక్ 2.5 మీటర్లు భవనం గరిష్ఠ ఎత్తు 10 మీటర్లు అదే విధంగా, ఏపీ సిఆర్‌డిఏ అధీనంలో ఉన్న భూమిలో సమీప వాణిజ్య విస్తీర్ణం, స్కీమ్ పరిధిలో ప్రజాహితార్థం కల్పించబడే మౌలిక సౌకర్యాలు అనుమతించబడతాయి. |

సం/- కమీషనర్, ఎ.పి.సి.ఆర్.డి.ఎ.

### బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన

BAJAJ FINANCE

**బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్**

రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్డి, పూణె - 411035

గోల్డ్‌లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్ జ్యువెలరీ "యథాతథంగా" మరియు "ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యువెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;

(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు & షరతులు") వెబ్‌లింక్ http://172.30.1.235:3000/?WOUB2QG9WU పై క్లిక్ చేయాలి;

(c) నియమాలు మరియు షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/-ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్‌టీ/ఆర్‌టీజీఎస్/బజాజ్ గోల్డ్ ఆక్షన్ యాప్) ద్వారా డిపాజిట్ చేయడానికి;

(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు

(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే గుర్తింపు & చిరునామాను తీసుకురావాలి.

(f) వేలం వేసే వేదిక వద్ద తమ చెల్లుబాటయ్యే గుర్తింపు మరియు చిరునామా ప్రూఫ్ తీసుకువెళ్లాలి వేలం వేసే తేదీ నాడు మధ్యాహ్నం 12 గంటలు తరువాత వేలం వేసే ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్స్ అనుమతించబడరు.

(g) ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) చెల్లింపు తరువాత కూడా నిర్దేశించబడిన టైమ్ పరిమితి లోగా పాల్గొనని బిడ్డర్స్‌ను తిరస్కరించడానికి లేదా అనుమతించడానికి బ్రాంచ్ మేనేజర్/వేలందారుకు హక్కు గలదు.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత(లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యువెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీపై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

(11-03-26) అనంతపుర్ - కల్యాణ్‌దుర్గ్ రోడ్; PIV9SGL15615245, 16138458. అనంతపుర్ - సుభాష్ రోడ్; PGA7SGL15616518, 15688787, 15778558, 15774508, 15800376, 15887111. బద్వేల్ - ఫోర్ రోడ్ సర్కిల్; PJU6SGL14354540, 15927362, 16017704, 16037872. బొబ్బిలి - పెద్ద బజార్ మైన్ రోడ్; PKI4SGL15897590, 15992225, 16030917, 16048677. చిలకలూరిపైట్ - ఎన్ఆర్‌టీ సెంటర్; PJU5SGL15688411. చిరాల - సంత బజార్; PEJ9SGL15803648, 15803253, 15829153, 16148243. చిత్తూర్ - డి బి రోడ్; PMM5SGL15598017. కడప - భాగ్యనగర్ కాలోని; PGA9SGL15619343, 15620019, 15774992, 15827986, 16151533. గుంతకల్ - వెజిటబుల్ మార్కెట్; PBV9SGL15645226, 15665180, 16046777. (12-03-26) గుంటూర్ - కొత్తపేట; PEK1SGL15780067, 15779128. హిందూపూర్ - ధన లక్ష్మి రోడ్; PEG4SGL14563064, 14868215, 14870035, 14920999, 15599409, 15637875, 15810207, 15809857, 15807286, 15962190, 16103827, 16137108. జంగారెడ్డిగూడెమ్ - ఏలూరు మైన్ రోడ్; PGH1SGL15847128, 15847861, 15917161. కడప - ఎన్‌టీఆర్ సర్కిల్; PIW8SGL15581967, 15669899, 15656202, 16119049. కాకినాడ - జగన్నాయిక్‌పూర్; PBW1SGL16116504, 16119976. కాసీబుగ్గ - కేటీ రోడ్; PEG5SGL15906755, 16129005. కర్నూల్ - గాంధీ నగర్; PBW2SGL15697240, 15715733, 15732962. మదనపల్లె - ఎన్‌టీఆర్ సర్కిల్; PEG6SGL15657744, 15915068, 15985825, 16103965, 16131126, 16142934. నందిగామ - మైన్ రోడ్; PLN1SGL15797577, 15968957. (13-03-26) నంద్యాల్ - శ్రీనివాస్ నగర్; PEO1SGL15810580, 15933575, 15985699, 15984234, 16038169. నరసారావుపేట్ - అరుండేల్‌పేట్; PEO2SGL14564766, 14874954, 15895090, 16030071. నర్సీపట్నం - మైన్ రోడ్; PIW7SGL15692372, 15806006, 15873197. నెల్లూర్ - బీటీఎల్; P468SGL15571175, 15849137. నెల్లూర్ - కనకమహల్ సెంటర్; P19ISGL15918758, 16054270. నెల్లూర్ - నవాబ్‌పేట్; PXB4SGL15699551, 15761201, 15809113, 15889743, 15929659, 15963521, 15996266, 16011095, 16117607. నెల్లూర్ - వేదయపాలెం; PXB5SGL14449545, 15699878, 16101855, 16102518. ఒంగోలె అద్దంకి - బస్ స్టాండ్ సెంటర్; PEJ8SGL15637583, 15800045, 15928712, 15958616, 16056313, 16138664. పెందుర్తి - మైన్ రోడ్; POJ5SGL15997406, 16012336. (16-03-26) పీలేరు - కడప రోడ్; PEG3SGL14796335, 15689270, 15980139. రైల్వే - కోడూరు నేతాజీ రోడ్; PGC5SGL15666042, 15868039, 16045488. రాజమండ్రి - ఏవీ అప్పారావ్ రోడ్; PKD8SGL16136932. రాయచోటి - బంగ్లో రోడ్; PBW4SGL13826029, 15786644, 15844898, 15876961, 15896206, 16012826, 16037712, 16124006. శ్రీకాకుళం - రామలక్ష్మణ్ జంక్షన్; PBW5SGL15624528, 16027505. శృంగవరపు - కోట; PBW6SGL15984370, 16015234. సూళ్లూర్‌పేట - పాండు రంగ స్ట్రీట్; PBW7SGL15616267, 15669529, 15811080, 15811617, 15930553, 15930191, 15980552, 15988845, 16137038. తాడిపత్రి - యల్లనూర్ రోడ్; PBW8SGL15713742. (17-03-26): తణుకు - వెలుపురు రోడ్; PLH8SGL15781646. తెనాలి - గాంధీ చౌక్; PEK2SGL16140399. తిరుపతి - బైరాగి పట్టెడ; PMB8SGL13582070, 14515344, 14847307, 15642830, 15802992. తిరుపతి - కొర్లగుంట; PNB1SGL15823757. తిరుపతి - తిలక్ రోడ్; PMB9SGL15972545. తుని - సినిమా రోడ్; PBW9SGL15640961, 15874460, 15907146, 16052905, 16073412, 16098859, 16143873. విజయవాడ - అజీత్ సింహ్ నగర్; PLB9SGL15956513, 16077895. విజయవాడ - భవానిపురం; PMB1SGL15624217, 15623202, 15798279, 15811313, 16034917. విజయవాడ - చిట్టి నగర్; PMB3SGL15827472, 15898252, 15911968, 16125519. (18-03-26): విజయవాడ - గురునానక్ కాలోనీ; PGH4SGL16008942. విజయవాడ - ఇబ్రాహింపట్నం; PMB6SGL15642778, 15778521, 15839368, 15840120. విజయవాడ - మొఘల్‌రాజ్‌పురం; PGA8SGL15800678. విజయవాడ - రామవరపాడు; PMB5SGL15896819. వైజాగ్ - వీజీఎల్; PNQ5SGL15601980, 15641561, 15797639, 15798006, 15825988, 15826499, 15853715, 15848053, 16073626, 16074953. వైజాగ్ - ద్వారకానగర్; PI52SGL14690882, 15720363, 15739706, 16056277, 16145975. వైజాగ్ - గోపాలపట్నం; PB91SGL15583817, 15957902, 16053477. వైజాగ్ - హెచ్‌బీ కాలోనీ; PI58SGL16122855. (20-03-26) వైజాగ్ - కంచర పాలెం; PI54SGL15579100, 15848174, 15864120, 15908279, 15967993. వైజాగ్ - మధురవాడ; PI93SGL15812509, 16067359, 16098460, 16096407, 16145564. వైజాగ్ - ఎన్ఏడీ జంక్షన్; PI94SGL16006972. వైజాగ్ - కొత్త గాజువాక; PI53SGL15887919, 15898293, 15907862. వైజాగ్ - పెద్దవాల్తైర్; PI56SGL15598330, 15986875. వైజాగ్ - పెందుర్తి; PI92SGL15668999, 15723433, 15767225, 15809343, 16025644, 16026394. విజియనగరం - ఫోర్ట్ ఏ జీ రోడ్; PBX1SGL16094762. విజియనగరం - ఎంజి రోడ్; PCZ4SGL14360171, 16027494.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

వార్త

జన్మనిచ్చిన తల్లిదండ్రులను పూజనీయులుగా చూడలేనివారు దైవారాధన చేయడం శుద్ధ దండగ.

-సెక్కన్

# మున్సిపల్ గెలుపే రాజకీయ దిశానిర్దేశం!

***తెలంగాణలో పట్టణ రాజకీయాల్లో వ్యక్తిగత పరిచయాలు, సామాజిక సమీకరణాలు,స్థానిక సమస్యలపై అవగాహన కీలకంగా ఉంటాయి. పార్టీ ఇమేజ్ ఎంత బలంగా ఉన్నా, స్థానికఅభ్యర్థిపై అసంతృప్తి ఉంటే ఫలితాలు ప్రతి కూలంగా మారేఅవకాశం ఉంది. గత ఎన్నికల్లో అనేక చోట్ల పార్టీకంటే అభ్యర్థి వ్యక్తిగత ప్రభావమే గెలుపును నిర్ణయించిన సందర్భాలున్నాయి. అందువల్ల ఈసారి కాంగ్రెస్, బీఆర్ ఎస్,బీజేపీ అభ్యర్థుల ఎంపికలో ప్రత్యేకజాగ్రత్తలు తీసుకుం టున్నాయి.మున్సిపల్ ఎన్నికల్లో ఓటింగ్ శాతం కూడా కీలక సూచికగా మారనుంది. అయితే ఇటీవల పట్టణ ప్రజల్లో రాజకీయ చైతన్యం పెరగడం,సోషల్ మీడియా ప్రభావం ఎక్కువ కావడంతో ఓటింగ్ శాతం పెరిగేఅవకాశాలున్నాయి.***

**రామ కిష్టయ్య సంగన భట్ల**

తెలంగాణలో ప్రస్తుత మున్సిపల్ ఎన్నికల నేపథ్యం రాష్ట్ర రాజకీయాలను మరో కీలక మలుపు వద్ద నిలబెడుతోంది. సాధారణంగా స్థానిక సంస్థల ఎన్నికలుగాభావించే మున్సిపల్ ఎన్నికలు ఈసారి అధికార కాంగ్రెస్ పార్టీకి, ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్‌కు, అలాగే బీజేపీకి రాజకీయంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా మారాయి.2023అసెంబ్లీ ఎన్నికల్లో అధికార మార్పు అనంతరం తొలిసారిగా పట్టణ స్థాయిలో ప్రజాభిప్రాయాన్ని కొలిచే అవకాశం రావడంతో ఈ ఎన్నికలు కేవలం మున్సిపాలిటీ పాలనకే పరిమితం కాకుండా, రాష్ట్రస్థాయి రాజకీయ బలాబలాలను నిర్ణయించే పరీక్షగా మారాయి. అందువల్లే తెలంగాణలో మున్సిపల్ ఎన్నికలు ఇప్పుడు మినీ అసెంబ్లీ ఎన్నికలుగా రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.తెలంగాణలో మున్సిపల్ పాలనకు ప్రత్యేక చరిత్ర ఉంది. 2014లో రాష్ట్ర ఆవిర్భావం తర్వాత పట్టణీకరణ వేగంగా పెరిగింది. హైదరాబాద్‌తోపాటు వరంగల్, నిజామాబాద్, కరీంనగర్, ఖమ్మం, మహబూబ్‌నగర్, నల్గొండ, రామగుండం వంటి పట్టణ కేంద్రాలు ఆర్థికంగా, జనాభా పరంగా విస్తరించాయి. 2011 జనగణన ప్రకారం తెలంగాణలో పట్టణ జనాభా సుమారు 38 శాతంగా ఉండగా, తాజా అంచనాల ప్రకారం ఇది 42శాతానికి చేరువవుతోంది. అంటే రాష్ట్ర రాజకీయాల్లో పట్టణ ఓటర్ల పాత్ర రోజురోజుకీ పెరుగుతోంది. ఈ పట్టణ ఓటర్లే మున్సిపల్ ఎన్నికల ద్వారా తమ అసంతృప్తి లేదా మద్దతును నేరుగా వ్యక్తంచేసే స్థితిలో ఉన్నారు. గత దశాబ్దంలో తెలంగాణలో జరిగిన మున్సిపల్ ఎన్నికలను పరిశీలిస్తే, అవి రాష్ట్ర రాజకీయాలకు సూచికలుగా ఎలా మారాయో స్పష్టంగా తెలుస్తుంది. 2019-20లో అప్పటి అధికార పార్టీ బీఆర్ఎస్ (అప్పట్లో టీఆర్ఎస్) మున్సిపల్ ఎన్నికల్లో ఘన విజయం సాధించింది.141మున్సిపాలిటీల్లో 88కి పైగా చోట్లబీఆర్ఎస్ ఆధిపత్యం కొనసాగింది. ఆ ఫలితాలు తరువాత జరిగిన గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లోనూ రాజకీయ వేడిని పెంచాయి. జీహెచ్ఎంసీ ఎన్నికలు బీజేపీ ఎదుగుదలకు వేదికగా మారగా, బీఆర్ఎస్ తన పట్టును నిలుపుకుంది. ఈ పరిణామాలన్నీ మున్సిపల్ ఎన్నికలు రాష్ట్ర రాజకీయ దిశను ఎలా ప్రభావితం చేస్తాయో అప్పుడే నిరూపించాయి.ఇప్పుడు పరిస్థితి పూర్తిగా భిన్నంగా ఉంది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం, పదేళ్ల బీఆర్ఎస్ పాలనకు ముగింపు పలకడం తెలంగాణ రాజకీయాల్లో కీలక మార్పు. ఈ నేపథ్యంలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలు కాంగ్రెస్ ప్రభుత్వానికి తొలి పెద్ద పట్టణ పరీక్షగా మారుతున్నాయి. అధికారంలోకి వచ్చిన రెండేళ్ల తర్వాత ప్రజల ముందుకు వెళ్లే ఈఎన్నికల్లో ప్రభుత్వ పనితీరు, ఇచ్చిన హామీల అమలు, పాలన శైలి నేరుగా ప్రజా తీర్పుకు లోనవుతుంది. అందుకే కాంగ్రెస్‌కు ఈఎన్నికలు ప్రతిష్టాత్మకంగా మారాయి. కాంగ్రెస్ పార్టీ దృష్టిలో మున్సిపల్ ఎన్నికలు రెండు విధాలుగా కీలకం. ఒకవైపు అసెంబ్లీ ఎన్నికల్లో పొందిన ప్రజాభిమానాన్నిపట్టణ స్థాయిలోనూ నిలబెట్టుకోవాల్సిన అవసరం ఉంది. మరోవైపు బీఆర్ఎస్ హయాంలో బలంగాఉన్న పట్టణస్థానిక సంస్థలపై తన పట్టుసాధించాల్సిన రాజకీయ అవసరం ఉంది. ప్రస్తుతం తెలంగాణలో సుమారు 142 మున్సిపాలిటీలు, 12 కార్పొరేషన్లు ఉన్నాయి. వీటిలో అధిక భాగం ఇప్పటికీ బీఆర్ఎస్ ప్రభావంలోనే ఉన్నాయనే అభిప్రాయం రాజకీయ వర్గాల్లో ఉంది. ఈనేపథ్యంలో కాంగ్రెస్‌ప్రభుత్వం పట్టణ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, స్థానిక సమస్యల పరిష్కారంలో తన సామర్థ్యాన్ని చూపించాల్సి ఉంటుంది.ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలు పట్టణ ప్రజల్లో ఎంత మేరకు విశ్వాసం పొందాయన్నది కూడా ఈ ఎన్నికల్లో తేలనుంది. ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత




బస్సు ప్రయాణం, రైతు భరోసా వంటి పథకాలు గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువ ప్రభావం చూపినప్పటికీ, పట్టణ ప్రాంతాల్లో నిరుద్యోగం, జీవన వ్యయం, ఇంధన ధరలు, అద్దె భారం వంటి సమస్యలు ప్రధానంగా ఉన్నాయి. మున్సిపల్ ఎన్నికల్లో ఈ అంశాలపై ప్రజల స్పందన కాంగ్రెస్‌కు కీలకంగా మారనుంది. ఇక ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్‌కు ఈ మున్సిపల్ ఎన్నికలు రాజకీయ పునరుజ్జీవనానికి అవకాశంగా మారాయి. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత పార్టీ ఎదుర్కొంటున్న అంతర్గత అసంతృప్తులు, నాయకుల వలసలు, కార్యకర్తల్లో నైరాశ్యం వంటి పరిస్థితుల్లో పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలు బీఆర్ఎస్‌కు పరీక్షగా నిలుస్తున్నాయి. గతంలో పట్టణ ప్రాంతాల్లో బలమైన పట్టు ఉన్న పార్టీగా పేరున్న బీఆర్ఎస్, ఈ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధిస్తే తన రాజకీయ స్థితిని తిరిగి బలపరుచుకునే అవకాశం ఉంది. ముఖ్యంగా హైదరాబాద్ పరిసర ప్రాంతాలు, ఉత్తర తెలంగాణ పట్టణాల్లో బీఆర్ఎస్‌కు ఇప్పటికీ గణనీయమైన ఓటు బ్యాంకు ఉందన్న అంచనాలు ఉన్నాయి. బీఆర్ఎస్ వ్యూహం ప్రధానంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శల చుట్టూ తిరగనుంది. అధికారంలోకి వచ్చి తక్కువ కాలంలోనే ఇచ్చిన హామీలు అమలు కాలేదని, అభివృద్ధి పనులు నిలిచి పోయాయని, ఆర్థిక పరిస్థితి దెబ్బతిందని ఆరోపణలు చేస్తూ పట్టణ ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తోంది. మున్సిపాలిటీలకు నిధుల కొరత, పారిశుద్ధ్య సమస్యలు, తాగునీటి ఇబ్బందులు వంటి అంశాలను ప్రధానంగా ప్రచారంలోకి తీసుకొచ్చే అవకాశం ఉంది. బీఆర్ఎస్‌కు ఈ ఎన్నికలు తన రాజకీయ ప్రాధాన్యత ఇంకా తగ్గలేదని నిరూపించుకునే వేదికగా మారాయి. మూడవ ప్రధాన పార్టీగా బీజేపీ కూడా తెలంగాణ మున్సిపల్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటోంది. గత జీహెచ్ఎంసీ ఎన్నికల్లో గణనీయమైన విజయాలు సాధించిన బీజేపీ, పట్టణ ఓటర్లలో తన పట్టు పెంచుకోవాలనే లక్ష్యంతో ఉంది. ముఖ్యంగా మధ్యతరగతి, యువత, వ్యాపార వర్గాల్లో తన ప్రభావాన్ని విస్తరించేందుకు మున్సిపల్ ఎన్నికలను ఉపయోగించుకోవాలని భావిస్తోంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్యపోటీని ఆసరాగా చేసుకుని కొన్ని పట్టణాల్లో కీలకపాత్ర పోషించాలన్నది బీజేపీ వ్యూహంగా కనిపిస్తోంది. తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో ప్రధానంగా చర్చకువచ్చే అంశాలు పట్టణ జీవనానికి నేరుగా సంబంధించినవే. తాగునీటి సరఫరా, డ్రైనేజీ వ్యవస్థ, చెత్తనిర్వహణ, రహదారుల పరిస్థితి, ట్రాఫిక్ సమస్యలు, అక్రమ నిర్మాణాలు, పట్టణ ప్రణాళిక లోపాలువంటి సమస్యలు ఓటర్లను ప్రభావితం చేస్తాయి. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కొన్ని పట్టణాల్లో మౌలిక వసతులు మెరుగుపడ్డాయన్న అభిప్రాయం ఉన్నప్పటికీ, అనేకచోట్ల అసమాన అభివృద్ధి జరిగిందన్న విమర్శలు కూడా ఉన్నాయి. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఈ సమస్యలను ఎంత వేగంగా పరిష్కరిస్తుందన్నది ప్రజల తీర్పులో కీలకంగా మారనుంది.గణాంకాల పరంగా చూస్తే తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ప్రాధాన్యత మరింత స్పష్టమవుతుంది. రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో కలిపి సుమారు 3,500కు పైగా వార్డులు ఉన్నాయి. ఒక్కోవార్డులో సగటున 3,000 నుంచి 5,000వరకు ఓటర్లు ఉంటారు. అంటే దాదాపు కోటిమంది పట్టణ ఓటర్లు నేరుగా ఈఎన్నికల్లో పాల్గొంటారు. ఈస్థాయి ఓటర్ల అభిప్రాయం రాష్ట్రరాజకీయాలకు స్పష్టమైన సంకేతాన్ని ఇస్తుంది. అంతేకాదు,ఈఎన్నికల ద్వారా వేలాది మంది ప్రజాప్రతినిధులు ఎంపిక అవుతారు. వీరిలో భవిష్యత్తులో ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులుగా ఎదిగే నాయకులు ఉండే అవకాశం ఉంది.అందువల్ల అన్నిపార్టీలు ఈ ఎన్నికలను నాయకత్వ తయారీవేదికగాకూడా చూస్తున్నాయి.మున్సిపల్ ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపిక పార్టీలకు పెద్ద సవాల్‌గా మారింది. తెలంగాణలో పట్టణ రాజకీయాల్లో వ్యక్తిగత పరిచయాలు, సామాజిక సమీకరణాలు,స్థానిక సమస్యలపై అవగాహన కీలకంగా ఉంటాయి. పార్టీ ఇమేజ్ ఎంత బలంగా ఉన్నా, స్థానికఅభ్యర్థిపై అసంతృప్తి ఉంటే ఫలితాలు ప్రతి కూలంగా మారేఅవకాశం ఉంది. గత ఎన్నికల్లో అనేక చోట్ల పార్టీకంటే అభ్యర్థి వ్యక్తిగత ప్రభావమే గెలుపును నిర్ణయించిన సందర్భాలున్నాయి. అందువల్ల ఈసారి కాంగ్రెస్, బీఆర్ఎస్,బీజేపీ అభ్యర్థుల ఎంపికలో ప్రత్యేకజాగ్రత్తలు తీసుకుం టున్నాయి.మున్సిపల్ ఎన్నికల్లో ఓటింగ్ శాతం కూడా కీలక సూచికగా మారనుంది. అయితే ఇటీవల పట్టణ ప్రజల్లో రాజకీయ చైతన్యం పెరగడం,సోషల్ మీడియా ప్రభావం ఎక్కువ కావడంతో ఓటింగ్ శాతం పెరిగేఅవకాశాలున్నాయి. అధిక ఓటింగ్ ప్రభుత్వంపై అసంతృప్తిని సూచిస్తుందా లేక ప్రజల చైతన్యాన్ని ప్రతిబింబిస్తుందా అన్నది ఫలితాల అనంతరం విశ్లేషణకు అంశంగా మారనుంది. ●

# అడుగంటుతున్న భూగర్భజలాలు!

జలం జీవనాధారం. నీరు ఎక్కడుంటే అక్కడ జీవం ఉంటుంది. అందుకే 'ఎప్పుడు ఎడ తెగక పారు యేరు..'ఉన్నచోటే ఎంపిక చేసుకోమన్నాడు సుమతీ శతకకారుడు. బర్రె పోతేకానీ పాడి సంగతి తెలియదంటారు. బావి ఎండిపోతే నీటి విలువ తెలుస్తుంది. వేసవి వస్తున్నదంటే మంచినీటికి కటకటలాడాల్సిన పరిస్థితులను ఎలా ఎదుర్కోవాలని ప్రజలు ఆందోళన చెందడం సర్వసాధారణమైపోతున్నది. పాలకుల అసమర్థత, కొందరు అధికారుల అవినీతి, అవగాహనరాహిత్యంతో పాటు ప్రకృతి సహాయనిరాకరణ కూడా తోడుకావడంతో అందుబాటులో ఉన్న కలుషిత నీటిని తాగి రోగాలబారిన పడుతున్నారు. స్వాతంత్య్రం వచ్చి ఎనిమిది దశాబ్దాలు కావస్తున్నా ఎంతో సాధించామని చెప్పుకుంటున్నా ఇప్పటికీ దేశంలోని ప్రజలందరికీ కనీస అవసరమైన గుక్కెడు స్వచ్ఛమైన నీరు అందించలేని దురదృష్టపు పరిస్థితుల్లో ఉన్నాం. అలాని నీటి సమస్య పరిష్కారం కోసం ఎలాంటి ప్రయత్నాలు జరగడం లేదని చెప్పడం లేదు. దేశవ్యాప్తంగా ఇప్పటివరకు లక్షలాది కోట్ల రూపాయలు ఖర్చుపెట్టారు, పెడుతున్నారు. కానీ వ్యయం చేస్తున్న నిధుల్లో ఏ మేరకు క్షేత్రస్థాయి వరకు వెళ్లి ప్రజలకు ఉపయోగపడుతున్నాయనేదే ప్రశ్న. కరవుల్లోనే కాదు వర్షాలు సమృద్ధిగా కురిసిన సంవత్సరాల్లో అనేక ప్రాంతాల్లో మంచినీటి సమస్యతీవ్రంగా ఉంటుంది. గత రెండు, మూడేళ్లుగా వర్షాలు కొన్ని ప్రాంతాల్లో అవసరానికి మించి పడుతున్నాయి. దేశవ్యాప్తంగా చూసినా వర్షాలు ఈ యేడాది సమృద్ధిగానే కురిసినట్టు అధికార లెక్కలు చెప్తున్నాయి. అయితే కొన్ని ప్రాంతాల్లో కుంభవృష్టి కురువగా, మరికొన్ని ప్రాంతాల్లో వర్షాకాలంలో కూడా నీటికి కటకటలాడాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. దేశవ్యాప్తంగా దాదాపు రెండువందల జిల్లాల్లో తక్కువ వర్షపాతం కురిసినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఈసారి వేసవిలో నీటికొరత తీవ్రంగా ఉండే అవకాశాలున్నట్లు భూగర్భశాస్త్రజ్ఞులు అంచనా వేస్తున్నారు. బోరుబావుల వినియోగం దేశవ్యాప్తంగా విపరీతంగా పెరిగిపోతున్నది. విద్యుత్ డిమాండ్‌తోపాటు నీటి వృధా కూడా పెరుగుతున్నదనే చెప్పొచ్చు. ముఖ్యంగా వ్యవసాయ రంగంలో ఉచిత విద్యుత్ నీటివృధాను భారీగా పెంచుతున్నది. మరొకపక్క తగ్గిపోతున్న భూగర్భజలాల భర్తీకి అవసరం మేరకు ప్రయత్నాలు జరగకపోవడంతో దేశంలోని అనేక రాష్ట్రాల్లో నీటి మట్టాలు పడిపోతున్నాయి. ప్రపంచంలో మరెక్కడాలేని విధంగా భారత్‌లో యేటా 250 ఘనపు కిలోమీటర్ల మేర భూగర్భజలాలు వినియోగిస్తున్నారు. దీనిపై ఏదో నామమాత్రపు నిబంధనలు ఉన్నా పట్టించుకోవడం లేదు. వాస్తవంగా దేశంలో ఆరు వేల ఐదువందల డెబ్భైరెండు భూగర్భజలాల బ్లాకులు ఉండగా వాటిలో మూడోవంతు బ్లాకులను అవసరానికి మించి వాడుతున్నారు.పరిస్థితి ఇలాగేకొనసాగితే భూగర్భ జలాలు పూర్తిగా అంతమయ్యే పరిస్థితులు ఏర్పడవచ్చునని శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల ప్రభుత్వ విధానాల వల్ల సన్నకారు, చిన్నకారు,మధ్యకారు రైతులు కొంతమేర లాభపడిన మాట వాస్తవమే అయినా నానాటికీ బోరుబావుల మీద ఆధారపడాల్సిన పరిస్థితి పెరిగిపోతే అనేక అనర్థాలకు దారితీస్తున్నది. భూగర్భ జలాల వినియోగం మూడింతలు పెరగడం, నీతి నియమాలు నీరుగారిపోతున్నాయనేందుకు సజీవ సాక్ష్యాలుగా పేర్కొనవచ్చు. పంజాబ్‌లో యాభైశాతం, రాజస్థాన్‌లో అరవైశాతం,కర్ణాటక,తమిళనాడులో నలభైశాతం భూగర్భ జలాలు అధికంగా వాడుతున్నట్లు అనధికార లెక్కలు చెబుతున్నాయి. దేశరాజధాని ఢిల్లీతోసహా పంజాబ్, రాజస్థాన్, హర్యానా, ఉత్తరప్రదేశ్‌లో ఇష్టానుసారంగాలక్షలాది కోట్ల లీటర్ల భూగర్భజలాలు తోడేస్తున్నారు. దేశంలో మూడోవంతు జిల్లాల్లో అనేక ప్రాంతాల్లో భూగర్భజలాలు తాగు యోగ్యమైనవి కావని గతంలోనే కేంద్రం అంగీకరించింది. పార్లమెంటులో ఒక ప్రశ్నకు సమాధానంగా దేశంలో 250 జిల్లాల్లో ఇనుము, 228 జిల్లాల్లో ఫ్లోరైడ్, 129 జిల్లాల్లో క్షారత్వం, 39 జిల్లాల భూగర్భజలాల్లో పాషాణం స్థాయి అధికంగా ఉన్నట్లు కేంద్రం గతంలో వివరించింది. ఇక పాతాళంలోకి దిగజారిపోతున్న జలాలను పైకి తోడడానికి అటు విద్యుత్ కానీ, ఇటు డీజిల్ కానీ వాడకం పెరిగిపోతున్నది. ఇంకొకపక్క రాబోయే వేసవిలో మంచినీటి కొరతను ఆసరాగా చేసుకొనికొందరు దళారులు వ్యాపారం విస్తరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. వేసవి వచ్చిందంటే తెలుగు రాష్ట్రాల్లో కూడా అనేక ప్రాంతాల్లో నగరాలు, పట్టణాల్లో మంచినీటి వ్యాపారం అదుపు లేకుండాపోతున్నది.ఇప్పుడు ఈవ్యాపారం నగరాలకేకాక,మండల కేంద్రాలకు,గ్రామాలకు శివారు పల్లెలకు కూడా విస్తరించింది. ఎలాంటి అనుమతులు లేకుండానే ఇష్టానుసారంగా మంచినీటి పేరుతో కోట్లాది రూపాయల వ్యాపారం జరుగుతున్నాఅడిగేవారు, అడ్డగించేవారు లేకుండాపోతున్నారు. కలుషితనీరు అనేక వ్యాధులకు కారణాలవుతున్నాయి. పాలకులు మంచినీటి విషయంలో ప్రత్యేక చర్యలుతీసుకోవాల్సిన అవసరం ఉంది. భూగర్భజలాల మట్టాలు తగ్గిపోవడం మానవాళికి ఏ మాత్రం క్షేమంకాదు.ఇంకొకపక్క లక్షలాది ఎకరాలకు సరిపోయే వేలాది టిఎంసిల నీరు వివిధ నదుల ద్వారా పొంగిపొర్లి యేటా సముద్రంపాలవుతున్నది. ప్రజల్లో అవగాహనలోపం కారణంగా భూగర్భజలాల సమస్య రాను రాను తీవ్ర రూపం దాల్చుతున్నది. మంచినీటి సమస్యను పరిష్కరించేందుకు ఇప్పటి నుంచేపటిష్టమైన ప్రణాళికతో యుద్ధప్రాతిపదికపై చర్యలుచేపట్టాల్సిన అవసరం ఉంది.

> సంతృప్తే మనిషికి సహజమైన సంపద. భోగాలు, విలాసాలు కృత్రిమమైన దారిద్ర్యం వంటివి.
>
> సోక్రటీస్



> గతంలోని వైఫల్యాలు భవిష్యత్తులో విజయాలకు మార్గం సుగమం చేస్తాయి.
>
> సిసి కోల్టన్



# ప్రజావాక్కు



### పాజిటివ్ దృక్పథం అవసరం

విద్యార్థి పరీక్షలో పాస్ అయినా వ్యాపారికి వ్యాపారంలో లాభం వచ్చినా నిరుద్యోగికి మంచి ఉద్యోగం ఒరొకినా ఎన్నికల్లో ఏదైనా రాజకీయపార్టీ గెలిచినా ఎంతో ఆనందిస్తారు. వారి ఆనందానికి పట్టపగ్గాలు ఉండవు. స్నేహితులని, చుట్టాలని ఇరుగుపొరుగు వారిని కలిసి వీరితో తమ ఆనందాన్ని పంచుకుంటారు. అందిరికి మిఠాయి తినిపిస్తారు. వ్యతిరేకంగా జరిగితే తీవ్ర నిరాశకు గురవుతారు. సర్వం కోల్పోయినట్లు బాధపడుతుంటారు. అలాగే ఆటలో క్రీడాకారులు విజేతగా నిలిచినా ఇలానే ఉంటుంది. సంతోషంతో గంతులు వేస్తూ మైదానంలో తిరుగుతారు. సంతోషంలో వారికి మాట కూడా తడబడుతుంది. ఓడినప్పుడునీరసపడుతుంటారు.అయితే ఇలాఎవరూ ప్రవర్తించకూడదు. మనిషి జీవితం అంటేనే సుఖదుఃఖాలు.

- మిథునం, హైదరాబాద్

### సాదాబైనామా వర్తింప చెయ్యాలి

**రెండువేల** పదిహేను సంవత్సరంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని42గ్రామాలను కార్పొరేషన్‌లో విలీనం చేయడం జరిగింది. 2020 అక్టోబర్, నవంబర్ నెలలో భూమి పాస్ బుక్ కానీ రైతులు, సాదబైనామా ద్వారా కొనుగోలు చేసినవారికీ, పాస్‌బుక్‌ల కోసం అప్లై చేసుకోమని అప్పటి తెరాస ప్రభుత్వం చెపితే, మీ సేవ లో కొన్ని వేల మంది రైతులు, కొన్ని వేల ఎకరాల భూమి పాస్ బుక్‌ల కోసం అప్లై చేసుకున్నారు. ఇప్పుడు కోర్టు స్టేఎత్తి వేసిన పిదప 42 గ్రామాల రైతులకు వర్తించదు, అని రెవిన్యూ అధికారులు చెప్పుతున్నారు. విలీనమైన గ్రామాలలోని, రైతుల వ్యవసాయ భూములకు కూడా వర్తింపా చేయాలి.

- బీరం రాములు, వరంగల్

### ఆచరణ ఏదీ?

**అత్యున్నత** పదవిలోఉన్నవారుఅట్టడుగుస్థాయిలోని వారు వారని వీరని కాదు ఏ ఒక్కరు సంయమనం పాటించడం లేదు. తరచు ఆగ్రహావేశాలను ప్రదర్శిస్తూ ఒకరిపై ఒకరు విరుచుకుపడుతున్నారు. ఇష్టమొచ్చినట్లు తిట్టుకుంటున్నారు.ఈవిషయంలో ఏఒక్కరు తగ్గడం లేదు.ఈతిట్లు జుగుప్సా కరంగా కర్ణకఠోరంగఉంటున్నాయి.మహిళలను వయసులో పెద్దవారినీ వీరు వదలటం లేదు. మహాత్మాగాంధీ, గౌతమ బుద్ధుడు, ఆదర్శంగా తీసుకోవాలి.

- ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### ఇక గాంధీ ముక్త్ భారతేనా?

**జవహర్‌లాల్‌నెహ్రు** గాంధీకి అత్యంత సన్నిహితుడు, స్నేహితుడు. దేశ స్వాతంత్య్రం కోసం నెహ్రూతో కలిసి బ్రిటిష్ ప్రభుత్వంతో పోరాటం చేశారు.ఆ తరువాత గాంధీ మద్దతుతో నెహ్రూ ప్రధానమంత్రి అయ్యారు. నెహ్రుకి కుడి భుజంలా ఉండి సలహాలు, సూచనలు ఇచ్చేవారు.నెహ్రూకి కూడా గాంధీ అంటే వల్లమాలిన అభిమానం, గౌరవం. ఈ కారణంతోనే నెహ్రూ తన కుమార్తె పేరుకి చివరన గాంధీని చేర్చారు. ఆ తరువాత ఈ ఆనవాయితీ కొనసాగుతూవచ్చింది. అయితే నెహ్రూ అంటే ప్రస్తుత పాలకలకు అసలు గిట్టదు. అతి చాలక నెహ్రూ కుటుంబంతో ఇప్పుడు ఎంతో మంది గాంధీలు ఉన్నారు. వారందరు ప్రస్తుత పాలకులకు ప్రత్యర్థులు.

- శాస్త్రి, హైదరాబాద్

### డిజిటల్ విప్లవం

**డిజిటల్** విప్లవం మన జీవనశైలిని సులభతరం చేసినప్పటికీ, మానవ సంబంధాల మధ్య పెను మార్పులను తీసుకువచ్చింది. ప్రపంచం మన గుప్పిట్లోకి చేరిందన్న సంతోషంలో, పక్కనే ఉన్న మనుషులకి మనం దూరమవుతున్నాం. ఒకే గదిలో ఉన్నా, భోజన టేబుల్ వద్ద కూర్చున్నా సంభాషణల కంటే మొబైల్ నోటిఫికేషన్లకే ప్రాధాన్యత ఇస్తున్నాం. స్నేహితులతో ముఖాముఖి కలిసే సందర్భాలను వీడియో కాల్స్, ఎమోజీలు భర్తీ చేస్తున్నాయి,దీనివల్ల భావోద్వేగాల్లో లోతు తగ్గి సామాజిక వియోగం ఏర్పడుతోంది.వందల కొద్దీ సోషల్ మీడియా స్నేహితులు ఉన్నా, మనసువిప్పి మాట్లాడుకునే వారు కరువవుతున్నారు. వర్చువల్ ప్రపంచంలోని కృత్రిమ జీవనశైలితో పోల్చుకుంటూ యువత ఆందోళన, ఒంటరితనం వంటి మానసిక సమస్యల బారిన పడుతున్నారు. నిజానికి సమస్య సాంకేతికతలో లేదు, మన వినియోగ విధానంలోనే ఉంది.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### బదలీ అయినవారికి పోస్టింగ్ ఇవ్వాలి

ఆంధ్రప్రదేశ్ మోడల్ స్కూల్స్‌లో పనిచేస్తున్నప్రిన్సిపల్స్, పీజీటీలు, టీజీటీల బదలీలను నిర్వహించిన వారికి వెంటనే పోస్టింట్ ఇవ్వాలి.పోస్టింగ్ ఇవ్వకుండా ఎక్కడివారిన అక్కడే ఉంచినట్లయితే బదలీలు వృధా అవుతాయి. కొంత మందికి పోస్టింగ్ ఇచ్చి మరికొంత మందికి ఇవ్వకపోవడం బాధాకరం. బదిలీ ప్రక్రియ పూర్తయ్యేలా చూడాలి. మోడల్ స్కూల్స్ సిబ్బందికి అవకాశాన్ని కల్పించాలి.ఇప్పటికైనా తగిన చర్యలు తీసుకోవాలి.

- టి. సురేష్, ఆంధ్రప్రదేశ్

మన వి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# ప్రాణాల కంటే హక్కులే ముఖ్యమా?

**తిప్పర్తి శ్రీనివాస్**

దేశవ్యాప్తంగా వీధి కుక్కల బెడద రోజురోజుకూ తీవ్రమవుతోంది. ఒకప్పుడు అరుదుగా వినిపించిన కుక్కల కాట్ల ఘటనలు, నేడు నిత్య వార్తలుగా మారాయి. చిన్నారులు, వృద్ధులు, పాదచారులు, కార్మికులు ఎవరూ మినహాయింపు కాదు. గాయాలపాలవుతున్న వారి సంఖ్య పెరుగుతుండగా, కొన్నిసందర్భాల్లో ప్రాణాలు కోల్పోయిన ఘటనలు ప్రజలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఇది కేవలం జంతు సమస్య మాత్రమే కాదు, ఇది ప్రజారోగ్యం, భద్రత, పాలనకు సంబంధించిన అత్యంత కీలక అంశం.కుక్కలుకరవడం కొత్త విషయం కాదు. అయితే ఇటీవలకాలంలో ఈ ఘటనలు అసాధారణంగా పెరిగాయి. పట్టణాలు, గ్రామాలు అనే తేడా లేకుండా వీధుల్లోకుక్కల గుంపులు స్వైరవిహారం చేస్తున్నాయి. రాత్రివేళల్లో బయటకు రావడానికే ప్రజలు భయపడే పరిస్థితి నెలకొంది. స్కూల్‌కు వెళ్లే పిల్లలు, పనికి వెళ్లే మహిళలు,వృద్ధులు తమ ప్రాణభద్రతపై ఆందోళన చెందుతున్నారు. ఇదే సమయంలో రేబీస్ వంటి ప్రాణాంతక వ్యాధుల ముప్పు కూడా పెరుగుతోంది. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వాలు, మున్సిపల్ సంస్థలు తమ బాధ్యతను పూర్తిగా నిర్వర్తిస్తున్నాయా అనే ప్రశ్న తలెత్తుతోంది. జంతు జనాభా నియంత్రణ, టీకాలు, ఆశ్రయ కేంద్రాలు ఏర్పాటు చేయడం వంటి చర్యలు కాగితాలకే పరిమితమవుతున్నాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రణాళికలున్నా,అమలు లోపించడంతో సమస్య మరింత జఠిలమవుతోంది. ఇలాంటి నేపథ్యంలో వీధి కుక్కల నిర్వహణపై సుప్రీంకోర్టు కొన్ని కీలక సూచనలు చేయడం గమనార్హం. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని, స్థానికసంస్థలు బాధ్యత తీసుకోవాలని, నియంత్రణ చర్యలను బలోపేతం చేయాలని కోర్టు స్పష్టం చేసింది. అయితే ఈ సూచనలను జంతు ప్రేమిక సంఘాలు తీవ్రంగా ఖండించడం మరో వివాదానికి దారి తీసింది.



జంతు ప్రేమికుల వాదన కూడా పూర్తిగా విస్మరించదగినది కాదు. కుక్కలు కూడా జీవులు, వాటికి జీవించే హక్కు ఉందని వారు అంటున్నారు.అక్రమంగా లేదా అమానుషంగా కుక్కలను చంపడం మానవత్వానికి విరుద్ధమని హెచ్చరిస్తున్నారు. కుక్కలను చంపితే కేసులుపెడతామన్నహెచ్చరికలూ వినిపిస్తున్నాయి. కానీ ఇక్కడ ఒక కీలకప్రశ్న తలెత్తుతోంది. జంతు హక్కుల పేరుతో మానవ ప్రాణాల విలువను తక్కువ చేయవచ్చా? మానవ జీవితం అత్యున్నతమైనది అనే సత్యాన్ని ఎవ్వరూ విస్మరించలేరు. ఒకచిన్నారి ప్రాణం పోయిన తర్వాత, కుక్కలకూ హక్కులున్నాయి అనే వాదన బాధిత కుటుంబాలకు ఓదార్పునిస్తుందా? జంతు ప్రేమ మానవ భద్రతను మింగేయకూడదు. ఇక్కడ అవసరమైంది వైఖరులు కాదు, సమతుల్య దృక్పథం.వీధి కుక్కల సమస్యకు పరిష్కారం కేవలం చంపడంలో లేదు, అలాగే పూర్తిగా వదిలేయడంలో కూడా లేదు. శాస్త్రీయంగా, మానవీయంగా సమస్యను ఎదుర్కోవాలి. జనాభా నియంత్రణ కోసం సమర్థవంతమైన స్టెరిలైజేషన్ కార్యక్రమాలు, నిరంతర టీకాలు, ప్రత్యేక ఆశ్రయ కేంద్రాల ఏర్పాటు, చెత్త నిర్వహణలో క్రమశిక్షణ ఇవన్నీ సమగ్రంగా అమలుచేయాల్సి నఅవసరంఉంది. కుక్కలకు ఆహారం పెట్టేవారు కూడా బాధ్యతతో వ్యవహరించాలి.జనసాంద్రత ఉన్నప్రాంతాల్లో గుంపులుగా ఆహారం పెట్టడం ప్రమాదాలకు దారితీస్తుందన్న అవగాహన కల్పించాలి.ప్రభుత్వం, న్యాయవ్యవస్థ, జంతు ప్రేమికులు, ప్రజలు అందరూకలిసి ఆలోచించినప్పుడేపరిష్కారంసాధ్యం. ఒకరి మీద ఒకరు నిందలువేయడంవల్ల సమస్య పరిష్కారంకాదు. ప్రజల ప్రాణభద్రతతో రాజీపడకుండా,జంతువుల పట్లమానవత్వాన్ని కాపాడటం సాధ్యమే. చివరగా ఒక మాట వీధి కుక్కల సమస్యమన నాగరికతకు పరీక్ష. ఈపరీక్షలో మనం మానవత్వాన్ని కోల్పోకుండా, మానవ జీవితాన్ని కాపాడగలిగితేనే నిజమైన పరిష్కారం సాధించినట్టవుతుంది. ●

# బహుళజాతి సంస్థల ఆర్థిక ఆధిపత్యం!

**బొల్లిముంతసాంబశివరావు**

నేడు ప్రపంచంలో బహుళజాతి సంస్థల ఆర్థిక ఆధిపత్యం కొనసాగుతున్నది. ఈఆధిపత్యంలో అమెరికా సంస్థలు అగ్రస్థానంలో ఉన్నాయి. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాతకాలంలో సామ్రాజ్యవాద శక్తికింద ఉన్న అనేక ప్రాంతాలు స్వయం పాలన పొందాయి. అమెరికా దాని దిగ్గజ సంస్థల ద్వారా అతిపెద్ద పారిశ్రామిక శక్తిగా అవతరించింది. ఈకార్పొరేట్లు తమ అనుబంధ సంస్థల ద్వారా వెనుకబడిన దేశాలకు మూలధనం ఎగుమతి చేయడం ప్రారంభించాయి. అమెరికా ఇప్పుడు దాని విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి (ఎఫ్డిఐ) ద్వారా మూలధనాన్ని ఎగుమతిచేసే అత్యంత ఆధిపత్య దేశంగా మారింది. బహుళజాతి సంస్థలకు లాభాలు పెంచుకునే ఉద్దేశమే ప్రధానమైంది. లాభాలను తమదేశాలకు తరలించుకుపోవడం, రాయిల్టీ చెల్లింపులు, కమీషన్లు సాంకేతిక కన్సల్టెన్సీ రుసుముల ద్వారా బహుళజాతి సంస్థల దోపిడీ కొనసాగుతున్నది.ఇప్పుడు బహుళజాతి సంస్థలఆర్థికదోపిడీని నయావలసవాదంలేదానయాసామ్రాజ్యవాదంగావెనుకబడినదేశాలకువిస్తరింపచేశారు. తమశాఖల అనుబంధ సంస్థల ద్వారా వివిధ దేశాల పారిశ్రామిక మార్కెటింగ్ ప్రాంతాల్లో తమ కార్యక్రమాలను విస్తరించుకుంటాయి. అనేకరంగాల్లో పెద్దఎత్తున ఉత్పత్తులు చేస్తూ అనేక దేశాలపై వ్యాపార వ్యూహాన్ని విస్తరిస్తాయి. 1990 ప్రారంభంలో 37 వేల బహుళజాతి కంపెనీలు అంతర్జాతీయ ఆర్థికవ్యవస్థను ఆక్రమించాయి. ఈకంపెనీలు భారీమొత్తంలో ఆర్థికవనరులు కలిగి ఉన్నాయి. 200వందల అగ్రశ్రేణి బహుళజాతి కంపెనీలు (ఎంఎన్సి)సంపాదించిన ఆదాయం 1982లో 3,046 బిలియన్ల డాలర్ల నుండి 1992నాటికి 5,862 బిలియన్ డాలర్లకు పెరిగింది. ఈకాలంలో ప్రపంచ జీడీపీలో బహుళజాతి సంస్థల వాటా 24.2 శాతం నుండి 26.8శాతానికిచేరింది. 1992లో బహుళజాతి సంస్థల మొత్తం లాభాలు 73.8 బిలియన్డాలర్లు. ఇందులో అతిపెద్ద 10బహుళజాతి సంస్థల వాటా 38.8 బిలియన్డాలర్లు. (అంటే 47శాతం) నేడు ప్రపంచంలో బహుళజాతి సంస్థల సంఖ్య 60 వేలుదాటింది.స్వాతంత్య్రం వచ్చినదగ్గర నుంచిప్రపంచంలోని వివిధదేశాల నుంచి ముఖ్యంగా అమెరికానుంచి విదేశీ సహకారాల రూపంలో బహుళజాతి సంస్థలు భారతదేశంలోకి ప్రవేశించాయి. దేశ పాలకులు వాటిని ఆహ్వానించారు. భారత ఆర్థిక వ్యవస్థలోకి బహుళజాతి సంస్థలు ప్రవేశించడం, దేశ ఆర్థికవ్యవస్థపై దాని దుష్ప్రభావం వెడల భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. పాలకుల విధానాల వల్ల నేడు భారత ఆర్థికవ్యవస్థపై బహుళజాతి సంస్థల ప్రాబల్యం ఎక్కువగా ఉంది. 1970లో కూడా అత్యున్నత స్థానంలో ఉన్నకంపెనీల ఆస్తులలో దాదాపు 37.7శాతం బహుళజాతిసంస్థల నియంత్రణలో ఉంది. పారిశ్రామిక లైసెన్సింగ్ విధాన విచారణ కమిటీ అంచనాల ప్రకారం 1966లో భారత దేశంలో 10కోట్ల రూపాయలు అంతకంటే ఎక్కువ విలువైన ఆస్తులతో దాదాపు 112 బహుళజాతి సంస్థలు పనిచేశాయి. ఈకంపెనీల్లో 48 కంపెనీలు విదేశీ శాఖల లేదా విదేశీ కంపెనీల భారతీయ అనుబంధ సంస్థలు 14 ఇతర కంపెనీలు భారీ రుణాలు, 54శాతంగా ఉంది. మిగిలినఇతర కంపెనీలు కూడా విదేశీ ఆధిపత్యంలోనేఉన్నాయి. 1960ల మధ్యకాలంలో పాశ్చాత్య విదేశీ మూలధనం దేశంలోని పెద్దవ్యాపారాలపై ఆధిపత్యం కలిగిఉంది. భారత దేశంలోని బహుళజాతి సంస్థల ముఖ్యమైన లక్షణం ఏమిటంటే,అవిభారత ఆర్థికవ్యవస్థ వనరుల్లోనే ఎక్కువ భాగాన్ని సేకరిస్తున్నాయి. సుదీప్భాదరి 1956 నుంచి1975 సంవత్సరం వరకు 50 అతిపెద్ద విదేశీ అనుబంధ సంస్థల నమూనాలను తీసుకుని బహుళ జాతి ఆర్థిక వనరులపై అధ్యయనం చేశాడు. ఈకంపెనీల మొత్తం ఆర్థిక వనరుల్లో 5.4 శాతం మాత్రమే విదేశీవనరుల ద్వారా అందించబడిందని మిగిలిన 94.6 శాతం భారతదేశవనరుల ద్వారా అందించబడిందని ఆయన అధ్యయనం వెల్లడించింది. బహుళజాతి కార్పొరేట్ సంస్థలు భారత దేశం నుంచి పెద్ద ఎత్తున లాభాలు తరలించుకుపోతున్నాయి. 2020-21లో 2లక్షల, 50 వేలకోట్ల రూపాయలుగా ఉన్న కార్పొరేట్ లాభాలు 2024-25 లో7లక్షల, వెయ్యికోట్ల రూపాయలకు చేరాయి. ఈ విషయాన్ని రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియా నివేదిక వెల్లడించింది. దేశంలో సంవత్సర కాలంలో కార్పొ రేట్ సంస్థల పన్నుల కంటే వాటి యజమానుల వ్యక్తిగత పన్నులు మించిపోయాయి. 2020-21నుంచి 2025 మధ్య కాలంలో బహుళజాతి సంస్థల లాభాలు మూడింతలు పెరిగినట్లు రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియా నివేదిక పేర్కొంది. దేశంలో ఆర్థిక అసమానతల ముఖచిత్రాన్ని కార్పొరేట్ల లాభాలు బహిరంగ పరుస్తున్నాయి. దేశం మొత్తం జనాభాలోని 10శాతం మంది వద్ద 77 శాతం సంపద పోగుబడి ఉంది. ఒక్సాఫామ్ నివేదిక ప్రకారం 2017లో దేశసంపదలో 73 శాతం సంపద1 శాతం సంపన్నులకు చేరింది. కటిక పేద వారైన 67 కోట్ల ప్రజల్లో సగం మంది ఆస్తిలో కేవలం 1శాతం పెరుగుదల మాత్రమే ఉంది. కార్పొరేట్ల సంపద పెరుగుదలతోపాటు ప్రభుత్వం కూడా పెద్దఎత్తున రాయితీలతోపాటు, రుణాలను రద్దు చేస్తున్నది. రిజర్వుబ్యాంక్ ఇండియా ఇచ్చిన డేటా ప్రకారం 2014- 2024 వరకు భారతీయ బ్యాంకులు మొండి బకాయిల పేరుతో 16,61,310 కోట్ల కార్పొరేట్ల రుణాలు రద్దుచేశాయి. ఇవికాక 2024-25 ఆర్థికసంవత్సరంలో 91,260 కోట్ల రూపాయల బకాయిలు రద్దుచేశాయి. స్వతంత్ర్యం వచ్చిన దగ్గర నుంచి దేశ పాలకులు సామ్రాజ్యవాద ప్రయోజనాలు కాపాడుతూ, బహుళ జాతి సంస్థల ప్రవేశానికి గేట్లు బార్ల తెరిచారు. ఫలితంగా బహుళజాతి సంస్థల ఆర్థిక ఆధిపత్యం, వాటి దోపిడీ, సంపద తరలింపు దేశం నుంచి పెద్దఎత్తున కొనసాగుతున్నది. కేంద్రప్రభుత్వం కూడా వాటి ప్రయోజనాలకు అను గుణమైన విధానాలు అమలు జరుపుతున్నది. బహుళజాతి సంస్థల దోపిడీకి, దేశసంపద తరలింపుకి, కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా భారత ప్రజలు ఉద్యమించాలి. ●

# ఆ 'డీల్'తో యుఎస్‌కే ప్రయోజనం

## వాణిజ్య ఒప్పందంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తిన విపక్షాలు



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 3:** భారత్–అమెరికా మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందంపై ప్రతిపక్షాలు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తాయి. దేశ సార్వభౌమాధికారం, ప్రభుత్వ పారదర్శకత, రైతుల ప్రయోజనాలు, ఇంధన భద్రత వంటి అంశాలపై ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. భారత ప్రభుత్వం బదులుగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటనలు చేయడంపై కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ నేతలు తీవ్ర అభ్యంతరం తెలిపారు. ఈ ఒప్పందం వల్ల అమెరికాకే ఎక్కువ ప్రయోజనం చేకూరుతుందని వారు ఆరోపించారు.

ఈ ఒప్పందంపై సంతోషించాల్సింది ఏమీ లేదని కాంగ్రెస్ ఎంపీ సుఖ్‌దేవ్ భగత్ అన్నారు. గతంలో 34 శాతంగా ఉన్న టారిఫ్‌ను ఇప్పుడు 18 శాతానికి తగ్గించామని సంబరపడటం ఆశ్చర్యంగా ఉంది. మన దేశానికి సంబంధించిన వాణిజ్య ఒప్పందాల గురించి ట్రంప్ చెప్పడమేంటి మనం ఇంకా సార్వభౌమ దేశం కాదా ఏ దేశం నుంచి చమురు కొనాలి, ఎవరితో వ్యాపారం చేయాలో అమెరికా నిర్ణయిస్తుందా ప్రధాని బదులు ట్రంప్ నుంచి ఇలాంటి కీలక సమాచారం రావడం దేశానికి మంచి సంకేతం కాదని ఆ వ్యాఖ్యానించారు. అమెరికా తన ప్రయోజనాలు లేకుండా ఏ ఒప్పందమూ చేసుకోదని, దీని వెనుక కచ్చితంగా రహస్య ఎజెండా ఉందని సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ రామ్ గోపాల్ యాదవ్ ఆరోపించారు. అమెరికా చాలా తెలివైన వ్యాపారి. ఆయుధాల కొనుగోలు లేదా కొన్ని మార్గాల నుంచి చమురు కొనవద్దనే ఒత్తిడి వంటివి దీని వెనుక ఉండొచ్చు. వారు బహిరంగంగా ఒప్పుకోరు కానీ, కచ్చితంగా ఏదో దాగి ఉందని ఆయన అన్నారు. మరో కాంగ్రెస్ ఎంపీ జేబీ మాథుర్ మాట్లాడుతూ, వాణిజ్య ఒప్పందం అయినా, మరోటైనా అన్నీ ట్రంపే చేస్తున్నారు. భారత్ అమెరికాకు లొంగిపోయిందా ఈ ఒప్పందం చుట్టూ ఎన్నో అనుమానాలు అలుముకున్నాయి. వ్యవసాయ ఒప్పందాలు, రైతుల హక్కుల సంగతేంటి రష్యా నుంచి కాకుండా వెనిజులా, అమెరికా నుంచి చమురు కొనాలనే ఒత్తిడి నిజమేనా వీటన్నింటిపై స్పష్టత రావాలి. పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్నందున ప్రభుత్వం సభలో దీనిపై చర్చకు సిద్ధపడాలని డిమాండ్ చేశారు. రష్యాతో భారత్‌కు ఉన్న దీర్ఘకాల సంబంధాలను దెబ్బతీసేలా అమెరికా ఒత్తిడి చేస్తోందని కాంగ్రెస్ ఎంపీ ఉజ్వల్ రామన్ సింగ్ ఆరోపించారు. తక్కువ ధరకు వస్తున్న రష్యా చమురును కాదని, ఎక్కువ ధరకు వెనిజులా నుంచి కొనాలని ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నారని ఆయన విమర్శించారు. ప్రధాని మోదీ, అధ్యక్షుడు ట్రంప్ మధ్య ఫోన్ సంభాషణ తర్వాత సోమవారం ఈ ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం ద్వారా భారత వస్తువులపై అమెరికా సుంకాలను 18 శాతానికి తగ్గించగా, అమెరికా ఉత్పత్తులపై భారత్ కొన్ని వాణిజ్య అడ్డంకులను సడలించింది. ఈ ఒప్పందంతో భారత ఎగుమతులకు ప్రోత్సాహం లభిస్తుందని ప్రభుత్వం చెబుతుండగా, దీనిపై పార్లమెంటులో పూర్తి వివరాలతో కూడిన ప్రకటన చేయాలని విపక్షాలు పట్టుబడుతున్నాయి.



### టెక్నాలజీ దిగ్గజం మెటాకు 'సుప్రీం'వార్నింగ్

#### మా చట్టాలు అనుసరించకుంటే దేశం విడిచి వెళ్లిపోవచ్చు: సిజె సూర్యకాంత్

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 3:** టెక్నాలజీ దిగ్గజం, వాట్సాప్ ఓనర్లు మెటా కంపెనీకి మంగళవారం సుప్రీం కోర్టు సీరియస్ వార్నింగ్ ఇచ్చింది. వాట్సాప్ ప్రైవసీ పాలసీ అంశంలో కోర్టు తన హెచ్చరిక జారీచేసింది. ఓ కేసులో మంగళవారం సుప్రీంలో వాదనలు జరిగాయి. మా దేశ ప్రైవసీతో మీరు ఆటలాడుకోలేరని, మాకు చెందిన సింగిల్ డిజిట్ డేటాను కూడా షేర్ చేసుకునేందుకు అనుమతి ఇవ్వబోమని, మా దేశ చట్టాలను ఫాలో అవ్వకుంటే, మీరు ఈ దేశాన్ని విడిచి వెళ్లవచ్చు అని చీఫ్‌జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. వాట్సాప్ 2021 ప్రైవసీ పాలసీపై కోర్టులో విచారణ జరిగింది. ప్రభుత్వం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదించారు. యూజర్ డేటాను కమర్షియల్ అవసరాల కోసం వాడుకుంటున్నారని ఆయన ఆరోపించారు. ఆ సమయంలో చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ తీవ్రంగా స్పందించారు. మా రాజ్యాంగాన్ని అనుసరించలేని పక్షంలో ఇండియాను వదిలివెళ్లాలన్నారు. ప్రైవసీ పాలసీ నిరక్ష్యరాసులకు ఎలా అర్థం అవుతుందని కోర్టు ప్రశ్నించింది. కొన్ని సందర్భాల్లో మీ పాలసీలు అర్థం చేసుకోవడం మాకే ఇబ్బందిగా మారుతుందని, అలాంటప్పుడు గ్రామీణ భారత ప్రజలకు ప్రైవసీ ఎలా అర్థం అవుతుందని అమెరికాకు చెందిన మెటాను సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ మందలించారు. వాణిజ్య ప్రయోజనాల కోసం వినియోగదారుల డేటాను పంచుకోవడం దోపిడీ అని ప్రభుత్వం తరఫున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదించారు. కాగా, మెటా ఇంజినీరింగ్ బృందం ఇతరుల వాట్సాప్ మెసేజ్‌లను చదవగలదని వాట్సాప్ అంతర్జాతీయ వినియోగదారుల బృందం ఇటీవల అమెరికా కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఈ నేపథ్యంలో తాజాగా సుప్రీంకోర్టు హెచ్చరికలు మెటాను మరింత ఇబ్బందుల్లోకి నెట్టేస్తున్నాయి.

### మంత్రి పంకజ్ ముండేకు తప్పిన ప్రమాదం



**ముంబయి, ఫిబ్రవరి 3:** దివంగత మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ విమాన ప్రమాదం మరువక ముందే మరో మంత్రి పంకజ ముండేకు హెలికాప్టర్ ప్రమాదం తప్పింది. ఆమె ప్రయాణిస్తున్న హెలికాప్టర్ టేకాఫ్ అవుతుండగా ఒక్కసారిగా సాంకేతిక లోపం తలెత్తింది. వెంటనే అప్రమత్తమైన పైలట్ టేకాఫ్ నిలిపివేశారు. దీంతో మంత్రితో పాటు అధికారులు పాటు అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. మహారాష్ట్ర మంత్రి పంకజ ముండే ఛత్రపతి శంభాజీనగర్ నుంచి లాతూర్‌కు హెలికాప్టర్‌లో బయల్దేరారు. అయితే హెలికాప్టర్ టేకాఫ్ అవుతుండగా సాంకేతికలోపం తలెత్తింది. వెంటనే పైలట్ టేకాఫ్ అవ్వకుండా నిలిపివేశారు. జిల్లా పరిషత్ ఎన్నికల ప్రచారం కోసం పంకజ ముండే సంభాజీనగర్ నుంచి లాతూర్‌కు హెలికాప్టర్‌లో ప్రయాణించాల్సి ఉందని వర్గాలు తెలిపాయి. అయితే పైలట్ సాంకేతిక సమస్య తలెత్తడంతో టేకాఫ్ నిలిపివేశారు. దీంతో మంత్రి లాతూర్ ప్రయాణాన్ని వాయిదా వేసుకున్నారు. ఇటీవల అజిత్ పవార్ ముంబయి నుంచి బారామతికి విమానంలో బయల్దేరారు. బారామతిలో ల్యాండింగ్ అవుతుండగా విజిబులిటీ కారణంగా తప్పుగా ల్యాండింగ్ అవడంతో విమానం పేలిపోయింది. దాంతో పెద్ద ఎత్తున మంటలు ఎగిసిపడి అజిత్‌పవార్‌తోపాటు మరో నలుగురు ప్రాణాలు కోల్పోయారు.

# హెచ్1బి వీసా ప్రక్రియ మరింత కఠినం



## రిజిస్ట్రేషన్లకు తేదీలు వెల్లడి

**వాషింగ్టన్,ఫిబ్రవరి 3:** అమెరికాలో ఉద్యోగం చేయాలనుకునే విదేశీ నిపుణుల కోసం ఇచ్చే హెచ్1బి వీసాల ప్రక్రియలో అగ్రరాజ్యం భారీ మార్పులు చేపట్టింది. 2027 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వీసా రిజిస్ట్రేషన్ గడువును యూఎస్ సిటిజన్‌షిప్ అండ్ ఇమిగ్రేషన్ సర్వీసెస్ ప్రకటించింది. ఈసారి నిబంధనలు గతంలో కంటే కఠినంగా ఉన్నాయి. మార్చి 4వ తేదీ మధ్యాహ్నం 12 గంటల నుంచి ప్రారంభించి మార్చి 19వ తేదీ ఫలితాలను వెల్లడిస్తారు. ట్రంప్ ప్రభుత్వం 2025 సెప్టెంబర్‌లో తీసుకొచ్చిన కొత్త నిబంధనల ప్రకారం కొన్ని రకాల హైస్కిల్డ్ పొజిషన్లకు ఎంపికైన వారు ఏకంగా రూ. లక్ష డాలర్ల అదనపు ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. ప్రస్తుత మారకం విలువల ప్రకారం భారత కరెన్సీలో కనిష్టంగా 90 లక్షలరూపాయలు చెల్లించుకోవాల్సి ఉంటుంది. ముఖ్యంగా అమెరికా వెలుపల ఉండి వీసా కోసం దరఖాస్తు చేసే వారికి ఈ భారం తప్పదు. ఇది కంపెనీలకు పెను ఆర్థిక భారంగా మారనుంది. అలాగే ప్రాథమిక రిజిస్ట్రేషన్ ఫీజును కూడా 10 డాలర్ల నుంచి 215 డాలర్లకు పెంచారు. ఇప్పటివరకు ఉన్న రాండమ్ లాటరీ విధానానికి బదులు ఈసారి వెయిటేజ్ విధానాన్ని ప్రవేశపెట్టారు. అంటే ఎవరికైతే ఎక్కువ జీతం ఆఫర్ చేస్తారో, వారికి వీసా వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. నైపుణ్యం గల వారికి ప్రాధాన్యం ఇవ్వడమే లక్ష్యంగా ఈ మార్పు చేసినట్లు అధికారులు చెప్తున్నారు. నియామక సంస్థలు ముందుగా యుఎస్‌సిఐఎస్ వెబ్‌సైట్‌లో అకౌంట్ తెరిచి తమ ఉద్యోగుల వివరాలను నమోదు చేయాలి. కేవలం లాటరీలో ఎంపికైన వారు మాత్రమే ఏప్రిల్ 1 నుంచి పూర్తిస్థాయిలో వీసా పిటిషన్లను దాఖలు చేయడానికి అర్హులు. ఈ భారీ ఫీజు పెంపు 1,00,000 డాలర్లు పై అమెరికాలోని పలు ఐటీ కంపెనీలు, వాణిజ్య మండలి కోర్టును ఆశ్రయించాయి. కోర్టు ప్రస్తుతం ప్రభుత్వ నిర్ణయానికి అనుకూలంగా తీర్పు ఇవ్వడంతో ఈ ఏడాది దరఖాస్తు చేసే వారు ఈ ఖర్చుకు సిద్ధపడాల్సిందే. ముఖ్యంగా చిన్న తరహా కంపెనీలు, స్టార్టప్‌లు ఈ నిబంధన వల్ల ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంది.

### కేంద్ర ప్రభుత్వం రైతులనూ మోసం చేసింది: ప్రియాంక గాంధీ



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3:** అమెరికాతో కుదుర్చుకున్న 'ప్రతికూల' వాణిజ్య ఒప్పందాన్ని అంగీకరించడం ద్వారా కేంద్ర ప్రభుత్వం భారత రైతుల ప్రయోజనాలను దెబ్బతీసిందని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, వయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా ఆరోపించారు. ఈ మేరకు మంగళవారం సోషల్ మీడియాలో ట్వీట్ చేశారు. 'అమెరికా రైతుల ఉత్పత్తులు ఇప్పుడు భారత మార్కెట్‌లో అమ్ముడవుతాయని, దీనివల్ల గ్రామీణ అమెరికాకు డబ్బు వస్తుందని యునైటెడ్ స్టేట్స్ పేర్కొంది. ఈ ఒప్పందం ద్వారా ట్రంప్ అమెరికన్ రైతులకు ప్రయోజనాలను కల్పించారు. భారతదేశంలోని లక్షలాది మంది రైతులు ఈ వాణిజ్య ఒప్పందం నిబంధనలు ఏమిటో తెలుసుకోవాలనుకుంటున్నారు. మోడీ ప్రభుత్వం భారత వ్యవసాయ రంగాన్ని అమెరికాకు పూర్తిగా తెరిచి ఉంచాలని ప్లాన్ చేస్తోందా? ప్రభుత్వం భారత రైతులను అమెరికన్ కంపెనీలతో ప్రత్యక్ష పోటీలోకి నెడుతుందా? మన రైతుల ప్రయోజనాలపై రాజీ పడ్డారా? ఈ పరిస్థితిపై ప్రజలకు తక్షణమే స్పష్టత ఇవ్వాలి' అని ప్రియాంక గాంధీ ఆ ట్వీట్‌లో రాసుకొచ్చారు.

# పారిశుద్ధ్య కార్మికురాలు పద్మను సత్కరించిన రజనీకాంత్



**చెన్నై,ఫిబ్రవరి 3:** సూపర్ స్టార్ రజనీకాంత్ మరోసారి తన ఉదార స్వభావాన్ని, మంచి మనసును చాటుకున్నారు. నిజాయతీగా వ్యవహరించిన ఓ పారిశుద్ధ్య కార్మికురాలిని ఇంటికి పిలిచి స్వయంగా సత్కరించారు. ఆమె నిజాయతీని మెచ్చి ఓ బంగారు గొలుసును బహుమతిగా ఇచ్చి అభినందించారు. చెన్నైకి చెందిన పద్మ అనే మహిళ పారిశుద్ధ్య కార్మికురాలిగా పనిచేస్తున్నారు. ఈ నెల ప్రారంభంలో టీ నగర్‌లో వీధుల్లో ఉండగా, ఆమెకు ఓ పర్సు దొరికింది. దాన్ని తెరిచి చూడగా, అందులో 45 సవర్ల (తులాల) బంగారు ఆభరణాలు ఉన్నాయి. ఏమాత్రం ఆశపడని పద్మ, వెంటనే తన పై అధికారులకు సమాచారం అందించి, ఆ బంగారాన్ని పాండీ బజార్ పోలీసులకు అప్పగించారు. పోలీసులు విచారణ జరిపి, ఆ ఆభరణాలను అసలు యజమానులకు అందజేశారు. పద్మ నిజాయితీ గురించి తెలిసి పలువురు ఆమెను ప్రశంసించారు. తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ స్వయంగా ఆమెను అభినందించి, లక్ష రూపాయల చెక్కును బహుమతిగా అందించారు. ఈ విషయం తెలుసుకున్న సూపర్ స్టార్ రజనీకాంత్, మంగళవారం పద్మను తన నివాసానికి ఆహ్వానించారు. ఆమె నిజాయతీని ప్రశంసించి, ఓ బంగారు గొలుసును బహూకరించారు. పేదలకు కేవలం ఐదు రూపాయలకే పరోటాలు అమ్ముతున్న మధురైకి చెందిన తన వీరాభిమాని రజనీ శేఖర్‌ను కూడా రజనీకాంత్ కొన్ని రోజుల క్రితం ఇలాగే బంగారు గొలుసుతో సత్కరించిన విషయం తెలిసిందే.

# ఇండో యుఎస్ ట్రేడ్‌డీల్ సూత్రధారి 'సెర్గియోగోర్'



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 3:** భారత్ అమెరికాలమధ్య సుదీర్ఘకాలం చర్చల రూపంలో నలిగిన వాణిజ్య ఒప్పందం వెనుక భారత్‌లోని అమెరికా రాయబారి సెర్గియో గోర్ కీలకంగా వ్యవహరించారని తెలుస్తోంది. జనవరిలోనే రాయబారిగా బాధ్యతలు చేపట్టిన సెర్గియో గోర్ ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక, వాణిజ్య బంధాన్ని మరోస్థాయికి తీసుకువెళ్లేందుకు కృషి చేస్తానని వెల్లడించారు. రష్యా నుంచి చమురు కొనుగోలు వంటి వివిధ అంశాల కారణంగా ఒకవైపు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భారత్‌పై అదనపు సుంకాలు విధించారు. ఇలాంటి సంక్లిష్ట వాతావరణంలో భారత్ లో రాయబారిగా బాధ్యతలు చేపట్టిన సెర్గియో వాణిజ్య ఒప్పందంలో కీలక పాత్ర పోషించారు. అమెరికా, భారత్ మధ్య బలమైన స్నేహం వల్లే ఈ ఒప్పందానికి అంగీకారం లభించిందని, ఇప్పటి నుంచి రెండు దేశాల మధ్య కొత్త అధ్యాయం ప్రారంభమవుతుందని సెర్గియో అన్నారు. సెర్గియో గోర్ కుటుంబం అమెరికాకు 1990లలో వలస వచ్చింది. ఆయన తల్లిదండ్రులవి రష్యా మూలాలు. అమెరికా వచ్చిన కొంతకాలానికే గోర్‌కు పౌరసత్వం లభించింది. 2008లో పొలిటికల్ సైన్స్, అంతర్జాతీయ వ్యవహారాల్లో పట్టా పొందారు. మొదటి నుంచి ఆయన రిపబ్లికన్ పార్టీతో సంబంధాలు కొనసాగిస్తున్నారు. 2020లో ట్రంప్ హయాంలో విక్టరీ ఫైనాన్స్ కమిటీకి చీఫ్ ఆఫ్ స్టాఫ్‌గా నియమితులయ్యారు. నాటి నుంచి ట్రంప్‌కు అత్యంత సన్నిహితుడిగా మారిపోయారు. భారత్‌కు రాయబారిగా కంటే ముందు, శ్వేతసౌధంలో పర్సనల్ డైరెక్టర్‌గా పని చేశారు. ట్రంప్ రాజకీయ అజెండాకు తగినట్లు నిర్ణయాలు అమలు చేస్తారు. వాణిజ్య ఒప్పందానికి కొన్ని రోజుల ముందు గోర్ మాట్లాడుతూ, ట్రంప్, మోడీల మధ్య నిజమైన స్నేహబంధం ఉందని, అమెరికాకు భారత్ తర్వాతే ఎవరైనా అని పేర్కొన్నారు.

# సంక్షిప్తంగా..

### అజిత్‌పవార్ అంత్యక్రియల్లో రెచ్చిపోయిన దొంగలు: ఏడుగురి అరెస్టు



**పూణె, ఫిబ్రవరి 3:** జనవరి 28న విమాన ప్రమాదంలో మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ సహా ఐదుగురు మరణించిన విషయం తెలిసిందే. అయితే గతనెల 29 న బారామతిలో విద్యా ప్రతిష్ఠాన్ మైదానంలో ఆయన అంత్యక్రియలు జరగ్గా కొందరు దొంగలు రెచ్చిపోయారు. ఈ కార్యక్రమంలో కొం తమంది దొంగలు తమ చేతివాటం చూపించారు. అంత్యక్రియలకు హాజరైన వారిలో దాదాపు 15మంది వ్యక్తులకు చెందిన రూ.30లక్షల విలువ చేసే బంగారు వస్తువులను కొట్టేశారు. బాధితుల ఫిర్యాదు మే రకు పోలీసులు కేసు నమోదు చేశారు. తాజాగా ఈ కేసులో ఏడుగురిని అరెస్ట్ చేశారు. నిందితులను రాజ్‌కుమార్ బాబురావు అథవాలే, మహ్మద్ అనీస్, ఎజాజ్ భగు మిరావాలే, మహ్మద్ సాదిక్, బాలు అలియాస్ దత్తాత్రయ బాబాన్‌ధోత్రే, తుషార్ కైలాస్ మసాల్, నితిన్ అంకుష్ గైక్వాడ్‌లుగా గుర్తించారు.

### అత్యాచార నిందితుడిని చితకబాదిన లాయర్లు

**భోపాల్,ఫిబ్రవరి 3:** భోపాల్ జిల్లా కోర్టు ప్రాంగణంలో మంగళవారం తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. బాలికపై అత్యాచారం, బ్లాక్‌మెయిల్ కేసులో అరెస్టయిన నిందితుడిని పోలీసులు కోర్టుకు తీసుకురాగా, ఆగ్రహంతో ఉన్న కొందరు న్యాయవాదులు, ప్రజలు అతడిపై దాడి చేశారు. ఈ క్రమంలో పోలీసులకు, న్యాయవాదులకు మధ్య తీవ్ర తోపులాట జరిగింది. కోహెఫిజా ప్రాంతంలో 11వ తరగతి విద్యార్థినిపై అత్యాచారం చేసిన కేసులో ఒసాఫ్ అలీ ఖాన్ అనే వ్యక్తిని పోలీసులు సోమవారం రాత్రి అరెస్ట్ చేశారు. మంగళవారం అతడిని కోర్టులో హాజరుపరిచేందుకు తీసుకురాగా, అప్పటికే అక్కడ గుమిగూడిన కొందరు న్యాయవాదులు అతడిని చితకబాదారు. పోలీసులు నిందితుడిని రక్షించేందుకు ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. ఈ గందరగోళంతో కోర్టు కార్యకలాపాలకు కొద్దిసేపు అంతరాయం ఏర్పడింది.

### మహాత్మాగాంధీ కాంస్యవిగ్రహం ఎత్తుకెళ్లిన దుండగులు



**మెల్‌బోర్న్,ఫిబ్రవరి 3:** ఆస్ట్రేలియాలో మహాత్మా గాంధీ విగ్రహాన్ని కొందరు దుండగులు ధ్వంసం చేశారు. మెల్‌బోర్న్‌లో భారతీయులు అధికంగా నివసించే ప్రాంతంలో ఏర్పాటు చేసిన గాంధీ కాంస్య విగ్రహాన్ని కట్ చేసి ఎత్తుకెళ్లారు. ఈ ఘటనపై భారత ప్రభుత్వం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. గాంధీ కాంస్య విగ్రహాన్ని కట్ చేసిన వారిపై సత్వరమే చర్యలు తీసుకోవాలని విదేశాంగ శాఖ డిమాండ్ చేసింది. దొంగతనానికి గురైన విగ్రహాన్ని గుర్తించి బాధ్యులపై కఠిన చర్యలుతీసుకోవాలని ఢిల్లీలోని ఆస్ట్రేలియా దౌత్యాధికారులకు అల్టిమేటమ్ ఇచ్చింది. మెల్‌బోర్న్‌లో భారత సంతతి ప్రజలు ఎక్కువగా నివసించే రోవ్‌విల్లే ప్రాంతంలోని గాంధీ కాంస్య విగ్రహాన్ని కొందరు ధ్వంసం చేశారు. అంతటితో ఊరుకోకుండా విగ్రహాన్ని పాదాలు మాత్రమే ఉంచి కాళ్ల వరకు కట్ చేసి ఎత్తుకెళ్లారు. ఈ ఘటనపై ఇండియన్ కమ్యూనిటీ స్థానిక విక్టోరియా పోలీసులకు ఫిర్యాదు చేసింది.

### జైలు వాహనంలోనే వచ్చి ఎమ్మెల్యేగా ప్రమాణం



**పాట్నా,ఫిబ్రవరి 3:** బీహార్ రాజకీయాల్లో మరోసారి బాహుబలి మార్క్ కనిపించింది. డాన్ నుంచి రాజ కీయ నాయకుడిగా మారిన అనంత్ కుమార్ సింగ్ మంగళవారం బీహార్ అసెంబ్లీలో ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేశారు. భారీ భద్రత మధ్య జైలు వాహనంలో అసెంబ్లీకి చేరుకోవడం రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. మొకామా నియోజకవర్గం నుంచి జేడీయూ టిక్కెట్‌పై గెలిచిన అనంత్ కుమార్ సింగ్ ప్రస్తుతం దులార్‌చంద్ యాదవ్ హత్య కేసులో నిందితుడిగా పాట్నాలోని బేర్ జైలులో శిక్ష అనుభవిస్తున్నారు. ఎమ్మెల్యేగా గెలిచినప్పటికీ ఆయన జైలులో ఉండటంతో ప్రమాణ స్వీకారంపై ఇన్నాళ్లూ సందిగ్ధత నెలకొంది. ఎంపీ, ఎమ్మెల్యేల కేసుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కోర్టు న్యాయమూర్తి ప్రవీణ్ కుమార్ మాలవీయ ఎమ్మెల్యే ప్రమాణ స్వీకారానికి అనుమతిని ఇచ్చారు. దీంతో పోలీసులు ఆయన్ను నేరుగా జైలు వాహనంలోనే అసెంబ్లీ హాలుకు తీసుకు వచ్చారు.

### భారత్ అమెరికాల మధ్య బెస్ట్ డీల్: పీయూష్ గోయల్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3:** భారత్‌కు అమెరికా నుంచి బెస్ట్ డీల్ కుదిరిందని కేంద్ర వాణిజ్యమంత్రి పియూష్ గోయల్ వ్యాఖ్యానించారు. ఇరు దేశాల మధ్య జరిగిన ఈ ఒప్పందం కారణంగా భారత ఆర్థిక వ్యవస్థ మరింతగా బలపడుతుందని పేర్కొన్నారు. వాణిజ్య పరంగా అనేక అవకాశాలను ఈ డీల్ మెరుగు పరుస్తుందని తెలిపారు. అమెరికాతో వెరీ గుడ్ డీల్ జరిగిందని స్పష్టం చేశారు. ఈ ఒప్పందంతో భారత్‌లోని రైతులుఏమాత్రం నష్టపోరని తెలిపారు. భారత్‌కు ముమ్ముందు శుభ ఫలితాలు సమకూరుతాయని మంత్రి స్పష్టం చేశారు. ఒప్పందంపై భారత్, అమెరికా ప్రజలకు అభినందనలు తెలిపారు.


# లోక్‌సభ నుంచి 8 మంది విపక్ష ఎంపీల సస్పెన్షన్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3:** లోక్‌సభలో మంగళవారం 8 మంది ఎంపీలను సస్పెండ్ చేశారు. పేపర్లు చింపి స్పీకర్ చైర్‌పై విసిరేసిన ఘటనలో ఈ చర్య తీసుకున్నారు. చైర్‌లో దిలీప్ సైకియా ఉన్న సమయంలో ప్రతిపక్ష కాంగ్రెస్ ఎంపీలు తమకు మైక్ ఇవ్వడం లేదని ఆరోపిస్తూ పేపర్లను చింపి విసిరేశారు. సస్పెండ్ అయిన వారిలో మాణికం ఠాగూర్, గురీత్ ఓజ్లా, రాజా వారింగ్, ఎబి ఈడెన్, కిరణ్ రెడ్డి, వెంకట్ రామన్ ఉన్నారు. స్పీకర్ చైర్‌పై పేపర్లు విసిరేయడాన్ని స్పీకర్ ఖండించారు. పార్లమెంటరీ హుందాతనాన్ని ఉల్లంఘించినట్లు అవుతుందని అన్నారు. బడ్జెట్ సెషన్‌లో ఇలాంటి ఘటనలను ఉపేక్షించలేమన్నారు. 8 మంది ఎంపీలను సస్పెండ్ చేసిన తర్వాత లోక్‌సభను బుధవారానికి వాయిదా వేశారు. పార్లమెంట్‌లో సమస్యలను లేవనెత్తే హక్కు ప్రతిపక్షాలకు ఉందని, సభ అన్నివర్గాల ఎంపిలకు చెందినదని, అర్థవంతమైన చర్చలు జరగాలని, కానీ సభా వ్యవహారాలను అడ్డుకోవడం సరికాదు అని, నిరసన పేరుతో సభా నిర్వహణను స్తంభింపచేయడం కుదరదని దిలీప్ సైకియా అన్నారు. ఎంపీలను సస్పెండ్ చేయడాన్ని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ తప్పుపట్టారు. ప్రతి సభ్యుడిని మాట్లాడే హక్కు ఉందని, వారి ఆందోళనలను వినిపించుకోవాలని ఆమె అన్నారు. ఎంపీలను సస్పెండ్ చేయడం దారుణమన్నారు.

# రష్యాచమురు కొనుగోలుపై భారత్‌నుంచి ఎలాంటి సమాచారంలేదు

## రష్యా అధ్యక్షభవనం ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్



**మాస్కో, ఫిబ్రవరి 3:** అమెరికాతో వాణిజ్య ఒప్పందం నేపథ్యంలో, రష్యా నుంచి చమురు కొనుగోళ్లను నిలిపివేయాలని భారత్ నిర్ణయించుకున్నట్లు వస్తున్న వార్తలపై రష్యా స్పందించింది. ఈ విషయంపై భారత ప్రభుత్వం నుంచి తమకు ఎలాంటి అధికారిక సమాచారం అందలేదని రష్యా అధ్యక్ష భవనం ప్రతినిధి, పుతిన్ సన్నిహితుడు దిమిత్రి పెస్కోవ్ మంగళవారం స్పష్టం చేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటనలను నిశితంగా గమనిస్తున్నామని, వాటిని విశ్లేషిస్తున్నామని తెలిపారు. రష్యా నుంచి భారత్ చమురు కొనుగోళ్లు ఆపేస్తే, భారత ఉత్పత్తులపై ఉన్న 25 శాతం సుంకాన్ని (టారిఫ్) తొలగిస్తామని అమెరికా సోమవారం ప్రకటించిన విషయం తెలిసిందే. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, భారత ప్రధాని నరేంద్ర మోదీ మధ్య జరిగిన ఫోన్ సంభాషణ తర్వాత వైట్ హౌస్ ఈ ప్రకటన చేసింది. రష్యా చమురు కొనడం ఆపి, అమెరికా నుంచి కొనుగోళ్లు పెంచడానికి ప్రధాని మోదీ అంగీకరించారని ట్రంప్ తన ట్రూత్ సోషల్ ఖాతాలో పేర్కొన్నారు. ప్రధాని మోదీ తన ఎక్స్ ఖాతాలో మేడ్ ఇన్ ఇండియా ఉత్పత్తులపై సుంకం 18 శాతానికి తగ్గడం సంతోషకరం అని మాత్రమే ప్రస్తావించారు. రష్యా చమురు గురించి ఆయన ఎలాంటి వ్యాఖ్య చేయలేదు. ఈ పరిణామాలపై పెస్కోవ్ మాట్లాడుతూ, "అమెరికాభారత్ ద్వైపాక్షిక సంబంధాలను మేం గౌరవిస్తాం. అదే సమయంలో భారత్‌తో మా వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని అభివృద్ధి చేసుకోవడానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తామని రష్యా ప్రభుత్వ వార్తా సంస్థ టాస్‌తో అన్నారు.



### హెలికాప్టర్ల తయారీకి అదానీ, లియోనార్డోల ఒప్పందం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3:** భారత్‌లో సమీకృత హెలికాప్టర్ తయారీ వ్యవస్థను ఏర్పాటుకు అదానీ గ్రూప్, ఇటలీకి చెందిన ప్రముఖ రక్షణ రంగ సంస్థ లియోనార్డో కీలక ఒప్పందం చేసుకున్నట్లు మంగళవారం ప్రకటించాయి. మేక్ ఇండియా ప్రయత్నాలకు, దేశాన్ని మరింత స్వయంసమృద్ధిగా మార్చడానికి ఇది గణనీయమైన ప్రోత్సాహాన్ని ఇచ్చే అవకాశం ఉంది. ముఖ్యంగా దేశ సైనిక అవసరాలకు అనుగుణంగా హెలికాప్టర్ల ఉత్పత్తిలో భారత్ స్వావలంబన పెంచడానికి ఉపకరిస్తుందని అంచనా. అదానీ డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్, లియోనార్డో సంస్థలు మంగళవారం ఢిల్లీలో ఈ అవగాహన ఒప్పందం (ఎంవోయూ)పై సంతకాలు చేశాయి.

# విమానప్రమాదంపై డిజిసిఎ దర్యాప్తు ముమ్మరం



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3:** మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ విమాన ప్రమాదంపై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్(డీజీసీఏ) దర్యాప్తును ముమ్మరం చేసింది. వీఎస్ఆర్ వెంచర్స్‌పై స్పెషల్ ఆడిట్‌కు ఆదేశించింది. ఫిబ్రవరి 15వ తేదీలోగా ఆడిట్‌పూర్తిచేసేందుకు వీఎస్ఆర్ కంపెనీకి చెందిన బ్యాలెన్స్ షీట్స్, లాగ్ బుక్స్‌ను అధికారులు చెక్ చేయనున్నారు. ఈ చెకింగ్స్ ద్వారా ప్రమాదానికి గురైన విమానానికి సంబంధించిన మెయిన్‌టెన్స్ వివరాలు తెలుసుకోనున్నారు. ప్రోటోకాల్ ప్రకారం లాగ్ బుక్ ఫిల్ చేస్తున్నారా లేదా గుర్తించనున్నారు. మరో వైపు ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) కూడా ప్రమాదానికి గల కారణాలను అన్వేషిస్తోంది. అజిత్ పవార్ లియర్‌జెట్ 45 విమానంలో ప్రయాణిస్తూ ప్రమాదానికి గురయ్యారు. ఈ లియర్‌జెట్ 45 ఎక్స్ఆర్ విమానం వీఎస్ఆర్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందినది. విమానాలను అద్దెకు ఇచ్చే అతి పెద్ద సంస్థలలో వీఎస్ఆర్ ప్రైవేట్ లిమిటెడ్ కూడా ఒకటి. ప్రమాదం జరిగిన తర్వాత సంస్థ యజమాని వీకే సింగ్ మీడియాతో మాట్లాడుతూ నా దగ్గర ఉన్న విమానాలు అన్నీ చాలా మంచి కండీషన్‌లో ఉన్న వాటిని ఎందుకు నిలిపివేస్తాను. లియర్‌జెట్ విమానాలకు ప్రపంచవ్యాప్తంగా మంచి పేరుంది. అలాంటి వాటిని నేను కచ్చితంగా నిలిపివేయను అని స్పష్టం చేశారు. అజిత్ అనంతరావు పవార్ గతనెల 28వ తేదీన బారామతిలో జరిగే ఓ కార్యక్రమానికి వీఎస్ఆర్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన లియర్‌జెట్ 45ఎక్స్ఆర్ విమానంలో బయలుదేరారు. బారామతి ఎయిర్‌పోర్టు వద్ద విమానంలో సాంకేతిక లోపం తలెత్తింది. ల్యాండ్ కావాల్సిన విమానం మళ్లీ గాల్లోకి లేచింది. ఉదయం 8.45 గంటల సమయంలో నేలపై పడి పేలిపోయింది. అజిత్ పవార్‌తో పాటు మరో నలుగురు ఈ ప్రమాదంలో చనిపోయారు.

# పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు

**● ఎపిలో యేటా సగటున 8 వేల మంది మృతి ● మృతుల్లో అత్యధికులు ద్విచక్రవాహనదారులే**



విజయవాడ, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో ఏటా సగటున 8 వేల మందికి పైగా ప్రాణాలు కోల్పోతున్నారు. ఏపీ క్రైమ్ పోలీసు విభాగం తెలిపిన సమాచారం మేరకు రోడ్డు ప్రమాదాల్లో అత్యధిక ద్విచక్రవాహనదారులే ఉంటున్నారు. తలకు బలమైన గాయాలవ్వడం వల్ల ఎక్కువ మరణాలు సంభవిస్తున్నాయి. 2025లో విజయవాడ కమిషనరేట్ పరిధిలో గతేడాది జరిగిన రోడ్డు ప్రమాదాల్లో మొత్తం 366 మంది మృతి చెందగా అందులో 209 మంది ద్విచక్ర వాహన ప్రయాణికులే. వీరిలో ఎక్కువ మంది ప్రమాద సమయంలో హెల్మెట్ ధరించలేదు. ప్రాణనష్టం అధికంగా ఉండటానికి ఇదే కారణమైంది. బైక్ నడిపేవాళ్లు, వెనక కూర్చొన్న వాళ్లు హెల్మెట్ ధరిస్తే ప్రమాదం జరిగినా, ప్రాణాలు నిలబడతాయని తెలిసినా ఇంకా చాలా మంది నిరక్ష్యంగానే ఉంటున్నట్లు, ఏమవుతుందిలే అన్న ధీమా వారి ప్రాణాలను బలిగొంటోంది. హెల్మెట్ ధరించకపోవటం వల్ల రాష్ట్రంలో ఏటా సగటున 2,5003,000 ప్రాణాలు రోడ్డుపాలవుతున్నాయి. అతి వేగం కారణంగానే ద్విచక్ర వాహనాల ప్రమాదాలు జరుగుతున్నాయని నివేదికలు తెలుపుతున్నాయి. మితిమీరిన వేగంతో బండి నడిపేటప్పుడు ఆకస్మికంగా వాహనాన్ని అదుపు చేయడం కష్టమవుతోంది. దీంతో తీవ్ర ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. బైక్ డ్రైవింగ్ చేస్తూ సెల్ ఫోన్‌లో మాట్లాడటం, మద్యం మత్తులో వాహనం నడపటం, నిబంధనలు సరిగ్గా పాటించకపోవడం కూడా ప్రమాదాలను సంఖ్యను పెంచుతున్నాయి. ఓవర్‌టేక్ చేస్తున్నప్పుడు ఎక్కువ యాక్సిడెంట్లు చోటు చేసుకుంటున్నాయి. ముందు వెళ్తున్న వాహనాన్ని అధిగమించాలంటే ఎంత వేగంతో వెళ్లాలనేది కచ్చితంగా అంచనా వేయలేకపోవటం, ఎడమ వైపు నుంచి ఓవర్‌టేక్ చేయటం వంటివి ఘటనల సంఖ్యను పెంచుతున్నాయి.

రాష్ట్రంలో 2020 నుంచి 2025 నవంబరు వరకూ 1,20,657 రోడ్డు ప్రమాదాలు జరగగా అందులో 59,724 (49.49 శాతం) ద్విచక్ర వాహన ప్రమాదాలే. ఆరేళ్ల గణాంకాలు విశ్లేషిస్తే సగటున ప్రతి గంటకూ రెండు నుంచి, మూడు ప్రమాదాలు జరుగుతున్నట్లు తేలింది. వాటిలో ఒకటి ద్విచక్ర వాహన ప్రమాదం. 2025లో నవంబరు 30 వరకూ రాష్ట్రంలో 18,837 ప్రమాదాలు జరగ్గా 8,466 మంది ప్రాణాలు కోల్పోయారు. అందులో దాదాపు 45 శాతానికి పైగా ప్రమాదాలు, ప్రమాద మరణాలు ద్విచక్ర వాహనాలతో చోటు చేసుకున్నవే. ద్విచక్ర వాహనాలు ప్రమాదాలకు గురైనప్పుడు కనీసం ఒక్క మరణమైనా చోటు చేసుకునే ముప్పు అధికంగా ఉంటోంది. 2020 నుంచి 2023 మధ్య రాష్ట్రంలో జరిగిన ద్విచక్ర వాహనాల ప్రమాదాల్లో 16,141 మంది మృతి చెందారు. అందులో 11,139 మంది (69.01 శాతం) ప్రమాద సమయంలో హెల్మెట్ ధరించలేదు. తలకు బలమైన గాయాలవడం వల్లే వారు ప్రాణాలు కోల్పోయారు. ద్విచక్ర వాహన ప్రమాదాల్లో ఎక్కువ శాతం మరణాలు తలకు గాయాలవ్వటం వల్లే సంభవిస్తున్నాయనేది పోలీసులు, రవాణా శాఖాధికారుల మాట. తలపై ఓ మోస్తరు దెబ్బ తగిలినా లోపలి భాగంలో రక్తస్రావమయ్యే ప్రమాదముంది. ఇది ప్రాణాంతకమవుతోంది. ప్రాణాలతో బయటపడ్డా కొన్ని సందర్భాల్లో నెలల తరబడి కోమాలోనే ఉండాల్సి వస్తోంది. ప్రమాదకరంగా ఓవర్ టేకింగ్ చేయటం, నిరక్ష్యంగా డ్రైవింగ్ వాహన నిర్వహణ సరిగ్గా లేకపోవడం ఎక్కువ దూరం బైక్‌పై ప్రయాణించటం వల్ల అలసిపోవటం, మంచు కమ్మేసిన సందర్భాల్లో ముందున్న వాహనాలు సరిగ్గా కనిపించకపోవటం, రాత్రి వేళల్లో రహదారులు సరిగ్గా కనిపించకపోవటం, జాతీయ, రాష్ట్ర రహదారులపై వాహనం నడిపేటప్పుడు లేన్ డిసిప్లేన్ పాటించకపోవటం వ్యతిరేక దిశలో వాహనాలు నడపటం, నైపుణ్యం, డ్రైవింగ్ లైసెన్సు లేకుండా వాహనం నడపటం వంటి రోడ్డు ప్రమాదాలకు 9 ప్రధాన కారణాలుగా పోలీసులు తెలుపుతున్నారు.



జయహో పుస్తకంను ఆవిష్కరిస్తున్న ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా.

## బుక్ రీడింగ్‌తో మొబైల్ కల్చర్ తగ్గింపు

**- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

విజయవాడ, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త ప్రతినిధి: విద్యాసంస్థలన్నింటిలోనూ ఒక సెషన్ ఏర్పాటు చేసి విద్యార్థులకు బుక్ రీడింగ్ అలవాటు చేసేలా ఉపాధ్యాయులందర్నీ మోటివేట్ చేస్తామని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అన్నారు. మరో గ్రంథాలయ ఉద్యమం చేపట్టిన హైదరాబాద్ నుండి అమరావతికి పుస్తకంతో బస్సు యాత్ర విజయవాడ మజిలీలో భాగంగా మంగళవారం ఉదయం విజయవాడలోని జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకుంది. ఆ బస్సు యాత్రకు కలెక్టర్ లక్ష్మీశ స్వాగతం పలికారు. బస్సు యాత్ర చేస్తున్న పుస్తక ప్రేమికుల్ని, రచయితల్ని, ఉద్యమకారుల్ని ఆత్మీయంగా పలకరించారు. బస్సు యాత్ర విశేషాలను ఉద్యమ సారథి మంచికంటిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో పెరిగిపోయిన మొబైల్ కల్చర్‌ను తగ్గించాలంటే బుక్ రీడింగ్ ఒక్కటే మార్గమన్నారు. మొబైల్ నిర్మాణ టెక్నాలజీ కూడా పుస్తకం చదవడం ద్వారానే వచ్చిందన్నారు. పిల్లల తల్లిదండ్రులు కూడా పిల్లల్లో పుస్తకాలు చదివే అలవాటు బాగా పెంచాలన్నారు. వాళ్ళను గ్రంథాలయాలకు మరింత చేరువ చేయాల్సిన అవసరం వుందన్నారు. ఆ దిశగా ఉద్యమిస్తున్న మరో గ్రంథాలయ ఉద్యమ నాయకులందర్నీ అభినందించారు. ఈ ఉద్యమ స్ఫూర్తితో ఎన్టీఆర్ జిల్లాలోనూ విద్యాలయాల్లో వారానికి ఒక్కరోజు పాఠ్యాంశేతర పుస్తకాలను చదివే విధంగా ఒక సెషన్ ఏర్పాటు చేసేలా ఉపాధ్యాయుల్ని మోటివేట్ చేస్తామన్నారు. అవకాశమున్న పార్కుల్లో మినీ మొబైల్ గ్రంథాలయాల ఏర్పాటు గురించి పరిశీలించి నిర్ణయం తీసుకుంటానన్నారు. ఈ సందర్భంగా "జయహో పుస్తకం' పుస్తకాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నవమల్లెతీగ సంపాదకుడు కలిమిశ్రీ, మంచికంటి, బండారు విజయ, కాసుల రవికుమార్, సిప ప్రసాద్, కాంతి నల్లూరి, పైడిమర్రి విజయ, కందుకూరు రాము, కస్తూరి ప్రభాకర్, కాసుల శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

## వైసిపిదంతా హింసాత్మక రాజకీయం




విజయవాడ, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త ప్రతినిధి: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనకు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనకు ఎలాంటి పొంతన లేదని హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. మంగళవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. గత రెండు రోజుల్లో జరిగిన పరిణామాలను ప్రజలు నిశితంగా పరిశీలిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి కోసం పార్టీ కార్యకర్తల కోపాన్ని అదుపు తప్పకుండా సంయమనం పాటించేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు. నాయకులకు వాస్తవాలను వివరించి, రాష్ట్రాభివృద్ధి లక్ష్యాలను గుర్తు చేసి.. వైసీపీ ఉచ్చులో పడకుండా నియంత్రించామన్నారు హోంమంత్రి. టీడీపీ కార్యకర్తలను గత 20 నెలలుగా పూర్తి అదుపులో పెట్టాం కాబట్టే రాష్ట్రంలో మంచి వాతావరణం నెలకొందని తెలిపారు. కార్యకర్తల కడుపు మంటను అర్థం చేసుకున్నప్పటికీ, చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడకుండా సరైన సమయంలో హితబోధ చేసిన నాయకుడు చంద్రబాబు అని అనిత కొనియాడారు. బూతులు, హింసాత్మక చర్యలతో వైసీపీ నేతలను ప్రోత్సహించారే తప్ప ఏనాడైనా తప్పని చెప్పారా అంటూ జగన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. క్రిమినల్ ఆలోచనలతో రాష్ట్రంలో అలజడి సృష్టించేందుకు వైసీపీ యత్నిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని మంత్రి అనిత హెచ్చరించారు.

# రాష్ట్రాల అవసరాల మేరకు యూరియా సరఫరా

**● యూరియా కొరత, ఎరువుల సరఫరాపై ఫిర్యాదులు ● వైసిపి ఎంపి రఘునాథ్ రెడ్డికి కేంద్రమంత్రి స్పష్టం**

రాజంపేట, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: రాష్ట్రాలలో ఖరీఫ్, రబీ సీజన్లలో అవసరాలను బట్టి రాష్ట్ర ప్రభుత్వాలు సమర్పించే నివేదిక ప్రకారం కేంద్ర ప్రభుత్వం ఎరువులు సరఫరా చేస్తుందని కేంద్రమంత్రి స్మాత్ అనుప్రియ పటేల్ స్పష్టం చేశారు. గత ఆరు నెలలుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అవసరమైన ఎరువులు సరఫరా చేయడం జరిగిందని తెలియచేశారు. ఆంధ్రప్రదేశ్‌లో తీవ్రమైన యూరియా కొరత, ఎరువుల సరఫరాపై వైసిపి రాజ్యసభ సభ్యుడు మేడా రఘునాథ రెడ్డి పార్లమెంట్ సమావేశాల్లో మంగళవారం ప్రస్తావించారు. యూరియా సమస్యపై రాష్ట్రం నుంచి ఐదు ఫిర్యాదులు అందినట్లు కేంద్రమంత్రి పేర్కొన్నారు. 2025-26 రబీ సీజన్‌లో రాష్ట్రాల అంతటా యూరియా లభ్యత తగినంతగా ఉందన్నారు. ఎరువులను నిత్యావసర వస్తువుల చట్టం, 1955 ప్రకారం ముఖ్యమైన వస్తువుగా ప్రకటించారని, ఎరువుల నియంత్రణ ఉత్తర్వు, 1985



కింద నోటిపై చేశారని పేర్కొన్నారు. ఈ చట్టంలోని నిబంధనల ప్రకారం బ్లాక్ మార్కెటింగ్, అధిక ధర నిర్ణయించడంలో పాల్గొన్న వ్యక్తులపై చర్యలు తీసుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉందని స్పష్టం చేశారు. అయితే గత ఆరు నెలల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎరువుల లభ్యత, బ్లాక్ మార్కె టింగ్, అధిక ధరలకు సంబంధించి ఫిర్యాదుల పరిష్కారానికి ఆన్‌లైన్ ద్వారా 5 ఫిర్యాదులు అందాయన్నారు. జిల్లా స్థాయిలో రాష్ట్రంలో ఎరువుల పంపిణీ సంబంధిత రాష్ట్ర ప్రభుత్వం ద్వారా జరుగుతుంది కాబట్టి, అవసరమైన చర్య కోసం ఈ ఫిర్యాదులను రాష్ట్ర ప్రభుత్వా నికి పంపామన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతో సహా దేశంలో ఎరువులు సకాలంలో తగినంత లభ్యతను నిర్ధారించడానికి అన్ని రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రదించి, రాష్ట్రాల వారీగా, నెలవారీగా ఎరువుల అవసరాన్ని అంచనా వేస్తుందని వివరించారు. క్షేత్ర స్థాయిలో అంచనా వేసిన అవసరాల ఆధారంగా, డిఓఎఫ్ నెలవారీ సరఫరా ప్రణాళికను జారీ చేయడం ద్వారా రాష్ట్రాలకు తగినంత పరిమాణంలో ఎరువులను కేటాయిస్తుందని, దేశవ్యాప్తంగా అన్ని ప్రధాన సబ్సిడీ ఎరువుల కదలికను ఇంటిగ్రేటెడ్ ఫెర్టిలైజర్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ అనే ఆన్‌లైన్ వెబ్ ఆధారిత పర్యవేక్షణ వ్యవస్థ పర్యవేక్షిస్తుందని చెప్పారు.



అవార్డులను ప్రదానం చేస్తున్న శ్రీనివాసరావు, ప్రభాకర్, కిరణ్, శ్రీకాంత్ తదితరులు

## విద్యార్థుల్లోని ప్రతిభకు పట్టంకట్టి ప్రోత్సహించాలి

**- ఎమ్మెల్యే ఘంటా శ్రీనివాసరావు**

హైదరాబాద్(రవీంద్రభారతి), ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీసి పట్టంకట్టి జీనియస్ అవార్డులతో సుచిరిండియా ఫౌండేషన్ ప్రోత్సహించడం హర్షదాయకమని ఆంధ్రప్రదేశ్ శాసనసభ్యుడు ఘంటా శ్రీనివాసరావు సంస్థను, ఛైర్మన్ లయన్ కిరణ్‌లను అభినందించారు. విద్యార్థుల అభ్యున్నతిని కాంక్షిస్తూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం, విద్య, ఆరోగ్యం పట్ల కార్యోన్ముఖులను చేయడం శ్లాఘనీయమని అన్నారు. ప్రముఖ సామాజిక సేవాసంస్థ సుచిరిండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో ఏపి ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఘంటా శ్రీనివాసరావు విశిష్ట అతిథులు సినీ నటుడు శ్రీకాంత్, శివాజీరాజా, లయన్ కిరణ్ తదితరులతో కలిసి జ్యోతి ప్రకాశనంచేసి ముందుగా సూచిరిండియా ఫౌండేషన్ కాఫీటేబుల్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఉభయ తెలుగురాష్ట్రాలతోపాటు దేశవ్యాప్తంగా నిర్వహించిన 33వ జాతీయస్థాయి సైన్స్ టాలెంట్ సెర్చ్ పరీక్షల్లో ఎంపికైన 20మందికి గోల్డ్ మెడల్స్, 20మందికి నేషనల్ ర్యాంక్స్, 20మందికి రాష్ట్రస్థాయి మెడల్స్, 450 మందికి జిల్లాస్థాయి ర్యాంకులు పొందిన యువ ప్రతిభావంతులైన విద్యార్థులకు అతిథుల చేతులమీదుగా అందజేశారు.

## విద్యాసంస్థల్లో 6 వరకు ఆధార్ క్యాంపులు

విజయవాడ, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త ప్రతినిధి: గ్రామ, వార్డు సచివాలయాల ఆధ్వర్యంలో ఈ నెల 6 వరకూ పాఠశాలలు, జూనియర్ కాలేజీల్లో ప్రత్యేక ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నారు. 15 నుంచి 17 ఏళ్ల మధ్య వారు తప్పనిసరిగా బయోమెట్రిక్ వివరాలు నమోదు చేసుకోవడానికి వీలుగా ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తున్నట్టు గ్రామ, వార్డు సచివాలయాల శాఖ పేర్కొంది. అలాగే ఈ నెల 16 నుంచి 20 వరకు మరో విడత పాఠశాలలు, జూనియర్ కాలేజీల్లో ప్రత్యేక ఆధార్ క్యాంపులు నిర్వహించనట్టు గ్రామ, వార్డు సచివాలయాల శాఖ డైరెక్టర్ శివప్రసాద్ తెలిపారు.

# కార్మిక, వైద్య రంగంలో విప్లవాత్మక అభివృద్ధి

**మాటల్లో కాదు.. ఆస్పత్రులు, సేవలు, సంస్కరణల్లో కనిపిస్తోంది: మంత్రి వాసంశెట్టి సుభాష్**

సచివాలయం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: రాష్ట్రం పునర్నిర్మాణ దిశగా వేగంగా అడుగులు వేస్తుంది. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడాలన్న స్పష్టమైన సంకల్పంతో, ముఖ్యంగా కార్మికవర్గ సంక్షేమం, వారి ఆరోగ్య భద్రతకు అత్యున్నత ప్రాధాన్యం ఇస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి అనేది కేవలం ప్రకటనలకు పరిమితం కాదు. ప్రజల జీవితాల్లో ప్రత్యక్షంగా కనిపించాలి. చంద్రబాబు నాయుడు పాలనలో అదే జరుగుతోందన్నారు. ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్ విభాగాన్ని బలోపేతం చేసే దిశగా తిరుపతిలో ఈఎస్ఐ ఆస్పత్రిని 50పడకల నుంచి 100 పడకలకు అప్‌గ్రేడ్ చేయడం ద్వారా రాయలసీమ ప్రాంతంలోని వేలాది కార్మిక కుటుంబాలకు మెరుగైన వైద్యసేవలు అందుబాటులోనికి వచ్చాయని మంత్రి తెలిపారు. డాక్టర్లు, నర్సులు, సాంకేతిక సిబ్బంది నియామకాలతో సేవల నాణ్యత మరింత పెరిగిందన్నారు. వైద్య మౌలిక వసతుల విస్తరణలో భాగంగా కర్నూలు, గుంటూరు జిల్లాల్లో కొత్త ఈఎస్ఐ ఆస్పత్రుల నిర్మాణానికి భూముల కేటాయింపులు పూర్తయ్యాయని చెప్పారు. చిత్తూరు జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఈఎస్ఐ డిస్పెన్సరీలు నిర్మాణానికి ఉచితంగా భూములు కేటాయించడం ద్వారా గ్రామీణ స్థాయిలోనే ప్రాథమిక వైద్యం అందుబాటులోనికి వచ్చిందన్నారు. దీనివల్ల కార్మికుల సమయం, ఖర్చు రెండూ ఆదా అవుతున్నాయని పేర్కొన్నారు.

**విశాఖకు గర్వకారణం ఈఎస్ఐ మెడికల్ కాలేజ్**

విశాఖలో 400పడకల ఈఎస్ఐ ఆస్పత్రిలో అనుసంధానంగా 50ఎంబిబిఎస్ సీట్లతో ఈఎస్ఐ మెడికల్ కాలేజ్‌కు అనుమతి రావడం రాష్ట్ర



ఆరోగ్యరంగంలో చారిత్రాత్మక మైలురాయిగా మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో స్థానిక కమిటీల ఏర్పాటు ద్వారా ఈఎస్ఐ పథకాల అమలు మరింత పారదర్శకంగా ప్రజలకు దగ్గరగా మారిందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అభివృద్ధి ఆస్పత్రులు, సేవలు, సంస్కరణల రూపంలో ప్రజల జీవితాల్లో స్పష్టంగా కనిపిస్తుంని మంత్రి వ్యాఖ్యానించారు.

## హనీట్రాప్... మహిళ అరెస్టు

విజయవాడ, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త ప్రతినిధి: ఎన్టీఆర్ జిల్లా తిరువూరులో ఓ బాధితుడు ఫిర్యాదు చేయడంతో హనీట్రాప్ మోసానికి పాల్పడిన మహిళను పోలీసులు అరెస్టు చేశారు. తంగెళ్లబీడుకు చెందిన కనపర్తి రేణుక అనే మహిళ యువతులను ఆకర్షించేలా అమ్మాయిల ఫొటోలు చూపిస్తూ వ్యక్తులను మాయలో పడేసి డబ్బులు దోచుకుంటున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ క్రమంలో మాధవరావు అనే వ్యక్తిని పిలిపించి అతని వద్ద నుంచి ఉంగరం, రూ.5 వేల నగదును కాజేసింది. అనంతరం అత్యాచారం కేసు పెడతానని బెదిరిస్తూ మరో రూ.2 లక్షలు డిమాండ్ చేసింది. దీంతో బాధితుడు తిరువూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు అందుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టి, రేణుకతో పాటు ఆమెకు సహకరించిన మరో వ్యక్తిని అరెస్టు చేశారు.

## అమరావతి రెవెన్యూ ఉద్యోగుల జెఎసి చైర్మన్‌గా భూపతిరాజు రవీంద్ర

విజయవాడ, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రెవెన్యూ ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం దిశగా ఒక ఐక్య ఉద్యమ కార్యాచరణను చర్చించి రూపొందించేందుకు నగరంలోని ఫిలిం ఛాంబర్ నందు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అమరావతి రెవెన్యూ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు చేయడమైనది. రాష్ట్రంలోని రెవెన్యూ ఉద్యోగులు వీఆర్ఏ మొదలుకొని డిప్యూటీ కలెక్టర్ వరకు ఒకే ఉద్యమ కార్యాచరణ ఉండాలనే ఉద్దేశంతో రెవిన్యూ శాఖలో పనిచేస్తున్న విఆర్ఎ. విఆర్ఒ. సర్వేయర్లు. జూనియర్ సీనియర్ అసిస్టెంట్లు. రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు. డిప్యూటీ తహశీల్దార్‌లు, మండలం తహశీల్దార్‌లు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు. అందరూ ఏకతాటిపై కన్నతల్లి లాంటి రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌లో కలిసి మెలిసి ఒకే తల్లి బిడ్డలుగా ఐక్యంగా ఉండాలని రెవెన్యూ జేఏసీ ఏర్పాటు సమస్యల పరిష్కారమే ఏకైక అజెండాగా పనిచేయడానికి అందరూ అన్ని క్యాడర్లలో, ఉన్న రెవెన్యూ ఉద్యోగులతో రాష్ట్రంలోని అన్ని జిల్లాలు నందు రెవెన్యూ జేఏసీ కమిటీలు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ సమావేశంలో రాష్ట్రం నలుమూలలు నుండి రెవిన్యూ ఉద్యోగులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నిరంతర విద్యుత్ సరఫరానే ధ్యేయం

**'కరెంటోళ్ల జనబాట'లో ఎస్‌పిడిసిఎల్ సిఎండి శివశంకర్ లోతేటి**



తిరుపతి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త ప్రతినిధి: విద్యుత్ వినియోగదారులకు నిరంతరాయంగా విద్యుత్తును సరఫరా చేయాలనే ధ్యేయంతో విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది విధులు నిర్వహించాలని ఎస్‌పిడిసిఎల్ సిఎండి శివశంకర్ లోతేటి పేర్కొన్నారు. విద్యుత్ సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యంగా కొనసాగుతున్న "కరెంటోళ్ళ జనబాట" కార్యక్రమం మంగళవారం తిరుపతి సర్కిల్ ఎస్ఇ చంద్రశేఖర రావు, ఇఇ దేవాశీర్వాదంతో కలిసి తిరుపతి జిల్లా నారాయణవనం సమీపంలోని బ్రాహ్మణతంగేళి గ్రామంలో పర్యటించారు. ఆ గ్రామంలో విద్యుత్తు లైన్లను పరిశీలించి, విద్యుత్ సరఫరా తీరుపై వినియోగదారులతో మాట్లాడి వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రూఫ్ టాప్ సోలార్, స్మార్ట్ మీటర్ల ఉపయోగాలను వినియోగదారులకు వివరించారు. అనంతరం అదే గ్రామంలోని మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. వారి అభిప్రాయాలను తెలుసుకొని, సలహాలు, సూచనలను అందజేశారు. అలాగే ఉపాధ్యాయులతో మాట్లాడి విద్యుత్ సరఫరా తీరును తెలుసుకున్నారు. ఆ తర్వాత నారాయణవనం 33/11కెవి సబ్‌స్టేషన్ ను తనిఖీ చేశారు. అనంతరం శివశంకర్ అధికారులు, సిబ్బందితో మాట్లాడుతూ సోలార్ విద్యుత్ వినియోగంపై వినియోగదారులకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. స్మార్ట్ మీటర్ల అంశంపై వినియోగదారుల్లో ఉన్న అపోహలను తొలగించేందుకు కృషి చేయాలన్నారు. వినియోగదారులకు 24గంటలూ నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేయడం, లోవోల్టేజ్ సమస్యను అధిగమించడం తదితర సమస్యల సత్వర పరిష్కారం కోసమే ఈ కార్యక్రమాన్ని అమలు చేయడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సంస్థ పరిధిలోని తొమ్మిది జిల్లాల్లో ప్రతి మంగళ, శుక్రవారాల్లో అధికారులు తమ సిబ్బందితో నిర్దేశిత గ్రామాల్లో పర్యటిస్తూ, ఆయా గ్రామాల్లో విద్యుత్ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టడం జరుగుతోందని వివరించారు. అధికారుల దృష్టికి వచ్చిన సమస్యలను నిర్దిష్ట గడువులోగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ హరిప్రసాద్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జయప్రకాష్ బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్‌పిడిసిఎల్‌లో పదోన్నతులు

**ఎస్‌పిడిసిఎల్ సిఎండి శివశంకర్ లోతేటి ఉత్తర్వులు**



చీఫ్ జనరల్ మేనేజర్ సిహెచ్ రామచంద్రరావు

తిరుపతి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త ప్రతినిధి: ఎస్‌పిడిసిఎల్ సంస్థలో అర్హులైన పలువురికి పదోన్నతులు కల్పిస్తూ సంస్థ సిఎండి శివశంకర్ లోతేటి ఉత్తర్వులు జారీ చేశారు. ఎస్పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో జనరల్ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్న సిహెచ్ రామచంద్ర రావుకు చీఫ్ జనరల్ మేనేజర్‌గా పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో హెచ్‌ఆర్‌డి విభాగపు చీఫ్ జనరల్ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎన్. శోభా వాలెంటీనా దీర్ఘకాలిక సెలవుపై వెళ్లడంతో ఆ బాధ్యతలను సిహెచ్ రామచంద్రరావుకు అప్పగించారు.

అలాగే సంస్థలో పిఎంఎం విభాగపు చీఫ్ జనరల్ మేనేజర్‌గా విధులు నిర్వహించిన పి.హెచ్. జానకిరామ్ గత నెల 31వ తేదీన పదవీ విరమణ చేయడంతో ప్రాజెక్స్ విభాగపు చీఫ్ జనరల్ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్న జె. రమణా దేవికి ఆ విభాగపు చీఫ్ జనరల్ మేనేజర్‌గా పూర్తి అదనపు బాధ్యతలను అప్పగించారు. కర్నూలు సర్కిల్‌లో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా విధులు నిర్వహిస్తున్న బి.లతకు జనరల్ మేనేజర్(ఐటి ,ఎస్ఎపి) గానూ, కార్పొరేట్ కార్యాలయంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా విధులు నిర్వహిస్తున్న కె. హేమలతకు సూపరింటెండింగ్ ఇంజనీర్(డిపిఇ) గానూ పదోన్నతి కల్పించారు.

సంస్థలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లుగా విధులు నిర్వహిస్తున్న ఎన్.డేవిడ్ లివింగ్ స్టోన్, ఎల్. ప్రసాద్, ఎస్.కళ్యాణ్ చక్రవర్తిలకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లుగాను, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎస్.లలితకు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గానూ పదోన్నతి కల్పించారు. కార్పొరేట్ కార్యాలయంలో ఈ ఏడాది మార్చిలో పదవీ విరమణ కారణంగా మరో చీఫ్ జనరల్ మేనేజర్ పోస్టు ఖాళీ ఏర్పడనుంది.

## భూ తగాదాల్లో తల్లీకొడుకు దారుణహత్య



శింగనమల, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: అనంతపురం జిల్లా శింగనమల మండలం తరిమెల గ్రామంలో భూ తగాదాలలో సోమవారం రాత్రి తల్లికొడుకులను దారుణంగా హత్య చేశారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు తరిమెల గ్రామానికి చెందిన నల్లప్పకి ఇద్దరు భార్యలు. కొద్ది సంవత్సరాల క్రితం నల్లప్ప చనిపోవడంతో రెండు కుటుంబాల మధ్య భూ తగాదలు మొదలయ్యాయి. ఇందులో భాగంగా రెండవ భార్య యల్లమ్మ(38) అంగన్వాడి టీచర్, ఆమె కొడుకు చిన్న(22) సోమవారం రాత్రి హత్యకు గురయ్యారు. పోలీసులు విషయం తెలుసుకుని సంఘటనా స్థలానికి చేరుకుని హత్య జరిగిన ప్రదేశాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానికులతో మాట్లాడి ఘటనకు దారితీసిన పరిస్థితులపై వివరాలు తెలుసుకున్నారు. ప్రాథమిక సమాచారం మేరకు గత కొంత కాలంగా ఆస్తికి సంబంధించిన వివాదాలు వారి కుటుంబ సభ్యుల మధ్య కొనసాగుతున్నట్లు తెలిసింది. గ్రామస్తుల వివరాల మేరకు హత్యకు గురైన యల్లమ్మను వెంటాడి తలనరికి కాలనీలో తిప్పడంతో కాలనీ వాసులు భయాందోళనకు గురైనట్లు తెలిపారు. ఆమె కుమారుడు చిన్నను సైతం నరికి, తలపై బండరాయి వేసి హతమార్చినట్లు ప్రాథమికంగా నిర్ధారించుకున్నారు. ఈ ఘటనపై కేసులు నమోదు చేసిన ప్రత్యేక బృందంచే దర్యాప్తు చేపడుతున్నట్లు పోలీసులు వెల్లడించారు.

## ఐదుగురు గంజాయి విక్రేతలు అరెస్ట్



మదనపల్లె క్రైమ్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: అన్నమయ్య జిల్లాలో పొలంలో గంజాయి సాగు చేసి విక్రయిస్తున్న ఐదుగురిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి తెలిపారు. మంగళవారం మదనపల్లె డిఎస్పీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎస్పీ కేసు వివరాలను వెల్లడించారు.

పీటీఎం మండలం, మల్లెల గ్రామానికి చెందిన వెంకటరమణారెడ్డి అనే వ్యక్తి తన పొలంలో గుట్టుచప్పుడు కాకుండా గంజాయి సాగు చేస్తూ విక్రయాలు చేస్తున్నాడు. ఆ పంటను డబ్బు ఆశ చూపి సురేంద్ర, అఫ్రీద్, పురుషోత్తం, ఆదిల్ అనే యువకుల ద్వారా మార్కెట్లోకి తరలిస్తున్నాడు. సమాచారం అందుకున్న బి. కొత్తకోట పోలీసులు నిఘా ఉంచి, ముఠా సభ్యులను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. వారి వద్ద నుండి రూ.10 లక్షల విలువైన 10 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకొని ఎన్‌డిపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేశారు. యువత భవిష్యత్తును చిన్నాభిన్నం చేసే మత్తు పదార్థాల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని, సాగు చేసినా, అమ్మినా జైలు శిక్ష తప్పదని ఎస్పీ హెచ్చరించారు. ఈ ఆపరేషన్‌లో ప్రతిభ కనబరిచిన మదనపల్లి డిఎస్పీ మహేంద్ర, బి.కొత్తకోట సీఐ గోపాల్ రెడ్డి, క్రైమ్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ పోలీసు బృందాన్ని ఎస్పీ అభినందించారు.

**శివరాత్రి పర్వదినాన 2లక్షల మంది దర్శనాలకు ఏర్పాటు**



సాంస్కృతిక వేదిక ముస్తాబు

# భోళాశంకరుని తిరునాళ్లకు భారీ ఏర్పాట్లు

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఏటా నిర్వహించే శివయ్య తిరునాళ్ళను అంగరంగ వైభవంగా గతం కన్న భిన్నంగా నిర్వహించాలన్న పాలకుల సూచనలతో అధికారులు పరుగులు తీస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే శాసనసభ్యుడు, జిల్లా కలెక్టర్, ఎస్పిలతో వేరువేరుగా సమీక్షా సమావేశాలు జరిపారు. ఈ ఏడాది రూ.6 కోట్ల ప్రాథమిక అంచనాలతో శివరాత్రి నిర్వహణకు ప్రణాళికలు రూపొందించారు. సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహిణ వేదికలు సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే ఊరంతా విద్యుత్ వెలుగులతో ముస్తాబు చేసారు. అన్ని పనులకు సంబంధించి టెండర్లను ఖరారు చేసారు. పనులను చకచకా జరగటానికి ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నారు. కాగా శివరాత్రి బ్రహ్మోత్సవాల నిర్వహణలో భాగస్వాములైన మున్సిపల్ అధికారులు మంగళవారం సాయంత్రం ప్రత్యేకంగా సమావేశం అయి తమ సిబ్బందితో సమీక్షించుకున్నారు. ఈ ఏడాది సాంస్కృతిక కార్యక్రమాల్లో కొత్తదనం ఉండాలని సూచించారు. విమర్శలకు, ఆరోపణలకు అవకాశం లేకుండా నిర్వహించాలని సూచించారు. ఉత్సవాల్లో ప్రధానంగా సాంస్కతిక కార్యక్రమాల నిర్వహణ ఎంతో ప్రాధాన్యత కల్గి ఉండటంతో ఈ అంశాన్ని పరిగణలో తీసుకొని ఏర్పాట్లు చేస్తున్నారు. సాంస్కృతిక వేదికను రూపకల్పన చేస్తున్నారు.

# ప్రభుత్వం కేటాయించే ప్రతి రూపాయి ప్రజలకు చేరాలి

● రాష్ట్ర శాసనసభ ఎస్టిమేట్స్ కమిటీ చైర్మన్ జోగేశ్వరరావు



నెల్లూరు కలెక్టరేట్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త: ప్రభుత్వం పేదల సంక్షేమం, అభివృద్ధి కోసం కేటాయిస్తున్న ప్రతి రూపాయిని కూడా ప్రజలకు చేరువ చేయడమే ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎస్టిమేట్స్ కమిటీ ప్రధాన లక్ష్యమని కమిటీ చైర్మన్ వి. జోగేశ్వరరావు స్పష్టం చేశారు. మంగళవారం నెల్లూరు కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎస్టిమేట్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కమిటీ చైర్మన్ వి.జోగేశ్వరరావుతో పాటు సభ్యులు మద్దిపాటి వెంకటరాజు, పాశం సునీల్‌కుమార్, వి.వి సూర్య నారాయణ రాజు, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్, ఎమ్మెల్సీ బల్లి కల్యాణ్ చక్రవర్తి, అసిస్టెంట్ సెక్రటరీ భిక్షం, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి హాజరయ్యారు. సమావేశంలో తొలుత జిల్లాలో ప్రజా సంక్షేమం, అభివృద్ధికి సంబంధించి 2019-20, 2020-21, 2021-22 ఆర్థిక సంవత్సరాల్లో ప్రభుత్వం విడుదల చేసిన బడ్జెట్ కేటాయింపులు, ఖర్చుల వివరాలను ఆయా శాఖల అధికారులు కమిటీ సభ్యులకు వివరించారు. సోషల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, మైనారిటీ సంక్షేమ శాఖలు, డీఆర్‌డిఎ, మెప్మా, వ్యవసాయ అనుబంధ శాఖలు, ఇరిగేషన్, ఇంజనీరింగ్ విభాగాల అధికారులు తమ శాఖలకు సంబంధించిన బడ్జెట్ వినియోగంపై సమగ్రంగా వివరించగా, కమిటీ సభ్యులు చర్చించారు. సమావేశాన్ని ఉద్దేశించి జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల మాట్లాడుతూ, జిల్లాలో శాఖల వారీగా ఎంత బడ్జెట్ విడుదలైంది, ఎంత మేర ఖర్చు జరిగింది అనే అంశాలపై సమగ్రంగా కమిటీ అధ్యయనం చేస్తుందన్నారు. జిల్లాలో ఏ పథకానికి ఎక్కువ డిమాండ్ ఉందో గుర్తించి, ఆ పథకానికి అధికంగా నిధులు విడుదల అయ్యేలా ఎస్టిమేట్స్ కమిటీ ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తుందని చెప్పారు. జిల్లా స్థాయి నుంచి వచ్చిన ఫీడ్ బ్యాక్ శాసనసభ వరకు చేరుతుందని, దాని ద్వారా జిల్లా అభివృద్ధికి అవసరమైన నిధుల మంజూరుకు మరింత అవకాశం ఏర్పడుతుందని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల వివరించారు. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ జోగేశ్వరరావు మీడియాతో మాట్లాడుతూ, జిల్లాలో బడ్జెట్ కేటాయింపులు, ఖర్చులపై సమగ్ర వివరాలతో బుక్‌లెట్ తయారు చేయడం పట్ల జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లను ప్రత్యేకంగా అభినందించారు. గత ప్రభుత్వ కాలంలో ఇచ్చిన బడ్జెట్ కేటాయింపులపై సమీక్ష నిర్వహించామని, అధికారులు పూర్తిస్థాయిలో బడ్జెట్‌ను ఖర్చు చేసినట్లు తెలిపారు. సమావేశంలో పలు సమస్యలను తమ దృష్టికి తీసుకువచ్చారని, పాఠశాల భవనాల పరిస్థితి సంతృప్తికరంగా లేదన్న అంశాన్ని స్పీకర్ దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వం పరిశీలించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలకు ప్రతి రూపాయి ఉపయోగపడేలా ఎక్కడ అవసరమో అక్కడే నిధులు ఖర్చు చేయాలని, పథకాల ద్వారా పేదలకు ఎంతమేర లాభం చేకూరుతోందో అధ్యయనం చేసి ప్రభుత్వానికి నివేదిస్తామని తెలిపారు. కమిటీ సభ్యులు, గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు మాట్లాడుతూ బడ్జెట్‌ను కేవలం ఖర్చు చేయడమే కాకుండా, ఆ ఖర్చుతో ప్రజలకు ఎంతమేర మేలు జరుగుతోందో కూడా అధికారులు అధ్యయనం చేయాలని సూచించారు. చివరి వ్యక్తి వరకు ప్రభుత్వ ఫలాలు చేరాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. అమలవుతున్న కార్యక్రమాల ద్వారా సమాజానికి వాస్తవ ప్రయోజనం కలగాలన్నారు. కమిటీ సభ్యులు, గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జరిగిన తప్పులు పునరావృతం కాకుండా అధికారులు బాధ్యతతో పనిచేయాలని సూచించారు. చేసిన ప్రతి ఖర్చుకు స్పష్టమైన లెక్కలు చూపాల్సి ఉంటుందన్నారు. అన్ని రంగాల్లో అనుభవం కలిగిన సభ్యులతో కూడిన ఈ ఎస్టిమేట్స్ కమిటీ రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తూ తప్పిదాలు జరగకుండా పర్యవేక్షణ చేస్తోందని తెలిపారు. హాస్పిటల్స్, పాఠశాల భవనాల పరిస్థితిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఎమ్మెల్సీ బల్లి కల్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ వెంకటగిరి నియోజకవర్గంలోని ఆల్తూరుపాడు రిజర్వాయర్‌కు, శిథిలావస్థకు చేరిన పాఠశాల భవనాల కూల్చివేతకు నిధులు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని కమిటీ సభ్యులను కోరారు. అలాగే అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులను పూర్తిచేయాలని సూచించారు. ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ గత 40 ఏళ్లుగా తమ నియోజకవర్గం నిర్లక్ష్యానికి గురవుతోందని, బడ్జెట్ కేటాయింపుల్లో ఉదయగిరికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. గండిపాలెం ప్రాజెక్టుకు అధిక నిధులు కేటాయించి మెట్టప్రాంత రైతులకు అండగా నిలవాలని, సాగునీటి రంగ అభివృద్ధికి నిధులు పెంచాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో విజయ్ కుమార్, డిఆర్‌డిఎ, డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్లు నాగరాజకుమారి, గంగాభవాని, ఇరిగేషన్ ఎస్ఈ దేశ్ నాయక్, జిల్లా వ్యవసాయాధికారి సత్యవాణి, ఉద్యానవన శాఖ అధికారి సుబ్బారెడ్డి, మత్స్య, పశుసంవర్ధక శాఖ జేడీలు రమేష్ నాయక్, శాంతి, డీఎంఅండ్ హెచ్‌వో సుజాతతో పాటు వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.



## వైభవంగా కపిలేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

తిరుపతి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్తప్రతినిధి: టిటిడి పరిధిలోని తిరుపతిలో కపిలేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 8 నుండి 17వ తేదీ వరకు అత్యంత వైభవంగా నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు టిటిడి జెఇఒ వి. వీరబ్రహ్మం చెప్పారు. కపిలేశ్వర స్వామివారి ఆలయంలో మంగళ వారం ఆయన అధికారులతో బ్రహ్మోత్సవ ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామివారి బ్రహ్మోత్సవాలకు ముందు నేడు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరుగనుందన్నారు. ఈనెల 15న మహాశివరాత్రి సందర్భంగా అధిక సంఖ్యలో విచ్చేసే భక్తులకు అన్న ప్రసాదాలు, బాదంపాలు నిరంతరాయంగా అందించాలన్నారు. భక్తులను ఆకట్టుకునేలా ఆధ్యాత్మిక భక్తి సంగీత కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆలయంలో పుష్కరిణిని పరిశుభ్రంగా ఉంచాలని, ఆకర్షణీయంగా రంగులు, రంగోలీ, విద్యుత్, పుష్పాలంకరణలు ఏర్పాటు చేయాలన్నారు. స్వామివారి వాహనాల మరమ్మత్తులు, పటిష్టంగా క్యూలైన్లు, తిరుపతి నగరంలోని ప్రధాన కూడళ్లలో ఆర్చ్ లు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చలువ పందిళ్లు, తాగునీరు, అన్నప్రసాదాలు అందించేందుకు వీలుగా సకాలంలో ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. పారిశుధ్యానికి పెద్దపీట వేస్తూ, అదనపు సిబ్బందిని ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో ఆలయ అర్చకులు, ఆలయ ప్రత్యేక అధికారి డి.ఫణికుమార్, రవాణా విభాగం జిఎం శేషారెడ్డి, గార్డెన్ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు, ఇఇ మల్లికార్జున్, అన్న ప్రసాదం డిప్యూటీ ఇఒ సెల్వం, ఆలయ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, అధికారులు పాల్గొన్నారు.

## కోవూరులో భారీ చోరీ

**- 58 సవర్ల బంగారు నగలు, 2.50 కిలోల వెండి**

**- 3.30 లక్షల నగదు అపహరణ**

కోవూరు, (నెల్లూరు), ఫిబ్రవరి 3 ప్రభాతవార్త : తాళాలు వేస్తే చాలు.. దొంగల పని హల్‌చల్‌గా మారింది. ఎక్కడ తాళాలు వేస్తే అక్కడే చోరీ చేయడం పరిపాటిగా ఈ గుర్తు తెలియని దొంగల బృందం ఎంచుకుంది. ఈ నేపథ్యంలో కోవూరులోని బుద్ధివారి వీధి ప్రాంతంలోని గొల్లవీధిలో సోమవారం భారీ చోరీ చోటు చేసుకుంది. ఈ ప్రాంతానికి చెందిన కొప్పోలు సుధాకర్ ఇంటికి తాళాలు వేసి నెల్లూరులోని సౌత్ రాజుపాలెంలోని బంధువుల ఇంటికి వెళ్లాడు. తీరా సోమవారం సాయంత్రం ఇంటికి వచ్చే సరికి ఇంటి తాళాలు తీసి బీరువా తెరిచి ఉండడం గమనించి వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. సమాచారం తెలుసుకున్న కోవూరు సీఐ వి. సుధాకర్‌రెడ్డి యుద్ధప్రాతిపదికన చోరీ జరిగిన ఇంటికి చేరుకున్నారు. ఈ సందర్భంగా క్లూస్ టీమ్ రావడంతో నిశిత పరిశీలన చేపట్టారు. ఈ మేరకు బాధితుడు సుధాకర్ కోవూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇంటి తాళాలు పగలగొట్టి బీరువాలో ఉన్న 58 సవర్లు బంగారు ఆభరణాలు, రెండున్నర కిలోల వెండి వస్తువులు, 3.30 లక్షల నగదు చోరీకి గురయ్యాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ సంఘటన గొల్లవీధి ప్రాంతంలో సంచాలనం కలిగించింది. ఇటీవల కాలంలో కోవూరు ప్రాంతంలో ప్రశాంతంగా ఎటువంటి చోరీలు జరిగిన దాఖలాలు లేవు. ప్రస్తుతం ఇంత పెద్ద మొత్తంలో సుమారు 1.5 కోట్ల మేరకు నగలు, వెండి వస్తువులు పోవడంతో బాధితులు తీవ్ర ఆవేదనలో ఉన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

## పది, ఇంటర్‌లో ప్రతి విద్యార్థి పాసవ్వాలి

# 100 శాతం ఉత్తీర్ణతే లక్ష్యం



● మంత్రి బాల వీరాంజనేయస్వామి ● వార్డెన్‌ల పనితీరు, పారిశుద్ధ్య నిర్వహణపై ఐవిఆర్ఎస్ ద్వారా అభిప్రాయాల సేకరణ

విజయవాడ, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త ప్రతినిధి: పది, ఇంటర్ పరీక్షల్లో సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో ప్రతి విద్యార్థి పాసవ్వాలని అన్ని హాస్టళ్లలో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా బాల వీరాంజనేయస్వామి అన్నారు. మంగళసోషల్ వెల్ఫేర్ డీడీలతో మంత్రి జూమ్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. పదో తరగతి, ఇంటర్ పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేసే అంశంపై మంత్రి సమీక్ష చేశారు. ముందుగా గత ఏడాది పరీక్ష ఫలితాలను జిల్లాల వారీగా జిల్లాల వారీగా మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అన్ని హాస్టల్స్ లో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి, అందుకనుగుణంగా యాక్షన్ ప్లాన్ రూపొందించి విద్యార్థులను సన్నద్ధం చేయాలి. విద్యార్థులు ఏ సబ్జెక్టులో వెనుకబడి ఉన్నారో గుర్తించి వారికి ట్యూటర్ల ద్వారా ప్రత్యేక శిక్షణ ఇవ్వాలి. విద్యార్థుల చేత రైజింగ్ స్టార్, షైనింగ్ స్టార్ పుస్తకాలు చదివించాలి.

విద్యార్థులకు వార్డెన్‌లు కెరీర్ గైడెన్స్ ఇవ్వాలి, ఎంసెట్, ఐఐటీ నీట్‌కి దరఖాస్తు చేయించాలి. తల్లిదండ్రులు లేని విద్యార్థులకు వేసవి సెలవుల్లోనూ ప్రతి జిల్లాలో ఒక చోట వసతి, భోజన సౌకర్యం కల్పించేందుకు చర్యలు చేపట్టాలి. మెనూ, వార్డెన్‌ల పనితీరు, పారిశుద్ధ్య నిర్వహణపై ఐవిఆర్ఎస్ ద్వారా విద్యార్థుల నుంచి అభిప్రాయాల సేకరిస్తున్నాం. విద్యార్థుల సంతృప్తి పెంపే లక్ష్యంగా వార్డెన్ల పనితీరు, పారిశుధ్య నిర్వహణ ఉండాలి. విద్యార్థుల ఆరోగ్యం భద్రతపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సాంఘిక సంక్షేమ హాస్టల్స్‌లో ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీ ద్వారా శానిటేషన్ వర్కర్స్ నియమిస్తున్నాం. అన్ని హాస్టల్లలో ఆర్వో ప్లాంట్లు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నాం. పీఎం అజయ్ కింద రాష్ట్రంలో 26 నూతన హాస్టళ్లు నిర్మిస్తున్నాం. నిర్మాణ పనుల్ని డీడీలు పర్యవేక్షించాలని మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి అధికారుల్ని ఆదేశించారు. ఈ సమీక్షలో సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టర్ బి. లావణ్య వేణి, అన్ని జిల్లాల డిప్యూటీ డైరెక్టర్లు పాల్గొన్నారు.

## ఎపిఎండిసికి మరో 6 బీచ్ శాండ్ లీజులు

విజయవాడ, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త ప్రతినిధి: ఏపీ ఖనిజాభివృద్ధి సంస్థకి దాదాపు ఐదు వేల హెక్టార్లలో మరో ఆరు బీచ్ శాండ్ లీజుల మంజూరుకు మార్గం సుగమమైంది. ఈ మేరకు అణు ఇంధన శాఖ తాజాగా కేంద్రానికి సిఫార్సు చేసింది. దీంతో శ్రీకాకుళం, తూర్పుగోదావరి, కృష్ణా జిల్లాల పరిధిలో ఆరు లీజులు ఏపీఎండీసీకి దక్కనున్నాయి. దీనికి కేంద్ర గనుల శాఖ ప్రాథమిక అనుమతి జారీ చేస్తే, రాష్ట్ర గనుల శాఖ ఏపీఎండీసీకి ఆ లీసులు మంజూరు చేసే ప్రక్రియ చేపడుతుంది. రాష్ట్రంలో శ్రీకాకుళం నుంచి కృష్ణా జిల్లా వరకు మొత్తం 16,604 హెక్టార్లలో 16 లీజుల మంజూరు కోసం గతం నుంచి ఏపీఎండీసీ ప్రయత్నాలు చేస్తోంది. వీటిలో 211 మిలియన్ టన్నుల బీచ్ శాండ్ నిల్వలు ఉంటాయని అంచనా వేస్తున్నారు. శ్రీకాకుళం జిల్లా గార మండలంలోని 909.85 హెక్టార్లలో రెండు లీజులు, విశాఖపట్నం జిల్లా భీమునిపట్నంలో 90.15 హెక్టార్లలో ఒక లీజు కలిపి వెయ్యి హెక్టార్లలో మూడు లీజులు ఏపీఎండీసీకి గతంలో మంజూరయ్యాయి. వీటిలో తవ్వకాలు మొదలుపెడితే మిగిలిన లీజులు మంజూరు చేస్తామని గతంలో కేంద్రం తెలిపింది. ఈ మూడు లీజులకు టెండర్లు పిలిచి, మైన్ డెవలపర్ అండ్ ఆపరేటర్ గుత్తేదారును ఎంపిక చేశారు. తవ్వకాఅలకు ముందస్తు ఏర్పాట్లు చేయడంతో పాటు వివిధద అనుమతులు తీసుకుంటున్నారు. దీంతో ఇప్పుడు కొత్తగా మరో ఆరు లీజులు ఇచ్చేందుకు సానుకూల నిర్ణయం వెలువడింది. దీంతో ఏపీఎండీసీకి మొత్తం 9 బీచ్‌శాండ్ లీజులు దక్కినట్లు అవుతుంది. బీచ్ శాండ్‌లో మోనజైట్, ఇల్లిమనైట్, రూటైల్, లుకోక్సెన్, జిర్కాన్, గార్నెట్ సిల్లిమనైట్ వంటి ఖనిజాలు ఉంటాయి. మోనజైట్‌లో అణుధార్మికత ఎక్కువగా ఉంటుంది. మిగిలిన ఖనిజాల్లో పరిమితంగా ఉంటుంది. బీచ్ శాండ్ తవ్వకాలు చేసి, వాటిలో ఆయా ఖనిజాలను వేరుచేసి, తర్వాత విలువ జోడించే ప్రక్రియ చేపడతారు. ఇప్పటికే మంజూరైన మూడులీజుల్లో తవ్వకాలు, ఖనిజాలను వేరుచేయడం వాటికి వాల్యూ యాడ్ చేయడం తదితరాల కోసం పిలిచిన టెండర్లను అదానీ గ్రూప్‌నకు చెందిన అల్లువియర్ హెవీ మినరల్స్ లిమిటెడ్ సంస్థ దక్కించుకుంది. ఈ సంస్థ తవ్వకాలు తదనంతర ప్రక్రియ చేపట్టి, ఆయా ఖనిజాల విక్రయాలు మొదలుపెడితే ఏపీఎండీసీకి ఏటా రూ.150 కోట్ల వరకు రాబడి వస్తుంది. ఇప్పుడు కొత్తగా మరో ఆరు లీజులకు కూడా టెండర్లు నిర్వహించి, తవ్వకాలు చేపడితే ఏపీఎండీసీ రాబడి భవిష్యత్తులో మరింత పెరగనుంది.

## బాబు, జగన్, పవన్ మోడీ తొత్తులే

### ఎపి పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి



శ్రీ సత్యసాయి జిల్లా, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో పాటు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, జగన్మోహన్ రెడ్డిలు సైతం మోడీకి తొత్తులుగా వ్యవహరిస్తున్నారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పిసిసి అధ్యక్షురాలు వైయస్.షర్మిల రెడ్డి తూర్పుర పట్టారు. మంగళవారం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పరిరక్షణ యాత్రలో భాగంగా శ్రీసత్యసాయి జిల్లా కొత్తచెరువు మండల కేంద్రంలోని నాలుగు రోడ్ల కూడలి నందు ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ఆమె ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2006 లో ఇదే అనంతపురం జిల్లా నుంచి ఉపాధి హామీ పథకాన్ని అప్పటి ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్ రెడ్డి ప్రారంభించారనీ గుర్తు చేశారు. ఈ పథకం వైయస్. రాజశేఖర్ రెడ్డి ఆలోచనల నుంచి పురుడు పోసుకున్న పథకం అన్నారు. మన్రేగా ను ప్రస్తుత బీజేపీ ప్రభుత్వం తొలగించి వి బి జి ఆర్ ఏ ఎం జి నీ ప్రవేశపెడుతున్నారని, అందులో ఎన్నో లోపాలు ఉన్నాయన్నారు. 100 రోజుల పాటు ఉపాధి హక్కును 125 రోజులు ఇస్తామని బుటకపు కబుర్లు చెబుతూనే, పనులు నిర్ణయాధికారాన్ని గ్రామసభల కు కాకుండా కాంట్రాక్టర్లకు సమర్పించుకుంటున్నారన్నారు. గ్రామానికి అవసరమైన పనులు చేసుకొనే హక్కు ఇక పై లేదనీ, కేంద్రం నోటిపై చేసిన పనులు చేయాలని చెబుతున్నారని, కాంట్రాక్టర్లకు లేబర్ ను సప్లై చేసేలా కొత్త చట్టం తెచ్చారనీ మండిపడ్డారు. మన్రేగా పథకంలో పని చేసే సమయం 6 గంటలుగా ఉంటే, ఇప్పుడు కొత్త చట్టం క్రింద 12 గంటలకు పెంచుతున్నారని ఆరోపించారు. చట్టాన్ని పూర్తిగా నీరుగార్చేందుకు రాష్ట్రాల మీద భారం మోపారనీ, రాష్ట్రాలు మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వక పోతే ఇక పథకం నిలిచి పోయినట్లే అన్నారు. ఇప్పటికే 11 లక్షల కోట్ల అప్పుల్లో ఉన్న రాష్ట్రంపై 5 వేల కోట్ల భారం పడుతుందన్నారు. ఈ చట్టం ద్వారా రాష్ట్రానికి ఎలా లాభమో చంద్రబాబు చెప్పాలన్నారు. గడచిన ఐదేళ్లలో 50 లక్షల ఉపాధి కార్డులు తొలగించారన్నారు. వేతనాలు నెలల తరబడి పెండింగ్ పెడుతున్నారనీ, రాష్ట్రంలో మన్రేగా పరిరక్షణ కి అందరూ కలసి రావాలనీ ఆమె పిలుపునిచ్చారు.

## పవన్‌ని విమర్శించినప్పుడు కాపు నేతలు ఏమయ్యారు?



తిరుపతి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్తప్రతినిధి: కాపు నేత ముసుగులో వైసిపి జెండాను మోస్తున్న అంబటి రాంబాబు కాపులను రెచ్చగొట్టి, వైసిపి చిల్లర రాజకీయాలకు వాడుకోవాలని చూస్తున్నారని జనసేన నేత కిరణ్‌రాయల్ మండిపడ్డారు. కాపులు తాగుబోతులు, మాంసం తిని నిద్రపోతారని.. రాజకీయాలకు పనికిరారని గతంలో అంబటి అవమానించలేదా?అని ప్రశ్నించారు. పవన్ కళ్యాణ్ భార్య బిడ్డలను, చిరంజీవిని వైసిపి నేతలు దూషించినప్పుడు అంబటి రాంబాబుకి కాపులు గుర్తురాలేదా అని ఎద్దేవాచేశారు. విశాఖలో పవన్ కళ్యాణ్ ని అడ్డుకుని, రోడ్డుపై పడుకోబెట్టినప్పుడు కాపుల పౌరుషం ఏమైందన్నారు. తిరుమల లడ్డూ వివాదాన్ని, అంబటి రాంబాబు రాసలీలలను పక్కదోవ పట్టించడానికే కుల రాజకీయాలను తెరపైకి తెచ్చారని మండిపడ్డారు. వైసిపి హయాంలో కాపులపై అక్రమ కేసులు పెట్టి, రౌడీషీట్లు తెరిచినప్పుడు అంబటి ఎక్కడ దాక్కున్నావంటూ వ్యంగ్యోక్తులు చేశాడు. అంబటి రాంబాబు ఒక కాపు నేత కాదు.. కాపుల పాలిట జోకర్ అని కిరణ్‌రాయల్ విమర్శించారు. తప్పు చేసిన వ్యక్తిని కులానికి ఆపాదించి వెనకేసుకురావడం అంబటి రాంబాబుకే చెల్లిందన్నాడు.



## బోజ్జనపల్లిలో భూ ఆక్రమణలు

### పట్టించుకోని రెవెన్యూ అధికారులు

రాపూరు(నెల్లూరు), ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: మండలంలోని బోజ్జనపల్లి పంచాయితీలోని రాపూరు నెల్లూరు ప్రధాన రహదారిలో వున్న పశుసంవర్ధక పాలిటెక్నిక్ కళాశాల పక్కనే వున్న ప్రభుత్వ భూమిలో ఆక్రమణలు ఏ మాత్రం ఆగడం లేదు. సోమవారం ఈ భూములలో మొక్కలు తీస్తుండగా గ్రామస్తులు అడ్డుకోని రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయడంతో అక్కడి నుండి వెళ్లిపోయిన కబ్జాదారులు, మంగళవారం తెల్లవారు జామున జెసిబిల సాయంతో ఈ భూములలో మొక్కలు తీసి చదును పెట్టారు. ఇదేమిటని ప్రశ్నిస్తే వారు అడిగిన వారిపై దౌర్జన్యాలకు దిగుతున్నట్లు గ్రామస్తులు వాపోతున్నారు. గత రెండు రోజులుగా ఈ భూ ఆక్రమణలు ప్రధాన రహదారి పక్కనే జరుగుతున్నప్పటికి రెవెన్యూ అధికారులు ఈ ఆక్రమణలపై పోలీసులకు ఫిర్యాదు కూడా చేయకపోవడంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రెవెన్యూ అధికారుల అండతోనే కబ్జాదారులు ఈ భూ ఆక్రమణ లకు పాల్పడుతున్నట్లు వాపోతున్నారు.

ఇప్పటికైనా జిల్లా రెవెన్యూ ఉన్నతా ధికారులు స్పందించి రాపూరు మండలంలో కోనసాగుతున్న భూ ఆక్రమణ లపై దృష్టి సారించి కబ్జాదారులపై చర్యలు తీసుకోవడంతో పాటు వారికి సహ కరిస్తున్న అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

మండలంలో ఇంకా అక్కడక్కడా కొద్దిపాటిగా మిగిలివున్న ప్రభుత్వ భూములను భూబకాసారుల నుండి కాపాడాలని వారు కోరుతున్నారు.


## విద్యార్థి నేతల కిడ్నాప్‌లో మోహన్‌బాబు, మంచు విష్ణును అరెస్టు చేయాలి



తిరుపతి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్తప్రతినిధి: విద్యార్థుల సమస్యల పరిష్కారానికి శాంతి యుతంగా నిరసన తెలిపేందుకు వెళుతున్న విద్యార్థిసంఘాల నేతలను అర్థాంతరంగా అపహరణ చేసి, వారిపై దాడికి పాల్పడిన వారిని అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని తిరుపతి నగర అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు డిమాండ్ చేశారు.

తిరుపతి సమీపంలోని ఎ,రంగంపేటలోని శ్రీవిద్యానికేతన్‌లో అనేక సమస్యలపై ఆందోళనలకు సిద్ధమైన ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అక్బర్, ఎన్సీయూ నాయకుడు వినోద్ లను ఆ విశ్వవిద్యాలయంకు చెందిన కొందరు బౌన్సర్లు జిల్లా కలెక్టరేట్ వద్దే దౌర్జన్యంగా కిడ్నాప్ చేసి తమ వాహనాల్లో తీసుకువెళ్లడాన్ని కాంగ్రెస్ పార్టీ తిరుపతి నగర అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు తీవ్రంగా ఖండించారు. సినిమా తరహాలో నిజజీవితంలో కూడా చట్టవ్యతిరేకమైన పనులు చేసి తప్పించుకోవచ్చని ఆ యూనివర్సిటీ వ్యవస్థాపకుడు మోహన్ బాబు, ఆయన కుమారుడు మంచు విష్ణు వ్యవహారం మారిందన్నారు. విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేసి తమ పబ్బం గడుపుకోవాలని చూడటం హేయమైన చర్య అన్నారు. తక్షణం దీనిపై పోలీసులు విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని, లోతైన విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

## బంగారు, వెండి ధరల హెచ్చుతగ్గులతో బంగారు దుకాణాలు బంద్



ఎమ్మిగనూరు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త: కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు పట్టణంలో బంగారు దుకాణాలను యాజమాన్యాలు బంద్ చేశాయి. ఇటీవల బంగారు, వెండి ధరల హెచ్చుతగ్గులతో వ్యాపారస్తులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఆన్ లైన్ ధరలకు, బంగారు సప్లై చేసే మధ్యవర్తులు ధరలకు తేడా అధికంగా ఉండటం ఆన్ లైన్ ధరలకు విక్రయిస్తే నష్టపోవడంతో పాటు కొద్ది రోజుల క్రితం హెచ్చు ధరల సమయంలో బంగారు కొనుగోలు చేసిన వినియోగదారులు పాత ధరకే వెనుక తీసుకోవాలని ఒత్తిడి తెస్తుండటం జరుగుతుంది. దీంతో ఏమి చేయాలో పాలుపోక కర్నూలు జిల్లా ఎమ్మిగనూరులో బంగారు, వెండి వ్యాపారస్తులు తమ దుకాణాలు బంద్ చేసుకున్నారు. ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ఇదిలా ఉండగా ఈ నెల 19 వ తేదీ నుండి పెళ్లిళ్ల సీజన్ మొదలు అవుతుండగా క్రయవిక్రయాలు ఎలా జరపాలో అర్థం కావడం లేదని వ్యాపారస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దుకాణాలను ఈ రోజు ఒక్క రోజే బంద్ చేయాలా..? లేదా బంగారు, వెండి ధరలు నియంత్రణలోకి వచ్చే దాక దుకాణాలు బంద్ చేయాలో యూనియన్ నాయకులు సమావేశమై నిర్ణయిస్తారని వ్యాపార యజమాన్యులు తెలిపారు.

## యువతకు ఉచిత జిఎస్టీ ఫైలింగ్ శిక్షణ

### స్వర్ణాంధ్ర పి4 ఫౌండేషన్, టాక్స్ బార్ అసోసియేషన్ మధ్య ఒప్పందం

విజయవాడ, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వ జీరో పావర్టీ పి-4 (పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్టనర్‌షిప్) చొరవలో భాగంగా, "బంగారు కుటుంబం పథకం కింద నిరుద్యోగ యువతకు ఉచిత జీఎస్టీ ఫైలింగ్ శిక్షణ అందించేందుకు స్వర్ణాంధ్ర పీ4 ఫౌండేషన్,. ఆంధ్రప్రదేశ్ టాక్స్ బార్ అసోసియేషన్ మధ్య మంగళవారం లైలా కాలేజ్ ఆడిటోరియం ఎదురుగా గల స్థానిక వెంకటేశ్వర కాలనీలో స్వర్ణాంధ్ర పి4 ఫౌండేషన్ కార్యాలయంలో అవగాహన ఒప్పందం కుదిరింది. ఈ భాగస్వామ్యం ద్వారా నిరుద్యోగ యువతను స్వయం ఉపాధి దిశగా ప్రోత్సహించేందుకు ప్రతి ఏటా ఉచిత శిక్షణ ఇవ్వాలని టాక్స్ బార్ అసోసియేషన్ లక్ష్యంగా పెట్టుకుంది. స్వర్ణాంధ్ర పీ4 ఫౌండేషన్ వైస్ ఛైర్మన్ చెరుకూరి కుటుంబరావు సమక్షంలో, ఫౌండేషన్ సీఈఓ జె. విజయలక్ష్మి, ఏపీ టాక్స్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ రామరాజు శ్రీనివాసరావు ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు.

ఈ సందర్భంగా స్వర్ణాంధ్ర పీ4 ఫౌండేషన్ వైస్ ఛైర్మన్ చెరుకూరి కుటుంబరావు మాట్లాడుతూ జీఎస్టీ ఫైలింగ్‌లో ఒక నెల రోజుల ఉచిత శిక్షణ ఉంటుందని, డిగ్రీ చదువుతున్న విద్యార్థులు లేదా గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన వారు ఈ శిక్షణకు అర్హులన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ మరియు ప్రైవేట్ కళాశాలల విద్యార్థులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందన్నారు. శిక్షణ విజయవంతంగా పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్లు అందజేస్తారని తెలిపారు. శిక్షణ పూర్తి చేసిన అభ్యర్థులు వివిధ వ్యాపార సంస్థలకు సంబంధించి నెలవారీ జీఎస్టీ రిటర్నులను ఫైల్ చేస్తూ స్వయం ఉపాధిని పొందవచ్చని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ టాక్స్ బార్ అసోసియేషన్ సెక్రటరీ సురేష్ కుమార్, ట్రెజరర్ ఫణి కుమార్, జీఎస్టీ ట్రైనర్ చక్ర రమణ, స్వర్ణాంధ్ర పి4 ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## బిసి హాస్టళ్ల మరమ్మతులకు రూ.20 కోట్లు

### ప్రభుత్వం ఉత్తర్వులు జారీ



విజయవాడ, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంలో వెనుకబడిన తరగతుల విద్యార్థులకు ఆరోగ్య, ఆహార భద్రతతో కూడిన విద్య అందించాలన్నది కూటమి ప్రభుత్వ లక్ష్యమని, దీనిలో భాగంగా బిసి హాస్టళ్ల మరమ్మతులకు రూ.20 కోట్లు మంజూరు చేశామని రాష్ట్ర బిసి, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత వెల్లడించారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసినట్లు తెలిపారు. రాజధాని అమరావతి రాష్ట్ర సచివాలయంలోని తన ఛాంబర్‌లో బిసి సంక్షేమ శాఖాధికారులతో మంత్రి సవిత మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. మరికొద్ది రోజుల్లో 2026-27 బడ్జెట్‌ను కూటమి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న నేపథ్యంలో ఈ సమావేశంలో బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన, చేపట్టబోతున్న పథకాలు, హాస్టళ్లు, గురుకులాల అభివృద్ధికి నిధులు రాబట్టడంపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, 202526కు సంబంధించి రూ.20 కోట్ల మేర సాస్కి నిధులను కూటమి ప్రభుత్వం మంజూరు చేసినట్లు వెల్లడించారు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను ప్రభుత్వం జారీచేసిందన్నారు. ఈ నిధులను రాష్ట్రంలో 238 హాస్టళ్లలో మరమ్మతులకు వినియోగించనున్నట్లు తెలిపారు. రెండు నెలల కిందట రూ.60 కోట్ల సాస్కి నిధులు విడుదల చేసిన విషయాన్ని మంత్రి సవిత గుర్తు చేశారు. ఈ ఏడాది విద్యా సంవత్సరం ప్రారంభంలోనూ రూ.25 కోట్లను హాస్టళ్ల మరమ్మతుల కోసం విడుదల చేశామని, ఇలా ఏడాదిలో రూ.105 కోట్లను హాస్టళ్లు, గురుకులాల అభివృద్ధికి వెచ్చించామన్నారు. బిసి హాస్టల్ విద్యార్థులకు ప్రభుత్వం సూచించిన మెనూ రుచికరంగా అందించాలనే ఉద్దేశంతో ఇటీవల కుక్‌లు, కమాటీలను నియమించామన్నారు. సన్న బియ్యంతో బిసి బిడ్డలకు రుచికరమైన భోజనం అందిస్తున్నామన్నారు. బిసి విద్యార్థులకు ఆహార, ఆరోగ్య భద్రతతో కూడిన విద్య అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సవిత స్పష్టంచేశారు.

**నేడు సిఎం చంద్రబాబుతో సమీక్షా సమావేశం**

రాబోయే బడ్జెట్ నేపథ్యంలో సీఎం చంద్రబాబుతో బిసి సంక్షేమ శాఖ పరిధిలో పథకాల అమలు, అభివృద్ధి పనులపై బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించనున్నట్లు మంత్రి సవిత తెలిపారు. ఈ సమావేశంలో బిసిల అభ్యున్నతికి అవసరమైన నిధులు రాబట్టడానికి కృషి చేయాలన్నారు.



# విబిసి క్రీడా అవార్డులకు హర్మన్, స్మృతి, దివ్య, సురుచి, జ్యోతి నామినేట్

**న్యూఢిల్లీ:** చారిత్రాత్మక మహిళల ప్రపంచ కప్ విజయంలో కీలక పాత్ర పోషించిన టీమిండియా కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్, డిప్యూటీ కెప్టెన్ స్మృతి మంధాన తోపాటు, చెస్ గ్రాండ్ మాస్టర్ దివ్య దేశ్‌ముఖ్ ప్రతిష్టాత్మక 2025 బిబిసి ఇండియన్ స్పోర్ట్స్ ఉమెన్ ఆఫ్ ది ఇయర్ అవార్డులకు నామినేట్ అయ్యారు. అలాగే పిస్టల్ షూటింగ్ సంచలనం సురుచి సింగ్, ట్రాక్ అండ్ ఫీల్డ్ అథ్లెట్ జ్యోతి యర్రాజీ మరో ప్రతిష్టాత్మక వార్షిక అవార్డుకు నామినేట్ అయ్యారు. కెప్టెన్ హర్మన్ గత నవంబర్‌లో తొలి ఐసీసీ మహిళల ప్రపంచ కప్ టైటిల్‌కు నడిపించింది. ఆమె ఆస్ట్రేలియాతో జరిగిన సెమీఫైనల్లో 339 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదిస్తూ 88 బంతుల్లో 89 పరుగులు చేసి జట్టు విజయంలో కీలకంగా వ్యవహరించింది. 29 ఏళ్ల ఎడమచేతి వాటం మంధాన అంతర్జాతీయ వన్డేలలో రెండవ అత్యధిక సెంచరీలు కలిగిన రికార్డు ఉంది. గత ఏడాది సెప్టెంబర్‌లో ఆమె ఆస్ట్రేలియాపై 50 బంతుల్లో సెంచరీ చేసింది. ఈ ఫార్మాట్‌లో అత్యంత వేగవంతమైన సెంచరీ చేసి విరాట్ కోహ్లీ రికార్డును బద్దలు కొట్టింది. అలాగే 20 ఏళ్ల చెస్ ప్లేయర్ దివ్య గత ఉమెన్స్ వరల్డ్ కప్ ఫైనల్స్‌లో, తొలి గ్రాండ్‌మాస్టర్ కోనేరు హంపిని ఓడించి సంచలన విజయం సాధించింది. ఇక ప్రపంచ కప్, ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లతో సహా అంతర్జాతీయ పోటీలలో స్థిరంగా పతకాలు గెలుచుకోవడం ద్వారా షూటర్ సురుచి 2024లో జాతీయ షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో 7 బంగారు పతకాలు గెలుచుకుని వార్తల్లో నిలిచింది. ఆమె 3 వ్యక్తిగత బంగారు పతకాలను గెలుచుకుంది. ఇక యర్రాజీ 2024 పారిస్ క్రీడలలో ఒలిపిక్స్ 100 మీటర్ల హార్డిల్స్‌కు అర్హత సాధించిన మొదటి భారతీయ మహిళగా ఆమె నిలిచింది.

## ప్రపంచ 18వ ర్యాంక్‌లోకి అనహాత్



**న్యూఢిల్లీ:** స్క్వాష్‌లో భారత్‌కు చెందిన టీనేజ్ అమ్మాయి అనహాత్ సింగ్ ప్రపంచ ర్యాంకింగ్స్ టాప్ 20లో చోటు సంపాదించుకుంది. ప్రొఫెషనల్ స్క్వాష్ అసోసియేషన్ (పిఎస్ఎ) మంగళవారం విడుదల చేసిన మహిళల సింగిల్స్ ర్యాంకింగ్స్‌లో 12స్థానాలుఎగబాకి కెరీర్‌లో అత్యుత్తమ ప్రపంచ ర్యాంక్ 19కి చేరుకుంది. అమెరికాలోని వాషింగ్టన్‌లో ఈ నెల 1న జరిగిన 2026 స్క్వాష్ ఆన్ ఫైర్ ఓపెన్‌లో ఆమె మొట్టమొదటి టైటిల్‌ను గెలుచుకున్న తర్వాత ఈ ఎత్తుకు ఎదిగింది. వాషింగ్టన్‌లో టైటిల్ గెలుచుకునే మార్గంలో ఆమె ఫైనల్‌లో ప్రపంచ 10వ ర్యాంక్ క్రీడాకారిణి, ఇంగ్లాండ్‌కు చెందిన టాప్ సీడ్ జార్జినా కెనెడ్డీని ఓడించింది. ఢిల్లీకి చెందిన 17 ఏళ్ల ఈమె ప్రస్తుతం 13 టోర్నమెంట్లలో 387 పాయింట్లు కలిగి ఉంది. మహిళల సింగిల్స్‌లో అత్యధిక ర్యాంక్ పొందిన భారతీయురాలుగా చరిత్ర సృష్టించింది. ఇదే విభాగంలో తదుపరి అత్యుత్తమ ర్యాంక్ పొందిన భారతీయుల్లో అనుభవజ్ఞురాలు జోష్నా చినప్ప ఈ ర్యాంకింగ్స్‌లో 74వ స్థానానికి చేరుకుంది.

ఎటిపి డబుల్స్ 20 వరల్డ్ ర్యాంకింగ్స్‌లో యూకీ భాంబ్రీ టేబుల్ టెన్నిస్ ర్యాంకింగ్స్‌లో భారత్‌కు చెందిన యుకీ భాంబ్రీ కెరీర్‌లో అత్యధికంగా 20వ స్థానానికి ఎగబాకాడు. రోహన్ బోపన్న తర్వాత టాప్ 20లోకి ప్రవేశించిన మొదటి భారతీయ పురుషుల డబుల్స్ ఆటగాడిగా నిలిచాడు. 33 ఏళ్ల అతను గతంలో 22వ ర్యాంక్ నుండి పైకి వెళ్లాడు. గత ఏడాది అతను దుబాయ్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్స్‌లో తన తొలి ఎటిపి 500 డబుల్స్ టైటిల్‌ను సాధించాడు. ఈ సీజన్ ప్రారంభంలో, భాంబ్రి భారతదేశంలో నంబర్ 1 డబుల్స్ స్థానానికి చేరుకున్నాడు.




# టి 20 హిస్టరీలో ప్లేయర్లు పరుగుల వర్షం

### టాప్ 5లో ఇద్దరు టీమిండియా స్టార్స్

**న్యూఢిల్లీ:** క్రికెట్ ప్రపంచంలో పొట్టి ఫార్మాట్ అంటేనే పరుగుల వర్షం కురవాల్సిందే. ముఖ్యంగా ఐసీసీ టీ20 ప్రపంచకప్ వేదికపై ప్రపంచ స్థాయి బౌలర్లను అడ్డుకుని, పరుగుల జోరు కనపరచాలంటే ఏ బ్యాటర్‌కైనా సవాలే. 2007 నుంచి మొదలైన ఈ టీ20 వరల్డ్‌కప్ మెగా టోర్నీలో ఎందరో దిగ్గజాలు తమదైన శైలిలో విరుచుకు పడి అత్యధిక పరుగులు చేశారు. ఇప్పటి వరకు ఉన్న లెక్కల ప్రకారం (ఫిబ్రవరి 2026 నాటికి), టీ20 ప్రపంచకప్‌లో అత్యధిక పరుగులు చేసిన ఐదుగురు ఆటగాళ్లలో ఇద్దరు టీమిండియాకు చెందినవారు ఉన్నారు. ఈ జాబితో రికార్డుల రారాజు విరాట్ కోహ్లీ అగ్రస్థానంలో ఉన్నాడు. 2012 నుంచి2024 వరకు అతడు 35 మ్యాచ్‌ల్లో అద్భుతమైన సగటుతో (58.72) ఈ పరుగులు సాధించాడు. 2014 ఎడిషన్‌లో కోహ్లీచేసిన 319 పరుగులు ఒకేప్రపంచకప్‌లో ఒకబ్యా టర్ చేసిన అత్యధిక పరుగులుగా రికార్డుసృష్టించాయి.ఈ జాబితాలో భారత మాజీ కెప్టెన్, హిట్‌మ్యాన్ రోహిత్‌శర్మ రెండో స్థానంలో నిలిచాడు. 2007 ప్రారంభ ఎడిషన్ నుంచి 2024 వరకు అన్ని ప్రపంచకప్‌లలో ఆడిన ఏకైక భారతీయ ఆటగాడు రోహిత్. ఓపెనర్‌గా జట్టుకు దూకుడైన ఆరంభాన్ని ఇవ్వడంలో ఆయన శైలేవేరు. శ్రీలంక బ్యాటర్ మహేళ జయవర్ధనే టీ20 ప్రపంచకప్‌లో 1,000 పరుగుల మైలురాయిని దాటిన తొలి ఆటగాడిగా నిలిచాడు. క్లాసిక్ షాట్లతో టీ20లలో కూడా పరుగులు సాధించవచ్చని ఆయన నిరూపించాడు. ప్రస్తుత తరంలో అత్యంత ప్రమాదకరమైన బ్యాటర్లలో జోస్ బట్లర్ ఒకరు. ఇంగ్లాండ్ కెప్టెన్‌గా జట్టుకు ప్రపంచకప్‌ను అందించడమే కాకుండా, వ్యక్తిగతంగా కూడా అద్భుతమైన గణాంకాలను కలిగి ఉన్నాడు. ప్రస్తుతం టాప్5లో ఉన్న ఏకైక యాక్టివ్ ప్లేయర్ ఇతనే కావడం విశేషం. ఆస్ట్రేలియా విధ్వంసకర ఓపెనర్ డేవిడ్ వార్నర్ ఈ జాబితాలో ఐదో స్థానంలో ఉన్నాడు. 2021లో ఆస్ట్రేలియా మొదటిసారి టీ20 ప్రపంచకప్ గెలవడంలో వార్నర్ కీలక పాత్ర పోషించాడు. ఎడమచేతి వాటం బ్యాటర్‌గా ప్రత్యర్థి బౌలర్లను ముప్పతిప్పలు పెట్టడంలో ఆయన సిద్ధహస్తుడు.

## భారత్ గెలుపు

### 38 రన్స్ తేడాతో అమెరికా ఓటమి

**న్యూఢిల్లీ:** అమెరికా ప్రపంచకప్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో ఆయుష్ బదోని సారథ్యంలోని భారత్ ఏ జట్టు38పరుగుల తేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ ఏ నిర్ణీత 20ఓవర్లలో 3వికెట్లకు 238 పరుగులు చేసింది. నారయణ్




జగదీషన్(55 బంతుల్లో 11 ఫోర్లు, 5 సిక్స్‌లతో 104) సెంచరీతో చెలరేగగా, కెప్టెన్ ఆయుష్ బదోని(26 బంతుల్లో6 ఫోర్లు, 4 సిక్స్‌లతో 60 నాటౌట్) హాఫ్ సెంచరీతో సత్తా చాటాడు. ఈ మ్యాచ్‌లో మూడో స్థానంలో బరిలోకి దిగిన తిలక్ వర్మ 24 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 38 పరుగులు చేశాడు. 158.33 స్ట్రైక్‌రేట్‌తో బ్యాటింగ్ చేశాడు. భారీ షాట్ ఆడే ప్రయత్నంలో క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. అమెరికా బౌలర్లలో అలీ ఖాన్, జస్‌దీప్ సింగ్, శుభమ్ రంజనే తలో వికెట్ తీసారు. అనంతరం అమెరికా 19.4 ఓవర్లలో 200 పరుగులకు ఆలౌటైంది. సంజయ్ కృష్ణమూర్తి(18 బంతుల్లో 2 ఫోర్లు, 4 సిక్స్‌లతో 41), ఆండ్రీస్ గౌస్(31 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్స్‌లతో 44) టాప్ స్కోరర్లుగా నిలిచారు. రవి బిష్ణోయ్(3/37) మూడు వికెట్లతో సత్తా చాటగా.. నమన్ ధీర్(2/6), ఖలీల్ అహ్మద్(2/25) రెండేసి వికెట్లు తీసారు. కాగా ఈ నెల 4న ముంబైలోని డివైపాటిల్ స్టేడియంలో భారత ప్రపంచకప్ జట్టు సౌతాఫ్రికా వరల్డ్ కప్ టీమ్‌తో వామప్ మ్యాచ్ ఆడనుంది. ఈ మ్యాచ్ తరఫున కూడా తిలక్ వర్మ బరిలోకి దిగే ఛాన్స్ ఉంది. తిలక్ వర్మ రాకతో భారత తుది జట్టులో సంజూ శాంసన్ అవకాశం కోల్పోనున్నాడు. న్యూజిలాండ్‌తో ఐదు టీ20ల సిరీస్‌లో ఇషాన్ కిషన్ సత్తా చాటడంతో సంజూ బెంచ్‌కే పరిమితం కావాల్సిన పరిస్థితి ఏర్పడింది.

## ఆసియా సెపక్‌టక్రా ఛాంపియన్‌షిప్.. భారత్ పురుషుల టీమ్‌కు స్వర్ణం

**న్యూఢిల్లీ:** పురుషుల క్వాడ్రంట్ ఫైనల్‌లో జపాన్‌ను ఓడించి ఆసియా సెపక్‌టక్రా ఛాంపియన్‌షిప్-2026లో భారత్ బంగారు పతకాన్ని గెలుచుకుంది. నగోయా సిటీ మిజుహపార్క్ జిమ్నాసియంలో మంగళవారం జరిగిన పురుషుల క్వాడ్రంట్ టైటిల్ పోరులో భారత్ 15-10, 12-15, 15-12 తేడాతో గెలిచింది. సెమీఫైనల్లో థాయిలాండ్‌ను వరుస సెట్లలో ఓడించడానికి ముందు, మలేషియా, దక్షి ణ కొరియాపై విజయాలతో గ్రూప్ బి లో అగ్రస్థానంలో నిలిచింది. ఈ విజయం భారతదేశం క్రీడలో ఇటీవలి పురోగతికి తోడ్పడుతుంది. ఇక మార్చి 2025లో పాట్నాలో జరిగిన అంతర్జాతీయ సెపక్టక్రా ఫెడరేషన్ ప్రపంచ కప్‌లో తొలిసారిగా పురుషుల రెగు (ముగ్గురు ఆటగాళ్ల జట్టు) స్వర్ణాన్ని గెలుచుకుంది. 2026 ఆసియా క్రీడలపై దృష్టి సారించే ముందు, భారతదేశం మే నెలలో మలేషియాలో జరిగే పురుషుల ఆసియా కప్ మరియు జూలైలో థాయిలాండ్‌లో జరిగే ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో పోటీపడుతుంది.



మళ్లీ రూ. 20 వేలు పెరిగిన కిలో వెండి

# తులం బంగారం రూ.6వేలు పెరుగుదల

వాణిజ్యం




**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3:** బంగారం, వెండిధరలు మరోసారి పెరిగాయి. అమెరికా ఫెడ్ ఛైర్మన్ నియామకం, ట్రేడ్‌డీల్‌లో సుంకాలు 18శాతానికి తగ్గిస్తామన్న ట్రంప్ ప్రకటనలతోబులియన్ మార్కెట్‌కళకళలాడింది. వీటి అవకాశంగా ఇన్వెస్టర్లు లాంగ్‌టర్మ్ లక్ష్యంగా కొనుగోళ్లకు దిగారు. అంతర్జాతీయ స్పాట్ మార్కెట్‌లో ఔన్స్ బంగారం 4887 డాలర్లవద్ద కొనసాగింద.ఇ వెండిధరలు కూడా 85.98 డాలర్లుగా ట్రేడ్ అయింది. దేశీయంగా కూడా రెండులోహాలపై ధరలు పెరిగాయి. పదిగ్రాముల పసిడి బంగారం రూ.1.56 లక్షలకు పైబడింది. కిలో వెండిధరలు కూడా రూ.2.74 లక్షలుగా నమోదయింది. ముందురోజు ధరలతోప ఓలిస్తే బంగారం సుమారు రూ.6 వేలు పెరిగితే వెండిదరలు కిలోకు రూ.20 వేలు పెరిగింది. కమోడిటీల ట్రేడింగ్ జరిగే ఎంసిఎక్స్‌లోనూ 10 గ్రాముల బంగారం ఏప్రిల్ కాంట్రాక్ట రూ.1.51 లక్షలవద్దట్రేడ్ అయితే కిలో వెండి రూ.2.60 లక్షలవద్ద కొనసాగింది. జియోజిత్ ఇన్వెస్ట్‌మెంట్స్ కమోడిటీ రీసెర్చ్ హెడ్ హారీష్ వి మాట్లాడుతూ గత వారం భారీ అమ్మకాల తర్వాత బంగారం, వెండి ధరలు స్థిరపడుతున్న సూచనలు కనిపిస్తున్నాయి. బులియన్ మార్కెట్‌కు మద్దతిచ్చే ఫండమెంటల్స్ ఇప్పటికీ బలంగానే ఉన్నాయని, ఇటీవల వచ్చిన దిద్దుబాటు ప్రధానంగా తాత్కాలిక కారణాల వల్లేనని ఆయన తెలిపారు. బంగారంతో పాటు వెండి ధరలు కూడా గణనీయంగా పెరిగాయి. మార్చి 2026 డెలివరీకి సంబంధించిన లీదిశ్రీ వెండి ధర 1 కిలోకు దాదాపు రూ.2.7 లక్షల స్థాయికి చేరుకుంది. ప్రస్తుతం వెండి రూ.2,67,890 వద్ద ట్రేడవుతుండగా, ఇది దాదాపు 13.4 శాతం లాభాన్ని సూచిస్తుంది. ఇంట్రాడేలో వెండి ధర రూ.2,69,654 గరిష్టాన్ని తాకింది. అంతర్జాతీయంగా స్పాట్ సిల్వర్ కూడా 11 శాతం కంటే ఎక్కువగా పెరిగింది.

## ఇండో యుఎస్ ట్రేడ్‌డీల్‌తో అదానీకి భారీ లాభం




**ముంబయి, ఫిబ్రవరి 3:** స్టాక్ మార్కెట్ ట్రేడింగ్‌లో మంగళవారం దిగ్గజ వ్యాపారవేత్త గౌతమ్ అదానీ నేతృత్వంలోని అదానీ గ్రూప్ షేర్లు దూసుకెళ్లాయి. ఒక్కరోజే 12 శాతం మేర పెరిగాయి. భారత్ అమెరికా మధ్య ట్రేడ్ అగ్రిమెంట్ ఖరారయిందన్న వార్తలతో భారత్‌పై విధించిన సుంకాలను 18 శాతానికి తగ్గిస్తామని అమెరికా ప్రకటించడం వంటివి స్టాక్ మార్కెట్లలో భారీ కొనుగోళ్లు జరిగాయి. దీనితో అదానీ గ్రూప్‌నకు కలిసొచ్చింది. అదానీ షేర్లను సైతం భారీగా కొనుగోలు చేశారు. నిఫ్టీ 50 బెంచ్‌మార్క్‌లో అదానీ ఎంటర్ ప్రైజెస్ టాప్ గెయినర్‌గా నిలిచింది. 12 శాతం మేర పెరిగి ఇంట్రాడే హై స్థాయి రూ.2,233.40 ని తాకింది. ఈ స్టాక్ 7.75 శాతం లాభంతో ట్రేడింగ్ మొదలు పెట్టగా ఆ తర్వాత దూసుకెళ్లింది. వరుసగా రెండో రోజు పెరిగింది. రెండు రోజుల్లో 14 శాతానికి పైగా పెరిగింది. అదానీ పోర్ట్స్ అండ్ స్పెషల్ ఎకనామిక్ జోన్ షేర్లు ఎన్ఎస్ఈలో 8.33 శాతం మేర లాభంతో రూ.1520 వద్ద ట్రేడవుతున్నాయి. గత రెండు సెషన్లలోనే 12 శాతం మేర లాభపడింది. బెంచ్ మార్క్ ఇండెక్స్‌లో అత్యధికంగా లాభపడిన స్టాక్స్‌లో ఇది ఒకటి. మరోవైపు అదానీ గ్రూప్ కంపెనీలైన అదానీ పవర్, అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ షేర్లలోనూ కొనుగోళ్ల మద్దతు కనిపించింది. బలమైన ఇంధన వాణిజ్య సంబంధాలు, లోతైన ద్వైపాక్షిఆర్థిక సంబంధాలు,మౌలిక సదుపాయాల అవకాశాల నుంచి ఈ గ్రూప్ సంస్థలు లాభం పొందవచ్చనే అంచనాల మధ్య షేర్లు రాణిస్తున్నట్లు మార్కెట్ విశ్లేషకులు అంచనా వేసారు. భారత్ అమెరికా ట్రేడ్ డీల్ ద్వారా లబ్ధిపొందే వాటిల్లో అదానీ గ్రూప్ కంపెనీలు సైతం ఉంటాయని గ్లోబల్ బ్రోకరేజీ సంస్థ జెఫరీస్ పేర్కొంది. అలాగే అదానీ పవర్, అదానీ పోర్ట్స్ ఈ డీల్ ద్వారా లబ్ధిపొందుతాయని దేశీయ బ్రోకరేజీ సంస్థ యాంటిక్యూ సూచించింది. బీఎస్ఈ సెన్సెక్స్ 5.14 శాతం మేర పెరిగి ఇంట్రాడే హై స్థాయి 85,871 ని తాకింది. నిఫ్టీ 1250 పాయింట్ల మేర పెరిగి 26,341 గరిష్ఠ స్థాయిని తాకింది.

## ఎల్ఐసిలో ప్రభుత్వ వాటాను తగ్గిస్తున్న దీపమ్




**ముంబయి, ఫిబ్రవరి 3:** ప్రభుత్వరంగంలోని జీవిత బీమా సంస్థ ఎల్ఐసికి 2026-27 ఆర్థిక సంవత్సరంలో ఎల్ఐసీ మలి విడత పబ్లిక్ ఆఫర్‌కు వస్తోందని ఇందుకోసం కసరత్తుజరుగుతోందని కేంద్ర ఆర్థిక సేవల కార్యదర్శి ఎం నాగరాజు వెల్లడించారు. ఎల్ఐసీలో ప్రభుత్వం తన వాటాను మరోసారి విక్రయించనుందని చెప్పొచ్చు. ప్రస్తుతం ఎల్ఐసీలో కేంద్ర ప్రభుత్వ వాటా ఏకంగా 96.5 శాతంగా ఉంది. గతంలో ఐపీఓ రూపంలో రాగా ఇప్పుడు ఎఫ్‌పీఓ రూపంలో రాబోతుందని చెప్పొచ్చు. ఇందులో భాగంగా ఇప్పటికే లిస్టింగ్ అయిన కంపెనీ కొత్తగా ఇన్వెస్టర్ల కోసం మళ్లీ షేర్లను జారీ చేస్తుందని చెప్పొచ్చు. 2022 మే నెలలో ఎల్ఐసీ.. తొలి పబ్లిక్ ఆఫర్ వచ్చింది. అప్పుడు ప్రభుత్వం ఎల్ఐసీలో సుమారు 3.5 శాతం వాటాను విక్రయించింది. ఇక్కడ ఐపీఓ కోసం ఎల్ఐసీ ఇష్యూ ధర సుమారు రూ. 902-949 రేంజ్‌లో ఉండగా ప్రభుత్వానికి సుమారు రూ. 21 వేలకోట్ల మేర నిధులు సమకూరాయి. ఇష్యూ ధరతో పోలిస్తే 5 శాతం వరకు తక్కువతో లిస్టింగ్ అయి తొలిరోజు రూ. 875 వద్ద ముగిసింది. తర్వాత కూడా పెద్దగా రాణించింది లేదు. ఎల్ఐసీలో ఇప్పటికే ప్రభుత్వ వాటాను తగ్గించమని పెట్టుబడులు, ప్రజా ఆస్తుల నిర్వహణ విభాగాన్ని (దీపమ్) కోరినట్లు నాగరాజు తెలిపారు. ఈ క్రమంలోనే మార్కెట్ పరిస్థితులు బాగానే ఉండి అన్ని అనుమతులు వస్తే గనుక వచ్చే ఆర్థిక సంవత్సరంలోనే ఈ ఎఫ్‌పీఓ ఉంటుందని తెలిపారు.

# మార్కెట్లకు ఇండో-యుఎస్ ట్రేడ్‌డీల్ సపోర్ట్

## ఒక్కరోజే రూ.12 లక్షలకోట్లు పెరిగిన ఇన్వెస్టర్ల సంపద

### అన్ని రంగాల షేర్లలో కొనుగోళ్ల జోరు..

**ముంబయి, ఫిబ్రవరి 3:** భారత్‌తో వాణిజ్య ఒప్పందానికి అంగీకరిస్తున్నామని అమెరికా అధ్యక్షుడు ప్రకటిండంతో మంగళవారం దేశీయ స్టాక్‌మార్కెట్లు భారీ లాభాలతో ప్రారంభమయ్యాయి. గ్లోబల్ పాజిటివ్ సంకేతాలు, ముఖ్యంగా భారత్-అమెరికా మధ్య కీలక వాణిజ్య ఒప్పందంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటన ఇన్వెస్టర్లలో భారీ ఉత్సాహాన్ని నింపింది. ఫలితంగా మార్కెట్లు ఓపెనింగ్ నుంచే బుల్ రన్‌లోకి దూసుకెళ్లాయి. ఇన్వెస్టర్లసంపదకు రెక్కలొచ్చాయి. బిఎస్ఇ విలువల్లో చూస్తే ఇన్వెస్టర్లకు రూ.12 లక్షలకోట్లు లాభంచేకూరింది. బిఎస్ఇలో లిస్ట్ అయిన కంపెనీ లమొత్తం విలువలురూ.12 లక్షలకోట్లుపెరిగి రూ.467.35 లక్షలకోట్లకు పెరిగింది. బీఎస్ఈ సెన్సెక్స్ 2, 072.67 పాయింట్ల లాభంతో 83,739.13 వద్ద ట్రేడవుతుండగా, నిఫ్టీ 639.15 పాయింట్లు పెరిగి 25,725.67 స్థాయిలో ముగిసింది. ఓపెనింగ్ సెషన్‌లోనే సెన్సెక్స్ 3,600 పాయింట్ల వరకూ ఎగబాకడం విశేషం. నిఫ్టీ 26,300 మార్క్‌ను తాకి రికార్డు స్థాయిని అందుకుంది. మార్కెట్ ప్రారంభం నుంచే అన్ని రంగాల్లో కొనుగోళ్లు జోరుగా కనిపించాయి. అమెరికా భారత్‌తో ట్రేడ్ డీల్‌కు అంగీకరిస్తున్నట్టు ట్రంప్ ప్రకటించడంతో పాటు, భారత్ ఉత్పత్తులపై ఉన్న ప్రతీకార సుంకాలను 50 శాతం నుంచి 18 శాతానికి తగ్గిస్తున్నట్టు వెల్లడించారు. రష్యా నుంచి చమురు కొనుగోళ్లపై



విధించిన అదనపు సుంకాలు ఈ తగ్గింపులో భాగం కావడంతో భారత ఎగుమతులకు పెద్ద ఊరట లభించనుంది. ఈ నిర్ణయం భారత ఆర్థిక వ్యవస్థకు గేమ్ చేంజర్‌గా మారుతుందని మార్కెట్ నిపుణులు అంచనా వేసారు. నిఫ్టీ సూచీలో అదానీ ఎంటర్‌ప్రైజెస్, అదానీ పోర్ట్స్, జియో ఫైనాన్షియల్, బజాజ్ ఫైనాన్స్, శ్రీరామ్ ఫైనాన్స్ షేర్లు మంచి లాభాలు నమోదు చేశాయి. బ్యాంకింగ్, రియాల్టీ, ఆటో, ఐటీ, మెటల్ రంగాల షేర్లలో భారీ కొనుగోళ్లు జరిగాయి. నిఫ్టీ బ్యాంక్ ఇండెక్స్ 2.5 శాతం పైగా ఎగబాకింది. ఐటీ సూచీ దాదాపు 5.8 శాతం పెరిగితే, ఆటో 5 శాతం, మెటల్ 3.8 శాతం, ఫార్మా 4.2 శాతం లాభపడింది. స్మాల్‌క్యాప్, మిడ్‌క్యాప్ సూచీలు కూడా 4 శాతం కంటే ఎక్కువగా పెరిగి విస్తృత ర్యాలీని సూచించాయి. జియోజిత్ ఇన్వెస్ట్‌మెంట్స్ చీఫ్ ఇన్వెస్ట్‌మెంట్ స్ట్రాటజిస్ట్ వీకే విజయకుమార్ మాట్లాడుతూ, ఈ ట్రేడ్ డీల్ భారత ఆర్థిక వ్యవస్థకు పెద్ద బూస్ట్ ఇస్తుందని చెప్పారు. బ్యాంకింగ్, ఎన్‌బీఎఫ్‌సీలు, టెలికాం, క్యాపిటల్ గూడ్స్, ఐటీ రంగాలు ముందంజలో ఉండొచ్చని అంచనా. రూపాయి మారకం విలువ కూడా బలపడింది. డాలర్‌తో పోలిస్తే నిన్న 91.49 వద్ద ముగిసిన రూపాయి నేడు 90.30 స్థాయికి చేరింది. విదేశీ ఇన్వెస్టర్లలో సానుకూల ధోరణులు పెరగడంతో కరెన్సీ మార్కెట్‌లో కూడా మెరుగైన ధోరణి కనిపిస్తోంది. అమెరికా మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగియగా, ఆసియా మార్కెట్లు కూడా అదే బాటలో పయనించాయి. జపాన్ నిక్కీ 3 శాతం, దక్షిణ కొరియా కోస్పి 4 శాతంగా పెరిగాయి. ఈ గ్లోబల్ సానుకూలత దేశీయ మార్కెట్లకు అదనపు మద్దతు ఇచ్చింది. భారత్-అమెరికా ట్రేడ్ ఒప్పందం మార్కెట్ సెంటిమెంట్‌ను పూర్తిగా మార్చేసింది. ఇన్వెస్టర్ల విశ్వాసం పెరగడంతో రాబోయే రోజుల్లో కూడా మార్కెట్లు కొత్త రికార్డులను సృష్టించే అవకాశాలు కనిపిస్తున్నాయి. బిఎస్ఇ పరంగాచూస్తే 3304 షేర్లుపెరిగి 981 షేర్లుమాత్రమే క్షీణించాయి. 151 షేర్లు స్థిరంగా కొనసాగాయి. ఎంసిఎక్స్‌లో పసిడి ఫ్యూచర్లు ఏప్రిల్ 2నాటి సెటిల్‌మెంట్లు 5.73శాతంపెరిగి రూ.1,52,235కి చేరాయి. గ్లోబల్ మార్కెట్‌లో ఔన్స్ బంగారం ధర 4921 డాలర్ల వద్ద ఉంది. కమోడిటీ మార్కెట్లలో బ్రెంట్ ముడిచమురు ఏప్రిల్‌నాటి సెటిల్‌మెంట్లలో 19 సెంట్లు క్షీణించి బ్యారెల్‌కు 66.11 డాలర్లుగా ట్రేడ్ అయింది. డాలరుతో పోలిస్తే గ్లోబల్ మార్కెట్లో రూపాయి మారకం విలువ సోమవారం 91.51గా ఉండగా ట్రేడ్ డీల్ తర్వాత ఒక్కరోజులోనే 1.36 బలపడింది. దీంతో ఈరోజు రూపాయి విలువ 90.26కు చేరింది. సెన్సెక్స్ 30 ఇండెక్స్‌లో టెక్ మహీంద్రా, బీఈఎల్ మినహా మిగిలిన అన్ని స్టాక్స్ లాభపడ్డాయి. అదానీ పోర్ట్స్ 9.12 శాతం పెరగగా బజాజ్ ఫైనాన్స్ 6.68 శాతం, ఇండిగో 5.51 శాతం, సన్ ఫార్మా 4.54 శాతం మేర లాభపడ్డాయి.

## రిలయన్స్‌సహా టాప్ 10 కంపెనీల మార్కెట్‌క్యాప్ భారీ ర్యాలీ!

**ముంబయి, ఫిబ్రవరి 3:** భారత్ అమెరికాలమధ్య వాణిజ్యడీల్ ఖరారయిందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వెల్లడించిన మరుసుటిరోజునుంచే భారీ కంపెనీలు షేర్లుపెరిగాయి, రిలయన్స్ చీఫ్ ముఖేష్ అంబానీకి కలిసి వచ్చింది. టాప్ 10 కంపెనీలలో రిలయన్స్ ఇండస్ట్రీస్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ షేర్లు 7 పెరిగాయి, ఇన్ఫోసిస్, టిసిఎస్ షేర్లు 5 కంటే ఎక్కువ లాభాలను పొందాయి. అలాగే ఎస్‌బిఐ కూడా 6 పెరిగింది. ప్రధాన కంపెనీల మొత్తం మార్కెట్ క్యాప్ ఒక్కరోజులోనే రూ.5.40 లక్షల కోట్లకు పైగా పెరిగింది. అలాగే ట్రేడింగ్ సెషన్‌లో సెన్సెక్స్ 4,200 పాయింట్లకు పైగా దూసుకువెళ్లింది. మంగళవారం ట్రేడింగ్ సెషన్‌లో రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు 7 శాతానికి పైగా పెరిగాయి. అలాగే కంపెనీ మార్కెట్ క్యాప్ రూ.1,33,768.49 కోట్లు పెరిగి రూ.20,14,985.17 కోట్లకు చేరుకుంది. ట్రేడింగ్ సెషన్‌లో హెచ్‌డిఎఫ్‌షి బ్యాంక్ షేర్లు దాదాపు 7 శాతం పెరిగాయి. బ్యాంక్ మార్కెట్ క్యాప్ రూ.96,488.38 కోట్లు పెరిగి, రూ.15,23,500.64 కోట్లకు చేరుకుంది. దేశంలోని అతిపెద్ద ఐటీ కంపెనీలలో ఒకటైన ఇన్ఫోసిస్ షేర్లు 6 శాతం పెరిగింది. కంపెనీ మార్కెట్ క్యాప్ రూ.41,068.96 కోట్లు పెరిగి, రూ.7,17,865.49 కోట్లకు చేరువ అయ్యింది. టీసీఎస్ షేర్లు 5.28శాతం పెరిగాయి. కంపెనీ మార్కెట్ క్యాప్ విలువ రూ.60,563.02 కోట్లు పెరిగి, రూ.12,07,172.33 కోట్లకు చేరుకుంది. ఐసిఐసిఐ బ్యాంక్ షేర్లు 4.72 శాతం పెరిగాయి. కంపెనీ మార్కెట్ క్యాప్ రూ.45,637.64 కోట్లు పెరిగి, రూ.10,12,898.08 కోట్లకు చేరువ అయ్యింది. ఎస్బీఐ షేర్లు




కూడా దాదాపు 6 శాతం మేర పెరిగాయి. కంపెనీ మార్కెట్ క్యాపిటలైజేషన్ విషయానికి వస్తే రూ.56,803.76 కోట్లు పెరిగి, రూ.10,05,948.20 కోట్లకు చేరుకుంది. దేశంలో అతిపెద్ద ఎఫ్ఎంసిజి కంపెనీ హిందుస్తాన్ యూనిలీవర్ షేర్లు దాదాపు 2 శాతం పెరిగి మార్కెట్ క్యాప్ రూ.10,291.21 కోట్ల పెరిగి మొత్తం విలువ రూ.5,63,807.91 కోట్లకు చేరుకుంది.

Print and Published by Gireesh Sangh, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at 11-37, Moramputi, Rajamahendravaram-533 103. Phone: 24 2460408. RNI No.64863/96, Editor: Damerla Sai Baba, Responsible for selection of News-under the PRB Act. Regd: No.H/SD/337/09-11 . Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.


తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
రాజమహేంద్రవరం బుధవారం 04 ఫిబ్రవరి 2026 I


# రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం

- అధికారనికి పోలీస్ యంత్రాంగం దాసోహం
- అంబటిపై దాడి సమయంలో పోలీసులు ప్రేక్షకపాత్ర
- మహిళలు, చిన్నారులు వృద్ధులపై దాడి చేయడం పిరికి పందాల చర్య
- వై ఎస్ ఆర్ పార్టీ అధికారం చేపట్టి లెక్కలు సరిచేస్తాం
- వైయస్సార్సీపియువజన విభాగం రీజనల్ కోఆర్డినేటర్ జక్కంపూడి గణేష్



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో** రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతుందని మాజీ మంత్రులు అంబటి రాంబాబు, జోగి రమేష్ ల ఇళ్లపై దాడికి పాల్పడడంతో పాటు హత్యాయత్నాలకు పాల్పడి టీడీపీ అరాచక పాలన సాగిస్తుందని వై ఎస్ ఆర్ యువజన విభాగం రీజనల్ కోఆర్డినేటర్ జక్కంపూడి గణేష్ అన్నారు. కూటమి ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని కాక రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తూ ప్రతిపక్ష నాయకులు, కార్యకర్తలపై దాడులకు పాల్పడుతూ, అరాచక శక్తులను ప్రేరేపించడం అరాచక శక్తులకు పోలీస్ యంత్రాంగం సహాయ సహకారాలు అందిస్తూ దేశంలోని పోలీసుల పనితీరు మిగిలిన రాష్ట్రాల కంటే అట్టడుగు స్థానానికి చేరిన చరిత్రను దక్కించుకుందని జక్కంపూడి ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి వరుస దాడులతో భయానక వాతావరణాన్ని సృష్టించి, ప్రతిపక్ష నాయకులు, కార్యకర్తలను భయాందోళనకు గురి చేయాలని చూస్తుందన్నారు. ప్రభుత్వ వ్యవస్థలు సమర్థవంతంగా పనిచేయడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సి ఉందని అటువంటిది పోలీస్ యంత్రాంగం అరాచక శక్తులకు సహకరించడం దారుణం అన్నారు. తెలుగుదేశం పార్టీ మూకలు అంబటిపై దాడి చేసి, ఆయన అంతమొందించేందుకు ప్రయత్నించి, అంబటి ఇంటిని కార్యాలయాన్ని ధ్వంసం చేసినప్పటికీ బాధితుడైన మాజీమంత్రి అంబటి రాంబాబును అరెస్ట్ చేయడం దేనికి సంకేతమని గణేష్ అన్నారు. బాహాటంగా కర్రలతో, రాళ్ల తో దాడికి పాల్పడిన వారికి పూర్తిస్థాయిలో పోలీసులు సహకరించడం అరాచకాన్ని ప్రోత్సహించడం కాదా అని ఆయన ప్రశ్నించారు. మాజీ మంత్రి జోగి రమేష్ ఇంటిపై దాడికి పాల్పడి పెట్రోల్ బాంబులతో ఆయన కుటుంబాన్ని అంతమొందించేందుకు ప్రయత్నించిన అరాచక శక్తుల విషయంలో పోలీసులు వ్యవహరించిన తీరు ఆక్షేపణీయమన్నారు. ఈ వ్యవహారంలో కోర్టులు ఎక్కడ మొట్టికాయలు వేస్తాయోనన్న భయంతో పోలీసులు 40 మందిపై కేసులు నమోదు చేసి 11 మందిని అరెస్టు చూపించి వారికి స్టేషన్ బెయిల్ ఇచ్చి పంపేయడంలో ప్రభుత్వ పెద్దల ప్రమేయం స్పష్టంగా తెలుస్తుందన్నారు. రాజకీయం చేయడం అంటే ఆడవాళ్ళపై, చిన్నపిల్లలపై, వృద్ధులపై దాడి చేయడం కాదని, అది మగతనం అనిపించుకోదని దమ్ముంటే తమలాంటి వారిపై దాడి చేస్తే, తన్నులు తినడానికి, ప్రతిఘటించి తన్నడానికి సిద్ధంగా ఉంటామన్నారు. కూటమి ప్రభుత్వం ప్రతిపక్ష వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని కట్టడిచేసేందుకు దాడులు, హత్యాయత్నాలకు, అక్రమ కేసులకు, అరెస్టులకు జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో నాయకుడి నుండి కార్యకర్త దాకా ఎవ్వరూ భయపడేది లేదని, వెనుకడుగు వేసే ప్రసక్తే లేదని జక్కంపూడి గణేష్ అన్నారు. కూటమి ప్రభుత్వ పెద్దల తీరును రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారన్నారని. రాష్ట్ర ప్రభుత్వ పెద్దల సూచనలు మేరకు రాచక శక్తులకు కాపు కాస్తూ... ప్రతిపక్ష నేతల అక్రమ అరెస్టులకు పాల్పడుతున్న అధికారులు తమను తాము సమర్థించుకునేందుకు పిల్లి మొగ్గలు వేస్తున్నారని జక్కంపూడి ఆరోపించారు. కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అక్రమ కేసులు, దాడులను ఎదుర్కొనేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, పరిస్థితులు కలకాలం ఇలా ఉండవని, అధికారం శాశ్వతం కాదని కూటమి ప్రభుత్వ పెద్దలు తెలుసుకోవాలని, తాము అధికారంలోకి వచ్చాక అందరి లెక్కలు సరి చేయడం జరుగుతుందని జక్కంపూడి గణేష్ హెచ్చరించారు.

## విద్యార్థుల ముంగిట్లో రవాణా సేవలు డీ.టీ.ఓ




**రామచంద్రపురం,ఫిబ్రవరి 03,(ప్రభాతవార్త):** లెర్నింగ్ లైసెన్స్ ఇచ్చే వినూత్న కార్యక్రమాన్ని రాష్ట్రంలో మొట్టమొదటి సారిగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం వి.ఎస్.ఎమ్ డిగ్రీ కళాశాలలో రవాణాశాఖ శ్రీకారం చుట్టింది.రహదారి భద్రత నేపథ్యంలో 18 సం నిండిన విద్యార్థుల సౌలభ్యం కొరకు వారు చదువుతున్న కళాశాలలోనే లెర్నింగ్ లైసెన్స్ కోసం స్లాట్ ఏర్పాటు చేసి,అవగాహనా తరగతులు నిర్వహించి తద్వారా లైసెన్సులు ఇవ్వనున్నారు.చాలామంది విద్యార్థులు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా మోటార్ బైక్ నడుపుతున్నారని అదేవిధంగా లెర్నింగ్ లైసెన్స్ టెస్ట్ నిమిత్తం కార్యాలయానికి వచ్చినపుడు తరగతులకు హాజరుకాలేక పోతున్నారన్న విషయాన్ని గ్రహించి, రవాణాశాఖ కాలేజీ యాజమాన్యం మరియు తల్లితండ్రుల సహకారంతో విద్యార్థుల ముంగిట్లో కళాశాలలో రవాణాశాఖ ఈ సౌలభ్యం కల్పించిందని జిల్లా రవాణాధికారి దేవిశెట్టి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలియచేశారు.స్థానిక మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో కాలేజీ యాజమాన్యం సహకారం ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు.మొదటిరోజు 50మంది విద్యార్థులకు లెర్నింగ్ లైసెన్స్ లు స్లాట్ బుక్ చేసి,టెస్ట్ ద్వారా లెర్నింగ్ లైసెన్స్ లు అందజేశామని డీ.టీ.ఓ తెలియచేశారు.త్వరలోనే జిల్లాలో అన్ని డిగ్రీ కళాశాలల్లో విద్యార్థులకు ఈ సౌలభ్యం ఏర్పాటు చేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమానికి విద్యార్థుల తల్లితండ్రులు నుంచి మంచి స్పందన రావడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు.

## రైతుల పంట రక్షణకు టాటా ర్యాలిస్ నూతన అడుగు
### ఫిప్లామ్ ప్రొడక్ట్ లాంచ్



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి3,(ప్రభాతవార్త).** దేశీయ వ్యవసాయ రంగంలో విశ్వసనీయమైన సంస్థగా పేరుగాంచిన టాటా ర్యాలిస్ ఇండియా లిమిటెడ్ రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని తన నూతన వ్యవసాయ ఉత్పత్తి “ఫిప్లామ్” ను అధికారికంగా మార్కెట్లోకి మంగళవారం విడుదల చేసింది. ఫిప్లామ్ ఒక ఆధునిక క్రిమిసంహారక ఉత్పత్తిగా, పంటలకు హానికరమైన పురుగుల నుంచి సమర్థవంతంగా రక్షించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఈ ఉత్పత్తి ద్వారా రైతులకు అధిక దిగుబడులు, మెరుగైన పంట నాణ్యత మరియు స్థిరమైన వ్యవసాయం సాధ్యమవుతుందని సంస్థ పేర్కొంది. ఈ సందర్భంగా టాటా ర్యాలిస్ ఇండియా లిమిటెడ్ హెడ్ ఫీల్డ్ మార్కెటింగ్ వై .రవి కృష్ణ మాట్లాడుతూ...“రైతుల ఆదాయం పెరగాలనే లక్ష్యంతో, పరిశోధన ఆధారిత మరియు నాణ్యమైన ఉత్పత్తులను అందిస్తున్నాం. ఫిప్లామ్ ఉత్పత్తి పంటల రక్షణలో ఒక కొత్త ప్రమాణాన్ని నెలకొల్పుతుంది” అని తెలిపారు. ఫిప్లామ్ ఉత్పత్తి వివిధ పంటలపై పరీక్షించబడినదిగా, సురక్షిత వినియోగానికి అనుకూలంగా రూపొందించబడింది. త్వరలోనే ఈ ఉత్పత్తి అన్ని ప్రధాన వ్యవసాయ మార్కెట్లలో అందుబాటులోకి రానుంది. టాటా ర్యాలిస్ సంస్థ రైతుల భాగస్వామిగా నిలుస్తూ, భవిష్యత్తులో కూడా వినూత్న వ్యవసాయ పరిష్కారాలను అందించేందుకు కట్టుబడి ఉందని ఈ సందర్భంగా అయన పేర్కొన్నారు. కార్యక్రమంలో టాటా ర్యాలిస్ ఇండియా లిమిటెడ్ తరుపున వెంకటరెడ్డి, డివిజినల్ సేల్స్ మేనేజర్ , నరసింహ నైక, మురళి కృష్ణ రీజినల్ సేల్స్ మేనేజర్స్, సేల్స్ మేనేజర్స్, ఇతర సిబ్బంది, గోదావరి జిల్లాల నుండి 150 మంది వరకు డీలర్లు పాల్గొన్నారు.

## దివాన్ చెరువు ప్రాంతంలో పులి సంచారం
### ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
### ఎమ్మెల్యే బత్తుల



**సీతానగరం, ఫిబ్రవరి 03, (ప్రభాత వార్త):** దివాన్ చెరువు వై-జంక్షన్ సమీపంలోని ఎస్పీపిసి కల్యాణ మండపం వద్ద మంగళవారం రాత్రి పెద్దపులి సంచరించినట్లు ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ తెలిపారు. ఈ నేపథ్యంలో స్థానిక ప్రజలు, పరిసర గ్రామాల వారు అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. ముఖ్యంగా రైతులు పొలాలకు వెళ్లేటప్పుడు ఒంటరిగా వెళ్లరాదని, పశువులను సురక్షిత ప్రాంతాల్లో ఉంచాలని సూచించారు. ప్రజలు అధికారులకు సహకరించి జాగ్రత్తగా ఉండాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.

## పర్వదినం సందర్భంగా పటిష్ట భద్రతా ఏర్పాట్లు జిల్లా ఎస్పీ రాహుల్ మీనా.



**అమలాపురం,ఫిబ్రవరి3,ప్రభాతవార్త** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా ముమ్మిడివరం పోలీస్ స్టేషన్ పరిధిలోని చెయ్యేరు – గున్నేపల్లె గ్రామంలో వెలసిన శ్రీ సత్తెమ్మ తల్లి అమ్మవారి జాతర ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో మంగళవారం పరిశీలించారు.ఈ సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన భద్రతా చర్యలు ట్రాఫిక్ క్రమబద్ధీకరణపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ?సత్తెమ్మ తల్లి జాతరకు వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చూడాలని అమలాపురం డిఎస్పి టి.ఎస్.ఆర్.కె. ప్రసాద్, ముమ్మిడివరం సి.ఐ మోహన్ కుమార్, ఎస్సై జ్వాలా సాగర్లకు ఎస్పీ సూచించారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఐ.పోలవరం మండలం మురుమల్లు శ్రీ వీరేశ్వర స్వామి వారి ఆలయం వద్ద భక్తుల సౌకర్యార్థం పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. భైరవపాలెం ఆలయం, కుండలేశ్వరం శివాలయం వద్ద భక్తుల రద్దీ అధికంగా ఉండే అవకాశం ఉన్నందున, ఐ.పోలవరం ఎస్సై రవీంద్ర బాబు, కాట్రేనికోన ఎస్సై అవినాష్లు అప్రమత్తంగా ఉండి బందోబస్తు పర్యవేక్షించాలని సూచించారు. మగసాల తిప్ప జల రవాణా భద్రతలో భక్తులు పడవలలో ప్రయాణించే సమయంలో ప్రమాదాలు జరగకుండా ఖచ్చితంగా లైఫ్ జాకెట్లు ధరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ప్రజా భద్రతే ప్రథమ ప్రాధాన్యతని పండుగలు, జాతరల సమయంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పోలీసు యంత్రాంగం నిరంతరం అందుబాటులో ఉంటుందని ఎస్పీ రాహుల్ మీనా వెల్లడించారు.?ఈ కార్యక్రమంలో అమలాపురం డిఎస్పి టి.ఎస్.ఆర్.కె. ప్రసాద్, ముమ్మిడివరం సర్కిల్ ఇన్స్పెక్టర్ మోహన్ కుమార్,సంబంధిత మండలాల ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కులం అడ్డం పెట్టుకుని మాట్లాడటం మానండి
### టిడిపి నేతలు ముత్యాల కంఠం శెట్టి



**కొత్తపేట, ఫిబ్రవరి 3,(ప్రభాతవార్త)** రాజకీయాలపై మాట్లాడండి అంతేగాని కులం అడ్డం పెట్టుకొని మాట్లాడకండి పద్మనాభ రెడ్డి గారూ అంటూ కొత్తపేటలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు ముత్యాల బాబ్జి సీనియర్ నాయకులు కంఠం శెట్టి శ్రీనివాసరావు లు హితవు పలికారు వైసీపీ నేత ముద్రగడ పద్మనాభరెడ్డి చంద్రబాబు నాయుడుపై ద్వేషంతోనే లేఖలు రాస్తున్నారని వారు ఆరోపించారు వైసీపీ నేతలకు మద్దతుగానే ముద్రగడకు కులం గుర్తుకొస్తుంది మరి పవన్ కళ్యాణ్ భార్యను తల్లిని అవమానించినప్పుడు ఆయనకు కులం గుర్తుకు రాదా అని ప్రశ్నించారు అసూయతో కాకుండా వాస్తవాలను గుర్తించి ఇకనైనా ముద్రగడ పద్మనాభ రెడ్డి తన వైఖరిని మార్చుకోవాలన్నారు రాష్ట్రంలో ప్రతి సమస్యను కులం కోణంలో చిత్రీకరించి కులవైశమ్యాలను రెచ్చగొట్టాలని వైసిపి చేస్తున్న పన్నాగంలో భాగంగానే ముద్రగడ పద్మనాభం చంద్రబాబు నాయుడు కి లేఖలు రాస్తుంటారనీ వారు ఆరోపించారు దేశంలో వివిధ రాష్ట్రాల్లో చంద్రబాబు నాయుడు కి వస్తున్న పేరు ప్రతిష్టలు చూసి అసూయతో ద్వేషంతో బాబు ఇమేజ్ ని దెబ్బతీయాలని పదేపదే ముద్రగడ లేఖలు రాస్తున్నారన్నారు ఆయన ఎన్ని లేఖలు రాసిన పద్మనాభ రెడ్డి ని ప్రజలు పట్టించుకునే పరిస్థితి లేదన్నారు సమావేశంలో టి డి పి బూత్ కన్వీనర్ నిమ్మకాయల చిన్నయ్య నాయుడు ముద్రగడ ఫణి ఉన్నారు

## ఊడిమూడిలో తృతీయ సప్తాహ మహోత్సవాలు



**కె. గంగవరం, ఫిబ్రవరి 3, (ప్రభాతవార్త):** గంగవరం మండలం ఊడిమూడి గ్రామంలో శ్రీ సీతా రామచంద్రస్వామి తృతీయ అఖండ రామనామ సప్తాహ మహోత్సవాలు గత గురువారం నుండి అంగరంగ వైభవంగా నిర్వహించబడుతున్నాయి. ఇందులో భాగంగా మంగళవారం యర్రంశెట్టి రాంబాబు లక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో కాండ్రేగుల శ్రీనివాస్ భజన బృందం వారిచే హనుమాన్ చాలీసా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సత్యం ఫౌండేషన్ అధినేత వాసంశెట్టి సత్యం, రామచంద్రపురం జనసేన పార్టీ నియోజకవర్గ సీనియర్ నాయకులు పోలిశెట్టి చంద్రశేఖర్, రోటరీ క్లబ్ చైర్మన్ తాడాలు బుజ్జి,ఊడిమూడి సొసైటీ అధ్యక్షులు గాలి మకరజ్యోతి వెంకటేష్ పాల్గొన్నారు. భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించగా ఆడవారికి జాకెట్ ముక్కలు పంచి పెట్టడం జరిగిందని, ఈ కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన శ్రీనివాస బాల భక్త సమాజం వారికి ,కమిటీ వారికి, యువతకు, గ్రామస్తులకు యర్రంశెట్టి రాంబాబు కృతజ్ఞతలు తెలియజేశారు. అధిక సంఖ్యలో మహిళలు, గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు, నాయకులు, అధికారులు పాల్గొని స్వామివాని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అలాగే ఈనెల 5వ తారీఖున జరగబోయే అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొని స్వామివారు దర్శనానంతరం తీర్థప్రసాదాలు స్వీకరించవలసిందిగా ఆలయ కమిటీ వారు కోరుతున్నారు.

## ఎమ్మెల్యే బండారు కృషితో ఆలయాల నిర్మాణానికి నిధులు మంజూరు
### 7 ఆలయాలు నిర్మాణానికి రూ 75 లక్షలు మంజూరు



**కొత్తపేట, ఫిబ్రవరి 3,(ప్రభాతవార్త)** ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కృషితో నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో శ్రీ రామాలయాల నిర్మాణానికి తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవాణి ట్రస్ట్ ద్వారా అందించే నిధులు మంజూరు అయ్యాయి మూడు మండలాల్లో 7 రామాలయాల నిర్మాణానికి గాను మొత్తం రూ75లక్షల నిధులు మంజూరు అయ్యాయన్నారు ఇందులో ఆత్రేయపురం మండలంలో రెండు గ్రామాలకు వద్దిపర్రులో శ్రీ రామాలయం నిర్మాణానికి రూ10 లక్షలు మెర్లపాలెంలో శ్రీ కోదండ రామాలయం నిర్మాణానికి రూ10 లక్షలు రావులపాలెం మండలంలో మూడు గ్రామాలకు గోపాలపురం శ్రీ రామాలయం నిర్మాణానికి రూ10 లక్షలు దేవరపల్లి( గెద్దం వారిపాలెం)లో శ్రీరామాలయం నిర్మాణానికి రూ10 లక్షలు లక్ష్మీపోలవరం బీసీ కాలనీలో శ్రీ కోదండ రామాలయం నిర్మాణానికి రూ15లక్షలు కొత్తపేట మండలంలో రెండు గ్రామాలకు గంటిలో శ్రీరామాలయం నిర్మాణానికి రూ10 లక్షల మద్దెల మెరక గ్రామం ఎస్సీ కాలనీలో శ్రీ రామాలయం నిర్మాణానికి రూ10 లక్షలు నిధులు మంజూరు అయ్యాయని ప్రకటనలో తెలిపారు

## రెండు ద్విచక్రవాహనాలు ఢీ ముగ్గురు మృతి



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి3,(ప్రభాతవార్త).** తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు రోడ్ కం రైల్వే బ్రిడ్జి పై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రెండు ద్విచక్రవాహనాలు ఢీకొనడంతోముగ్గురు వ్యక్తులు మృతి చెందారు.కొవ్వూరు నుండి పల్సర్ వాహనంపై ముగ్గురు యువకులు రాజమండ్రి వెళ్తూ ఎదురుగా వస్తున్న యాక్టివాహనాన్ని ఎదురెదురుగా ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. పల్సర్ వాహనంపై ఉన్న పోతుకుంట అక్షయ్ కుమార్ తండ్రి శివ (20) శ్రీనివాసపురం కొవ్వూరు, సగరపు సత్య కళ్యాణ్(సునీల్) తండ్రి పోసియ్య (20) రజక గాజుల వారి వీధి కొవ్వూరు,రాజమండ్రి నుంచి కొవ్వూరుకు వస్తున్న యాక్టివా వాహనంపై ఉన్న రాజమండ్రి కి చెందిన ఆవాల లక్ష్మీనారాయణ సంఘటన స్థలంలోనే మృతి చెందారు.గాయాలైన ఏడుకొండలను కొవ్వూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి పట్టణ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. సంఘటనా స్థలంలో మృతులు చల్లాచెదురుగా పడిపోయారు. సంఘటన చోటు బీతావహంగా నుంది. దీంతో బ్రిడ్జిపై ట్రాఫిక్ నిలిచిపోయింది.

## ప్రజా సంక్షేమ మే ప్రభుత్వ ధ్యేయం.: ఎమ్మెల్యే వరుపుల




**రౌతులపూడి, ఫిబ్రవరి 3, (ప్రభాతవార్త)**ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేయడమే ప్రభుత్వ ధ్యేయం అని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ తెలిపారు. మంగళ వారం రౌతు ల పూడి మండలంలో పలు కార్య క్రమాలలో ఆమె పాల్గొన్నారు.శంఖవరం నుంచి రౌతు ల పూడి రోడ్డు కి మూడున్నర కోట్ల రూపాయలు తో పునర్నిర్మాణానికి శంఖు స్థాపన చేశారు. తదనంతరం రౌతు ల పూడి జిల్లా పరిషత్ పాఠశాల వార్షికోత్సవ సభలో ఆమె పాల్గొని ప్రసంగించారు. చంద్రన్న పాలనలో విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని ప్రతీ ఒక్కరూ విద్యావంతులవాలని కోరారు. ఈ సందర్భంగా పాఠశాలలో మూడు అదనపు తరగతి గదులను ఆమె ప్రారంభించారు. తదనంతరం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో రామకృష్ణాపురం,వెంకటనగరం గ్రామాలకు సంబంధించి భూమి రీ సర్వే పూర్తిచేసిన రైతులకు భూమి హక్కు పాసు పుస్తకాలు పంపిణీ చేశారు. ప్రతీ రైతు సంతోషంగా ఉండాలని రైతే దేశానికి వెన్నుముక అని ఆమె అన్నారు. రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని రైతులకు తమ ప్రభుత్వం ఎల్లపుడు అండగా ఉంటుందని చెప్పారు. ఈ కార్య క్రమంలో మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు , తమరా ల సత్యనారాయణ,పైలా సాంబశివ, సత్రం చైర్మన్ సోమరౌతు చంద్రమౌళి. పందుల తాత రావు,తంతపురెడ్డిరమణ , అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## స్లోయిజ్ ల నిర్మాణంతో ముంపు సమస్యకు పరిష్కారం.



**మామిడికుదురు.ఫిబ్రవరి 03(ప్రభాతవార్త)** శిదిలావాస్తకు చేరిన అవుట్ ఫాల్ స్లోయిజ్ ల పునఃనిర్మాణంతో రైతులు ఎదుర్కొంటున్న ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ పేర్కొన్నారు.ఆదుర్రులో రూ.6.85 కోట్ల వ్యయంతో చేపట్టనున్న వాడబోదె,బచ్చులబంద మీడియం డ్రైనలపై పునఃనిర్మించనున్న అవుట్ ఫాల్ స్లోయిజ్ పనులకు ఎమ్మెల్యే మంగళవారం భూమి పూజ చేశారు.ఎన్ఆర్ ఈజిఎస్ నిధులు రూ.19 లక్షలతో అదే గ్రామంలో నిర్మించనున్న రెండు సీసీ రోడ్లు రూ.36లక్షలతో నిర్మించే ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్,పెదపట్నంలంక లో రూ.72 లక్షలతో నిర్మించే రెండు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ భవనాలు, రూ.9 లక్షలతో నిర్మించే సీసీ రోడ్డుకు కూడా శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమాల్లో ఏఎంసీ ఛైర్పర్సన్ పెనుమాల లక్ష్మి, సర్పంచ్లు బళ్ల శ్రీనివాస రావు,సుందరనీడి చిన్ని, అడబాల తాతకాపు ఎంపిటీసీ కొమ్ముల జంగమయ్య,నామన వెంకటేశ్వరరావు,మొల్లేటి శ్రీనివాస్ తోపాటు కూటమి నేతలు పాల్గొన్నారు.

## శ్రీ సత్యదేవ నర్సరీలో సందడి చేసిన హాలీవుడ్ చిత్ర నిర్మాతల బృందం.



**కడియం ,ఫిబ్రవరి 3 ( ప్రభాతవార్త)** నర్సరీ రంగపై రైతులు చేసిన కృషి మరియు నర్సరీ రంగం అభివృద్ధి చెందడంపై ఆస్కార్ అవార్డుల పర్యవేక్షణ కమిటీ సభ్యుడు, హాలీవుడ్ చిత్ర నిర్మాత డాన్ చోతో మరియు దక్షిణ కొరియా నుంచి వచ్చిన ఆయన మిత్ర బృందం ప్రశాంచించారు. కడియం మండలం కడియపులం గ్రామంలోఉన్న శ్రీ సత్యదేవ నర్సరీని మంగళవారం దక్షిణ కొరియా బృందం మరియు ఆస్కార్ అవార్డుల పర్యవేక్షణ కమిటీ సభ్యులు సందర్శించింది. వారిని శ్రీ సత్య దేవా నర్సులు అధినేత పుల్ల పెద్ద సత్యనారాయణ అరుదైన మొక్కలు ఇచ్చి ఆహ్వానం పలికారు. అనంతరం వారు నర్సరీ అందాలను,నర్సరీలో సాగుతున్న వివిధ రకాల మొక్కల పెంపకం, నర్సరీ నిర్వహణ తదితర అంశాలపై పెద్ద సత్యనారాయణను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పుల్లా చిన సత్యనారాయణ, పుల్లా రామకృష్ణ, మెర్ల కృష్ణమూర్తి, చెక్కపల్లి పుల్లారావు, చెక్కపల్లి వీరవెంకట్రావు పాల్గొన్నారు. అలాగే నర్సరీ అసోసియేషన్ సభ్యులు రత్నం బాబ్జీ, గాజుల రత్తయ్య, తాడాల నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## టి టీ డి లడ్డుపై అసత్య ఆరోపణలు



**పి గన్నవరం ఫిబ్రవరి 3 (ప్రభాతవార్త)** చంద్రబాబు తప్పుడు ఆరోపణలు మానుకోవాలి. వైసీపీ కో ఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాస్. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి గన్నవరం నియోజకవర్గం లో కో ఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో తిరుమల లడ్డూపై ముఖ్యమంత్రి చంద్రబాబు అసత్య ఆరోపణలు చేశారంటూ మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఏర్పడిన సిట్ నివేదిక ఆధారంగా బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ పి గన్నవరం ఎస్ ఐ శివకృష్ణకు వినతిపత్రం అందజేశారు. కోట్లాది మంది ఆరాధ్య దైవమైన వేంకటేశ్వరస్వామి ప్రసాదంపై అపవాదు వేయడం దారుణమని ఆయన మండిపడ్డారు.అలాగే కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక ఇచ్చిన హామీలు మరిచారాని సూపర్ సిక్స్ అమలు చేయడం లో కూటమి ప్రభుత్వం విఫలమయిందని అన్నారు. మాజీ మంత్రులు అంబటిరాంబాబు జోగి రమేష్ ల ఇంటిపై దాడిని తీవ్రంగా ఖండించారు. వైసీపీ నాయకుల పై టీడీపీ దౌర్జన్యాలు మానుకోవాలని గన్నవరపు హెచ్చరించారు

## రేషన్ బియ్యాన్ని పట్టుకున్న పోలీసులు



**యు.కొత్తపల్లి, ఫిబ్రవరి 3 (ప్రభాతవార్త) :** ప్రభుత్వ చౌకధరల దుకాణాల ద్వారా పేదలకు పంపిణీ చేసే 1780కేజీల బియ్యాన్ని పట్టుకున్నట్లు మంగళవారం పోలీసులు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని రమణక్కపేటలో ఒక పాక ఇంటిలో అక్రమంగా బియ్యం నిల్వ ఉన్నాయన్న సమాచారం రావడంతో ఎస్సై వెంకటేష్ తన సిబ్బందితో దాడి పట్టుకున్నారు. గొల్లప్రోలు మండల దుర్గాడ గ్రామానికి చెందిన గొల్లపల్లి శ్రీనివాస్ చెందినవిగా గుర్తించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. పట్టుకున్న బియ్యాన్ని పిఠాపురం పౌరసరఫరాల గోదాముకు తరలించినట్లు తెలియజేయసారు.

## కొత్తపేట సబ్ డివిజన్ పరిధిలో సెక్షన్ 30 అమలు
### అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు డీఎస్పీ మురళీమోహన్



**కొత్త పేట, ఫిబ్రవరి 3, (ప్రభాతవార్త)** జిల్లాలోని కొత్తపేట డివిజన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ నిమిత్తం సెక్షన్ 30 అమలు చేస్తున్నట్లు కొత్తపేట డిఎస్పి సుంకర మురళీమోహన్ అన్నారు ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి 28వ తేదీ వరకు పోలీస్ యాక్ట్ అమల్లో ఉంటుందని డిఎస్పి తెలిపారు ఈ ఉత్తర్వులు ప్రకారం సబ్ డివిజన్ పరిధిలోని కొత్తపేట ఆత్రేయపురం ఆలమూరు రావులపాలెం అయినవిల్లి అంబాజీపేట పి గన్నవరం నగరం రాజోలు మలికిపురం పోలీస్ స్టేషన్ల వ్యాప్తంగా ఎటువంటి సభలు సమావేశాలు ర్యాలీలు లేదా ఊరేగింపులు నిర్వహించాలన్న ముందస్తుగా ఎస్ డి పి ఓ వద్ద అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు ప్రభుత్వం నిబంధనలు అతిక్రమించి అనుమతి లేకుండా కార్యక్రమాలు నిర్వహిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని డిఎస్పి మురళీమోహన్ హెచ్చరించారు ప్రజలు వివిధ సంఘాలు నాయకులు శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసు యంత్రాంగానికి సహకరించాలని ఆయన కోరారు

# వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు
# అలవర్చుకోవాలి.. ఏఓ ధర్మప్రసాద్



**అంబాజీపేట,ఫిబ్రవరి 3, (ప్రభాతవార్త):** వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు అలవర్చుకోవాలని, వరి చేల్లో డ్రోన్ సాయంతో పురుగుల మందులను పిచికారి చేయడం వలన ఖర్చు,సమయం ఆదా అవుతాయే కాకుండా అధిక దిగుబడులు సాధించవచ్చని మండల వ్యవసాయాధికారి కె.ధర్మప్రసాద్ అన్నారు. మండలంలోని ముక్కామలలో ప్రకృతి వ్యవసాయం సాగు, పొలం పిలుపొంది కార్యక్రమాన్ని ప్రకృతి వ్యవసాయ ఎంటీ పి.నాగేశ్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఓ ధర్మప్రసాద్ మాట్లాడుతూ డ్రోన్ తో పురుగుల మందులను స్ప్రే చేయడం వల్ల సంపూర్ణంగా వెదజల్లుతుందన్నారు. ప్రకృతి వ్యవసాయం సాగు చేయడం వల్ల సంపూర్ణ,ఆరోగ్యకరమైన పంటలను పండిచవచ్చన్నారు. అంతేకాకుండా భూమికి బలం చేకూరుతుందన్నారు. ప్రస్తుత వాతావరణ మార్పుల కారణంగా వరి చేల్లో అక్కడక్కడ అగ్గి తెగులు కనిపిస్తున్నాయని, దీని నివారణకు ఎకరాకు 1.5 లీటర్ల మారేడు పత్ర కషాయంలో ఏడు లీటర్లు నీటిని, ఒకలీటర్ల ఆవు మూత్రం కలిపి పిచికారి చేయాలన్నారు. అనంతరం డ్రోన్ సాయంతో పిచికారి చేసే విధానాన్ని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ పి. జాబేజ్ శాస్త్రి, రైతులు కొప్పిశెట్టి ఆనంద వెంకట ప్రసాద్, ఏసీఆర్పీలు కె.మల్లేశ్వరి, ఎం.సరిత, శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

## పాముకాటుకు గురైన వ్యక్తికి సకాలంలో చికిత్స..

**అంబాజీపేట,ఫిబ్రవరి 3, (ప్రభాతవార్త):** పాముకాటుకు గురైన వ్యక్తికి సకాలంలో వైద్య చికిత్స అందించడం వలన ఆరోగ్యంగా కోలుకుంటున్నాడని తొండవరం గ్రామ సర్పంచ్ పేరాబత్తుల రామలింగరాజు (దొరబాబు) తెలిపారు. దీనికి సంబంధించి ఆయన తెలిపిన వివరాల ప్రకారం తొండవరం గ్రామంలోని ఒక వ్యవసాయ క్షేత్రంలో పొలం పనులు చేస్తుండగా మండ శ్రీనివాసుకు తాసుపాము కాటేసిందన్నారు. స్థానికులు, బంధువుల సహాయంతో పాముకాటుకు గురైన వ్యక్తిని సర్పంచ్ దొరబాబు సకాలంలో ఆసుపత్రికి తరలించి వైద్య చికిత్స చేయించారు. బాధితునికి వైద్య చికిత్స అవసరమైన ఖర్చును సర్పంచ్ దొరబాబు సోదరుడు పేరాబత్తుల పెద సుబ్బరాజు సమకూర్చారని తెలిపారు. బాధితుడు ఆరోగ్యవంతంగా కోలుకుంటున్నాడని సర్పంచ్ దొరబాబు తెలిపారు.

## రక్తదానం మరొకరికి ప్రాణదానం..



**అంబాజీపేట, ఫిబ్రవరి 3, (ప్రభాతవార్త):** రక్తదానంతో ఎందరో ప్రాణాలు కాపాడవచ్చని,రక్తదానంకు మించిన దానం మరొకటి లేదని యోగా గురువు ఆకుల శ్రీనివాస్ అన్నారు. కొత్తపేట నియోజకవర్గం వానపల్లి గ్రామానికి చెందిన చిట్టూరి ఆదినారాయణ కుమార్తు దుర్గారావు, కోడలు నందిని లు హైదరాబాదులో నివాసం ఉంటున్నారు. నందిని అనారోగ్యానికి గురై హైదరాబాదు కోటి ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆమెకు ఏ బి నెగిటివ్ ప్లేట్లెట్స్ బ్లడ్ అవసరం రావడంతో అంబాజీపేట చెందిన యోగాశ్రమం,ఫిజియోథెరపీ హాస్పిటల్స్ అధినారాయణ సంప్రదించడంతో ఇద్దరు వ్యక్తులను తీసుకొని యోగాశ్రమ గురువు శ్రీనివాస్ హైదరాబాద్ వెళ్లారు.అదికి గ్రామానికి చెందిన బుద్ధరాజు వినాయక సుబ్రహ్మణ్య శర్మ, ఎస్.లక్ష్మీ రాజులు నందినికి అవసరమైన రక్తాన్ని ఇచ్చారు. అత్యవసర పరిస్థితుల్లో వైద్యం కోసం రక్తం అవసరమైన వారికి ఎంత దూరమైనా వెళ్లి రక్తదానం చేస్తామని, మా సహాయంతో బాధితులు ఆరోగ్యంగా కోలుకుంటే మాధవ సేవగా భావిస్తామని యోగా గురువు శ్రీనివాస్ తెలిపారు.

## జొన్నలంక శెట్టిబలిజ విరాళం రూ. 1,01,116



**పి గన్నవరం ఫిబ్రవరి 3 (ప్రభాతవార్త)** శ్రీ మహాలక్ష్మి అమ్మవారి ఆలయ పునః నిర్మాణానికి వ్యక్తిగత, కుటుంబ విరాళాలే కోటి దాటింది. వీటికి తోడు సాంప్రదాయంగా దశాబ్దాలు తరబడి ప్రతిపేట అమ్మవారికి నిర్వహిస్తున్న "సేవలు" వారు సైతం అమ్మవారు ఆలయ పునః నిర్మాణానికి విరాళాలు ఇస్తుండటంతో విరాళాల జోరు మరింత ఊపు అందుకుంది. ఇప్పటికే పల్లంశెట్టివారి సేవ తరఫున లక్ష దాటి విరాళం ఇచ్చారు. ఈరోజు జొన్నలంక శెట్టిబలిజ వారి సేవ వారు లక్ష దాటి విరాళం ఇచ్చారు. దీంతో మిగిలిన సేవల వారు కూడా తమ సేవ తరఫున విరాళాలు ఇవ్వడానికి సిద్ధపడుతున్నారు. లంకల గన్నవరం గ్రామానికి చెందిన జొన్నలంక శెట్టిబలిజ వారి సేవ కు చెందిన సభ్యులు మంగళవారం ఉదయం శ్రీ మహాలక్ష్మి అమ్మవారి ఆలయాన్ని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మన గ్రామ దేవత మహాలక్ష్మి అమ్మవారి ఆలయ పునః నిర్మాణ నిమిత్తం 1,01,116 రూపాయల విరాలని కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారి సేవకు సంబంధించిన నాయకులను కమిటీ సభ్యులు సత్కరించి, అమ్మవారి చిత్రపటం ను అందజేయడం జరిగింది. జొన్నలంక శెట్టిబలిజ సేవ సభ్యులు ఆర్థికంగా అంత బలువుపేతంగా లేనప్పటికీ అమ్మవారికి లక్ష రూపాయలు దాటి విరాళం ఇవ్వడం అభినందనీయమని ఈ సందర్భంగా గ్రామస్తులు కొనియాడారు. అదేవిధంగా సేవ సభ్యులకు సహకరించిన శ్రీరామ శెట్టిబలిజ యువజన సంఘం సభ్యులకు అభినందనలు తెలిపారు. జొన్నలంక శెట్టిబలిజ సేవ సభ్యులకు అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుతూ, ఆలయ పున్న నిర్మాణంలో భాగస్వాములు అయినందుకు సేవ సభ్యులకు కమిటీ సభ్యులు ధన్యవాదములు తెలిపారు.

## పాము కాటుకు గుర్రై రైతు మృతి

**అయినవిల్లి ఫిబ్రవరి 3 ప్రభాతవార్త** పాము కాటు గుర్రై రైతు మృతి చెందిన ఉదంతం ఇది అయినవిల్లి గ్రామానికి చెందిన గండి కృష్ణ (55) అనే రైతు యధావిధిగా తన వ్యవసాయ పనులకు మంగళవారం ఉదయం అయినవిల్లి లంక గ్రామంలోకి వెళ్లడం జరిగింది అతని పొలంలో అరటి తోటలో నెక్కి ఉన్న పాము కాటు వేయడంతో అతన్ని హుటాహుటీన ఆస్పత్రికి తరలించారు కొంతసేపటికి చికిత్స పొందుతూ అతను మృతి చెందాడు కృష్ణ మృతి చెందడంతో అతని కుటుంబం తీవ్ర శోకసముద్రంలో మునిగిపోయింది

## పెదపట్నంలంక రామాలయంలో లక్ష తులసి పూజ



**మామిడికుదురు.ఫిబ్రవరి 03(ప్రభాతవార్త)** మాఘమాసం బహుళ విదియ సందర్భంగా పెదపట్నంలంక శ్రీసీతారామాంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం లక్ష తులసి పూజ వైభవంగా నిర్వహించారు. అర్చకులు ఖండవల్లి మురళీ కృష్ణమాచార్యులు,నేదునూరి గోపాలం ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు వాడపల్లి శేషాచార్యులు పర్యవేక్షణలో విశ్వక్సేన పూజ,పుణ్యాహవచనం,వేద మంత్రోచారణల నడుమ స్వామి వారికి లక్ష తులసి పూజ ఘనంగా జరిపించారు. పూజల అనంతరం స్వామి వారికి చేసిన చందన అలంకారం విశేషంగా ఆకట్టుకుంది. అధిక సంఖ్యలో భక్తులు ఈ పూజల్లో పాల్గొని స్వామి,అమ్మవార్లను దర్శించుకుని అర్చకుల నుంచి ఆశీర్వచనం అందుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

# మాజీ మంత్రుల అరెస్టులు దాడులతో
# వేడెక్కుతున్న రాజకీయం

**అయినవిల్లి ఫిబ్రవరి 3 ప్రభాతవార్త** సీనియర్ నాయకులు మాజీ మంత్రి అంబటి రాంబాబు మరియు జోగి రమేష్ ఇళ్లపై దాడులు అరెస్టులతో రాష్ట్రంలోని వాతావరణం వేడెక్కింది తెలుగుదేశం వైసిపి నాయకులు పరస్పర విమర్శలకు దిగుతూ విమర్శ ప్రతిమర్శలు చేస్తున్నారు ఈ దాడులు కారణంగా రాష్ట్రంలో కుల రాజకీయాలు వేడెక్కుతున్నాయి ఆయా వర్గాలను రాజకీయాల్లోకి లాగే ప్రయత్నాలు జరుగుతున్నాయి రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపుతప్పే ప్రమాదం ఉంది

## నేడు సింగవరంలో పాసుపుస్తకాల పంపిణీ

**సీతానగరం, ఫిబ్రవరి 03, (ప్రభాత వార్త) :** మండలంలోని సింగవరం గ్రామ సచివాలయం వద్ద బుధవారం ఉదయం 10:30 గంటలకు రాజముద్ర పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేయనున్నట్లు తహశీల్దార్ అంకం శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత రైతులు తమ వద్ద ఉన్న భూమి రికార్డులతో హాజరుకావాలని కోరారు.

## మహిళా వైద్యుల సేవలు అద్వితీయం




**అమలాపురం,పిబ్రవరి3, ప్రభాతవార్త** జాతీయ మహిళా వైద్య దినోత్సవం సందర్భంగా అమలాపురం మహిళా వాకర్స్ క్లబ్ తరఫున కాలేజ్ రోడ్డులో గల సాయి స్రవంతి హాస్పిటల్కు చెందిన మహిళా వైద్యురాలు డా॥ టి. సాయి స్రవంతిని సత్కరించారు.శాలువా కప్పి పూలమాలలు వేసి సత్కరించారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు యర్రమిల్లి అనంత లక్ష్మి మాట్లాడుతూ మహిళా రోగులకు మహిళా వైద్యులు చేసే సేవలు ఎనలేనివని అన్నారు. ఈ సమావేశంలో కార్యదర్శి గోటేటి లక్ష్మి, కోశాధికారి కంకటాల విజయలక్ష్మి, శిష్టా లక్ష్మిదేవి, పుత్సా రాజేశ్వరి, పేరి లలిత, పేరి లక్ష్మి నరసింహం, శిష్టా శ్రీహరి, గోటేటి గంగాధరరావు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ స్కీమ్ వర్కర్లకు కేంద్ర బడ్జెట్లో తీవ్ర అన్యాయం

### శంఖవరం ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపిన అంగన్వాడీలు



**శంఖవరం ఫిబ్రవరి 3 ప్రభాతవార్త** రెండు రోజుల క్రితం కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన కేంద్ర బడ్జెట్లో అంగన్వాడీ స్కీమ్ వర్కర్లకు తీవ్ర అన్యాయం చేసిందని ఆరోపిస్తూ శంఖవరం ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట అంగన్వాడీలు నిరసన తెలిపారు. అఖిల భారత అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ సమాఖ్య ఆధ్వర్యంలో చేపట్టిన నిరసనలో భాగంగా ప్రాజెక్టు నాయకురాలు గెద్దం బుల్లమ్మ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా 26లక్షల మంది అంగన్వాడీలు, ఒక కోటి మంది స్కీమ్ వర్కర్ల దుస్థితి, హక్కులపై కేంద్ర బడ్జెట్లో ఘోరమైన నిశ్శబ్దాన్ని వహించడాన్ని తీవ్రంగా ఖండించారు. అంగన్వాడీల వ్యవస్థ 50ఏళ్ళు పూర్తి చేసుకున్నప్పటికీ చాలా అంగన్వాడీ కేంద్రాల్లో నేటికీ తాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యాలు లేవన్నారు. డిజిటలైజేషన్ అని పిలవబడే మొబైల్ ఫోన్ లను అందించడానికి, భర్తీ చేయడానికి ఎటువంటి కేటాయింపులు లేవన్నారు. ఈ బడ్జెట్ సాధారణంగా కార్మికుల గురించి ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం నేరుగా నియమించిన స్కీమ్ వర్కర్ల గురించి మౌనం వహించడం దారుణమన్నారు. ఈ కార్పోరేట్ అనుకూల ప్రజా వ్యతిరేక ప్రభుత్వానికి మోసపూరిత బడ్జెట్ కు వ్యతిరేకంగా అంగన్వాడీలు, ఇతర స్కీమ్ వర్కర్లు నిరసన తెలుపుతూ బడ్జెట్ ప్రతులను తగులబెట్టారు. ఫిబ్రవరి 12న సార్వత్రిక సమ్మెను పూర్తి సమ్మె చేస్తూ, రాస్తా రోకో, రైల్ రోకోల ద్వారా తమ బలాన్ని చూపిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నేతలు బి రత్నకుమారి, బి సత్యవేణి, ఆశాజ్యోతి, నూకరత్నం, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కోనసీమ గోవిందుడికి అష్టోత్తరపూజలు.. భారీగా తరలివచ్చిన భక్తజనం.

### నిత్యాన్నదాన ట్రస్ట్ కు రూ,50,116/- విరాళం.



**ఆత్రేయపురం,ఫిబ్రవరి, 03,(ప్రభాత వార్త)** ఏడు వారల వెంకన్న గా ప్రసిద్ధి చెందిన కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయానికి మంగళవారం భారీ సంఖ్యలో భక్తులు విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. లక్ష్మి ఐశ్వర్య హోమం, గోపూజ అష్టోత్తర శతనామావళి నిత్య కళ్యాణం బాల భోగం నివేదన తదితర కార్యక్రమాలు అర్చకులు ఘనంగా నిర్వహించారు. ఏడువారాల నోము పూర్తి అయిన భక్తులు అష్టోత్తరపూజలు, నిత్య కళ్యాణంలలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం స్వామివారిని దర్శించుకొని అన్నప్రసాదాలు స్వీకరించారు. రావులపాలెం చెందిన చి.అడపా వరుణ్ బాలాజీ,చి.శశిరేఖా వారి కుటుంబ సభ్యులు నిత్యాన్నదాన పథకానికి రూ. 50,116/- వేలు విరాళంగా అందించారు. వారికి ఆలయ అర్చకులు వేదమంత్రాలతో వేద ఆశీర్వచనం అందించగా. ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు శ్రీ స్వామివారి చిత్రపటం ప్రసాదాలను అందజేశారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా దేవస్థానం అధికారులు తగు ఏర్పాట్లు చేశారు.

## బెల్ట్ షాపులపై గ్రీవెన్స్కు ఫిర్యాదు

**అమలాపురం కలెక్టరేట్, పిబ్రవరి3,ప్రభాతవార్త** బడి గుడి అని తేడా లేకుండా అల్లవరం మండలం కొమరగిరిపట్నం లో మద్యం బెల్టు షాపులు నిర్వహిస్తున్నారని గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేశారు. గ్రామంలో ప్రభుత్వ లైసెన్స్ ఉన్న మద్యం షాపుఉందన్నారు. అయితే ఇది కాకుండా ఎలిమెంటరీ స్కూల్, హై స్కూల్ ప్రైవేట్ కాన్వెంట్ ,అమ్మవారి గుడి సమీపంలో బెల్ట్ షాపులు ద్వారా మద్యం అమ్మకాలు సాగిస్తున్నారన్నారు. దీంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆరోపించారు. కొడపలో అమ్మవారి గుడి వెనుక రామాలయం సమీపంలో కూడా బెల్టు షాపులు నిర్వహిస్తున్నారని గ్రామంలో దాదాపు 25 బెల్ట్ షాపులు వరకు నడుపుతున్నారని గ్రామానికి చెందిన రామారావు జిల్లా కలెక్టర్ కి ఇచ్చిన ఫిర్యాదుల పేర్కొన్నారు. ఇదే విషయంపై గత ఏడాది కూడా గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేసిన ఏ విధమైన ఫలితం లేదని అందులో ఆరోపించారు. ఇప్పటికైనా దీనిపై స్పందించి సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

### దళితులకు చెట్టు పట్టా పథకంలో ఇచ్చిన వివరాలపై

# తహసీల్దార్కి వినతిపత్రం అందజేత



**ఆత్రేయపురం, ఫిబ్రవరి, 03,(ప్రభాత వార్త)** మండల పరిధిలో లొల్ల గ్రామంలో ఇరిగేషన్ కాలువ గట్టుపై 1987-88 కాలంలో 8 మంది దళిత లబ్దిదారులకు లొల్ల గ్రామంలో చెట్టు పట్టా పథకం క్రింద ఇచ్చిన లబ్దిదారులు,దువ్వ సోమయ్య, రాయి నాగేష్, గాలంకి నాగేశ్వరరావు, తానేటి అమృతరావు, (లేటు) - తానేటి విజయ మనోహర్, గాలంకి పేద సుబ్బారావు(లేటు) - గాలంకి నాగమణి, సవరపు యోసేబు,పసల కొండమ్మ, దిగుమర్తి మేరీ, వారికి అప్పటి ప్రభుత్వం చెట్టు - పట్టా పథకం ద్వారా జీవనోపాధి నిమిత్తమై మనిషికి ఒక్కొంటికి 60 కొబ్బరి మొక్కలు వేసుకొని తద్వారా జీవనోపాధి పొందుటకు మంజూరు చేశారు ఆ లబ్దిదారులు అందరూ వారి యొక్క వివరాలను మండల తహసీల్దార్ రాపాక రామచంద్రమూర్తి వినతి పత్రం అందజేశారు.

### లయన్స్ ఇంటర్నేషనల్

# రీజియన్ కాన్ఫరెన్స్ అవార్డులు




**అమలాపురం,ఫిబ్రవరి3, ప్రభాతవార్త.** అమలాపురంలోని కూచిమంచి వారి అగ్రహారంలో గల శ్రీ కళా గ్రాండ్ లో ఆదివారం జరిగిన రీజియన్ 3 కాన్ఫరెన్స్ కు రీజియన్ చైర్ పర్సన్ బూరగాయల శివరామకృష్ణ అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమానికి రీజియన్ కాన్ఫరెన్స్ కమిటీ చైర్మన్ గా రమణం వేణుగోపాలరావు వ్యవహరించారు.ఈకార్యక్రమాని కి ముఖ్య అతిథిగా పాస్ట్ మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ ముఖ్య అతిథి గా అనిల్ కుమార్ జైన్ మాట్లాడుతూ మనం చేసే చిన్న సేవకూడా ఎందరో జీవితాల్లో పెద్దగా మార్పు తేగలవని,మదర్ థెరీసా చెప్పిన మాట మరవరాదని ఆయన గుర్తు చేశారు. చిన్న చెయ్యి చాలు పెద్ద మార్పు రావడానికి అని,సేవే ఆయుధంగా లయన్స్ ముందుకు సాగుతోందని ఆయన అన్నారు. కీనోట్ స్పీకర్ గా పాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ బాదం బాలకృష్ణ మాట్లాడుతూ మానవత్వంతో, సేవా భావంతో, పేద ప్రజలకు, ఆపదలో ఉన్నవారికి నేనున్నాననే భరోసాతో సేవ చేయడమే నిజమైన సేవ అని ఆ సేవకు అంకితమైన సంస్థ లయన్స్ క్లబ్ అనిఅన్నారు.రీజియన్ చైర్ పర్సన్ రీజియన్ 3 లయన్ బూరగాయల శివరామకృష్ణ తన రీజియన్ లో నిరూపించారని కొనియాడారు. అనంతరం అవార్డులు పొందిన క్లబ్బులు లయన్స్ క్లబ్ అమలాపురం, లయన్స్ క్లబ్ అమలాపురం వశిష్ట, లయన్స్ లయన్స్ క్లబ్ అమలాపురం కోనసీమ, లయన్స్ క్లబ్ గొల్లపాలెం, లయన్స్ క్లబ్ కాపుల పాలెం గోల్డ్, లయన్స్ క్లబ్ యానం కనకాలపేట క్లబ్బులకు రీజియన్ చైర్ పర్సన్ బూరగాయల శివరామకృష్ణ దంపతులు బూరగాయల గాయత్రి అవార్డులను అందజేసి క్లబ్ ప్రతినిధులను ఘనంగా సన్మానించారు.స్టార్ ఆఫ్ ది రీజియన్ అవార్డు పప్పు శ్రీ కామేశ్వరిదేవి,లయన్ ఆఫ్ ది రీజియన్ అవార్డు లయన్ ముదునూరి శ్రీరామరాజు, స్పెషల్ యుప్రిసియేషన్ అవార్డు ను ఆ రీజియన్ సెక్రటరీ లయన్ చిక్కాల సతీష్ కు అవార్డులను రీజియన్ చైర్ పర్సన్ లయన్ బూరగాయల శివరామకృష్ణ సభ్యులు, డెలిగేట్స్ ప్రశంసలతో అందజేశారు. అనంతరం రీజినల్ చైర్ పర్సన్ బూరగాయల శివరామకృష్ణ దంపతులు గాయత్రి లను కాన్ఫరెన్స్ డెలిగేట్స్ అందరూ ఘనంగా సన్మానించారు.ఐపిడిజి ఇవివి ఈశ్వర్ కుమార్, ఫస్ట్ జోన్ చైర్ పర్సన్ పాస్ట్ డిస్ట్రిక్టు గవర్నర్, డాక్టర్ పి ఎస్ శర్మ,ఫస్ట్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ చిట్నీడి శ్రీనివాస్,సెకండ్ వైస్ డిస్టిక్ గవర్నర్ పి. ఉమామహేశ్వ రరావు,ఫస్ట్ జోన్ చైర్ పర్సన్ కూచిమంచి వెంకట సంధ్యారాణి,సెకండ్ జోన్ చైర్ పర్సన్ డివివి సత్యనారాయణ, ఏరియా జివిఎస్ మల్లిబాబులు , చిక్కాల నరసింహమూర్తి అభినందించారు.

## శంఖవరంలో పల్లెనిద్ర



**శంఖవరం ఫిబ్రవరి 3 ప్రభాతవార్త** గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని, వాటిని తక్షణమే సామరస్య పూర్వకంగా పరిష్కారమయ్యేందుకు కృషి చేసేందుకే పల్లెనిద్ర కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నవరం ఎస్సై శ్రీహరిబాబు తెలిపారు. జిల్లా ఎస్పీ బిందుమాధవ్ ఆదేశాల మేరకు శంఖవరం మండలంలోని 5 కీలక గ్రామాలను పల్లెనిద్ర కార్యక్రమానికి ఎంపిక చేయగా, మంగళవారం శంఖవరంలోని శివాలయం సెంటర్లో అన్నవరం ఎస్సై శ్రీహరిబాబు ఆధ్వర్యంలో పల్లెనిద్ర నిర్వహించగా, ప్రత్తిపాడు సిఐ సూర్య అప్పారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సిఐ సూర్య అప్పారావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నేటికీ బాల్య వివాహాలను ప్రోత్సాహిస్తున్నారని, వీటిని ప్రోత్సాహించడం ద్వారా ఇరు కుటుంబ సభ్యుల వారు ముద్దాయిలుగా పరిగణించబడతారన్నారు. రోడ్డుపై ప్రమాదాలు సంభవించినప్పుడు మనకెందుకులే అని వదిలివేయకుండా, బాధ్యతాయుతంగా సాటి పౌరునికి సహాయపడేలా స్థానిక ఆసుపత్రికి తరలించే ఏర్పాట్లు చేయాలని, లేని పక్షంలో 112 నెంబర్ కు కాల్ చేసి సమాచారం అందించాలన్నారు. ఇలా చేసిన వారిని వీరులుగా, పరిగణించి 10వేల నుండి 25వేల వరకు వారికి పారితోషికాన్ని ప్రభుత్వం అందిస్తుందన్నారు. సైబర్ నేరాల పట్ల ప్రతీ ఒక్కరూ అప్రమత్తంగా వ్యవహరిస్తూ, ఎపికె ఫైళ్ళ పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎస్సై శ్రీహరిబాబు మాట్లాడుతూ విద్యార్థులపై వారి తల్లిందండ్రులు పిల్లలు చేస్తున్న స్నేహాలు, అలవాట్లపై నిఘాతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నేత పర్వత సురేష్, ఉప సర్పంచ్ చింతనీడి కుమార్, టిడిపి నేతలు బొర్రా వాసు, లచ్చబాబు, కానిస్టేబుల్ ఏసుబాబు, సిబ్బంది, అధిక సంఖ్యలో గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

# పేదల పక్షపాతి ముఖ్యమంత్రి చంద్రబాబు

### ఎమ్మెల్యే బండారు కృషితో అర్హులందరికీ సీఎం రిలీఫ్ ఫండ్



**రావులపాలెం, ఫిబ్రవరి 3, (ప్రభాతవార్త) :** ముఖ్యమంత్రి చంద్రబాబు పేదల పక్షపాతి అని, అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి అండగా నిలుస్తుందని టీడీపీ యువ నేత బండారు సంజీవ్ అన్నారు. రావులపాలెం టీడీపీ క్యాంపు కార్యాలయం వద్ద మంగళవారం ఆయన ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజురైన ఆర్థిక సహాయాన్ని చెక్కుల రూపంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో అర్హులందరికీ సీఎం సహాయ నిధి అందేలా ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కృషి చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ఆత్రేయపురం మండలానికి చెందిన 14 మందికి రూ.6,33,032, రావులపాలెం మండలానికి చెందిన 19 మందికి రూ.7,48,365, కొత్తపేట మండలానికి చెందిన 11 మందికి రూ.5,79,508, ఆలమూరు మండలానికి చెందిన 13 మందికి రూ.10,37,024 వెరసి రూ.29,97,929 విలువైన చెక్కులు అందజేసామని చెప్పారు. ఇందులో రీయింబర్స్మెంట్ చెక్కులు 55, ఎల్వోసీలు 2 కాగా మొత్తం 57 మందికి చెక్కులు అందజేసామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## శుక్రవారం నుండి బషీర్ బీబీ ఉర్సు ఉత్సవాలు ప్రారంభం



**యు.కొత్తపల్లి, ఫిబ్రవరి 3 (ప్రభాతవార్త) :** మండలంలోని పొన్నాడ గ్రామంలో ప్రసిద్ధి గాంచిన బషీర్ బీబీ ఔలియా ( బంగారు పాప) 71వ ఉర్సు ఉత్సవాలు శుక్రవారం నుండి ప్రారంభం కానున్నాయని స్థానిక ముజావర్లు తెలిపారు. మూడు రోజులపాటు జరిగే ఈ ఉత్సవాలు శుక్ర, వారముతో ప్రారంభమై ఆదివారంతో వరకు ఘనంగా జరుగుతాయి. ఈ ఉర్సు ఉత్సవాలకు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తయ్యాయి. శుక్రవారం ప్రారంభం అయ్యే ఉత్సవాలు ఆదివారం గందోత్సవంతో ముగుస్తాయి. బషీర్ బిబి ఔలియాను దర్శించుకోవడానికి స్థానికులే కాకుండా సుదూర ప్రాంతాల నుండి కూడా ముస్లిం భక్తులు వస్తుంటారు. మూడు రోజులపాటు జరిగే ఈ ఉత్సవాలలో భాగంగా ఎన్నో వ్యయ ప్రయాసలు కోర్చి కుటుంబాలతో సహా బషీర్ బీబీని దర్శించుకుంటారు. ముస్లింలతో పాటు స్థానిక హిందువులు కూడా అధిక సంఖ్యలో దర్శించుకుంటారు.

### సౌత్ కొరియన్ సంస్థలతో

# నర్సరీ అసోసియేషన్ ఎం.ఓ.యు లు



**కడియం, ఫిబ్రవరి 3 (ప్రభాతవార్త)** కడియం మండలం,కడియపులంక లోనీ సర్ ఆర్థర్ కాటన్ నర్సరీ ఫార్మర్స్ అసోసియేషన్ ఆఫీసుకు మంగళవారం సౌత్ కొరియా బృందం సందర్శించారు. నర్సరీ అసోసియేషన్ అధ్యక్షులు రత్నం అయ్యప్ప మరియు పాలక వర్గ సభ్యులు సౌత్ కొరియా బృందానికి మొక్కలు ఇచ్చి ఘన స్వాగతం పలికారు. వారికి రత్నం అయ్యప్ప ఈ ప్రాంతంలో లభించే ఎన్నో రకాల అరుదైన మొక్కలు మరియు మొక్కల తయారీ విధానాలు ప్లాంటేషన్ , గ్రాఫ్టింగ్ మరియు ఇతర టెక్నికల్ విషయాలను గురించి వివరించారు. అనంతరం నర్సరీల సమగ్ర అభివృద్ధికి దోహదపడే విధంగా ప్రణాళికలు గురించి అసోసియేషన్ సభ్యులు పరస్పర చర్చా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప మాట్లాడుతూ ఇక్కడ నర్సరీలలో లభించే పూల మొక్కలు మరియు అలంకార మొక్కలు సౌత్ కొరియా కు ఎగుమతులు గురించి వారితో చర్చించామన్నారు . మొక్కలు ఎగుమతుల కొరకు పరస్పరం సహకారం పై చర్చించామన్నారు. దక్షిణ కొరియాలోని ఆన్సియాంగ్ నగరంలో అభివృద్ధి చేయనున్న 450 ఎకరాల హోలీ యు జోన్ ఫ్లవర్ నర్సరీ పార్క్ అభివృద్ధి చేసుకోవడం కొరకు ఒక సంవత్సరానికి ఎం ఓ యు చేయడం జరిగిందన్నారు. దీనివల్ల ఇక్కడ మొక్కల ఎగుమతులు పెరిగి ఇక్కడ నర్సరీరంగం అభివృద్ధి చెందుతూనే ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో హాలీవుడ్ ట్రిబ్యూట్ యూఎస్ కాలిఫోర్నియా ఛైర్మెన్ డౌన్ చౌ , ఎన్ విజన్ హార్వెస్ట్ మేనేజింగ్ డైరెక్టర్ షణ్ముఖ రావు, వైస్ చైర్మన్ శ్రీధర్, డుగ్ హెచ్ కిమ్, సౌత్ కొరియా పార్క్ జాంగ్ చాన్ ఛైర్మెన్ కోయిడి,కిమ్ జాంగ్ గన్, వైస్ చైర్మన్ ,కోయిడి, పార్క్ క్యోంగ్ సో న్ సి ఇ ఓ, కోయిడి, లీ సాంగ్ హక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోయిడి, సరే ఆర్థర్ కాటన్ నర్సరీ అసోసియేషన్ పాలకం మండల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మంచి ఆహారపు అలవాట్లతోనే సంపూర్ణ ఆరోగ్యం

### హోమియోపతి వైద్యులు చంద్రశేఖర రావు



**శంఖవరం, ఫిబ్రవరి 3 , ప్రభాతవార్త** మంచి ఆహారపు అలవాట్లు ఆలోచనలు ద్వారా సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని హోమియోపతి వైద్యులు డాక్టర్ పగడాల చంద్రశేఖర రావు పేర్కొన్నారు మండలంలోని రావికంపాడు లో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశా కార్యకర్తలుకు ఆయుష్ ద్వారా ఆరోగ్యం సంరక్షణ షుగర్ బీపీ వ్యాధులకు ఆహార వ్యక్తి గత నియమాలు గురించి అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, యాంత్రిక జీవనంలో మంచి ఆహారాన్ని స్వీకరించడం లేదన్నారు . యోగాసనాలు వాకింగ్ వంటివి నిరంతరం చేపట్టాలని, కాలానుగుణంగా ప్రకృతి నుండి లభించే పండ్లు స్వీకరించడం ద్వారా పోషకాహారం లభిస్తుందని పేర్కొన్నారు. ఆశా కార్యకర్తలకు అందించే అవగాహన పుస్తకాన్ని పూర్తిగా అవగాహన చేసుకుని ప్రజలకు ఆరోగ్యకరమైన జీవితం కోసం ఉపయోగపడే సూచనలు తెలియజేయాలని పేర్కొన్నారు. అనంతరం ఆయుష్ విభాగం ముద్రించిన ఆశా కార్యకర్తల కొరకు అవగాహన పుస్తకాలను ఆశ కార్యకర్తలకు అందజేశారు. ఈ కార్యక్రమం లో ఎంపీహెచ్ఈఓ ప్రసాద్ హెచ్ఎస్ తాత రావు హెచ్ వి నాగమణి స్టాఫ్ పాల్గొన్నారు

## నిత్యావసర సరుకులు పంపిణీ..



**రామచంద్రపురం,ఫిబ్రవరి 03,(ప్రభాతవార్త):** మండలంలోని చర్చ ఆఫ్ క్రిస్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పది కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు.భర్తను కోల్పోయిన ఇరువై మంది విధవరాండ్రలకు అలాగే తల్లిదండ్రులు లేని ఇరువై మంది అనాధలకు బియ్యం, వంటనూనె, కందిపప్పు, మినపప్పు, ఇడ్లిరవ్వ,సోడి పిండి, కూరగాయలు, మొదలగు నిత్యవసర సరుకులు ఫౌండర్ఁడ మేనేజింగ్ ట్రస్ట్ బ్రదర్ కె.వి.విజయ కుమార్ చేతులమీదుగా అందించారు.సామాజిక సేవలో భాగంగా సమాజంలో వారికి మద్దతు,మానసిక ధైర్యం మరియు ఆర్థిక సాధికారత కల్పించడం కోసం ఈ నిత్యవసరాలు పంపిణీ చేసినట్లు విజయ్ కుమార్ వెల్లడించారు...

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps